Registered No. 1118

ఆంధ్రపత్రిక

దినపత్రిక అణా.

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 12-2-42 గురువారము MADRAS, THURSDAY FEBRUARY 12, 1942 ★ No. 309

315163

ఉచితము! ఉచితము!!
ఆంధ్ర విప్రనియోగిరచితమైన ఇంగ్లీషు, సంస్కృత రచనతో తెండడాల శేషిబ్బంపు పురి ప్రాప్తులనికి పెద్దన ప్రణీత "విప్రవంశ" పద్యగ్రంథ ముచితము. వారిలక చింతామణి ఆఫీసు, ఫోర్టుగేటు—రాజమండ్రి

మీబిడ్డ ఆరోగ్యమునకు
తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రి వారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

ముచ్చటైన 3-వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
13-2-42 శుక్ర వారం
మొదలు
శోభనాచల పిక్చర్సువారి
క్రొత్త తెలుగు టాకీ
భక్త ప్రహ్లాద
నగ్గయ్య, రాజేశ్వరి, రామకృష్ణ శాస్త్రి, కుంపట్ల, నారాయణరావు, వరలక్ష్మి, వరిపూర్ణ, కోటీశ్వరరావు మున్నగు సుప్రసిద్ధులు నటించినది.
ఇందుతో ప్రస్తుతము జరుగు యుద్ధరీలుకూడా తెలుగులో ప్రదర్శించబడును.

ప్రకటన

మద్రాసు గవర్నరుగారి యుద్ధనిధి సహాయార్థమై లాటరి

తెనాలి డివిజన్ యుద్ధకమిటివారిచే ఏర్పాటుజేయబడిన లాటరీ, 15-2-42 తేదీ పగలు 9 గంటలకు తెనాలి డివిజనల్ ఆఫీసరు గారిచే వారి ఆఫీసులో ప్రారంభింపబడును గాన అందరికి తెలియజేయడమైనది.

తెనాలి 9-2-42 } యి. వీరభద్రప్పిల్లై, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు

చ్యవనప్రాసలేహ్యం
క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥వాటిని ఖండించి రక్తవృద్ధినిచ్చును. తు॥ 20ప॥రు 1/4 పోస్టేజి ప్రత్యేకము. పి. శ. ఏ. అంతు శ్రీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

కోడక్ ఫిల్ము బాగ ప్రపంచ ఖ్యాతి వడసిన చిత్రములన్నియు తీయబడినవి
కోడక్ రెగులర్ · పాంక్రోమ్
పానటామిక్ X · సూపర్ XX
కోడక్ లిమిటెడ్. (ఇంగ్లండులో స్థాపితము)
బొంబాయి - కలకత్తా - లాహోరు - మద్రాసు.

శత్రువు ఇండియా దూరదూరముగా నుండు నంతవరకు యుద్ధ నిధి తిరిగి చందాలు నూరు నూరు వసూలు చేయుచుండు
డు

డిఫెన్సు బాండ్లు, సేవింగ్సు సర్టిఫికెట్లను యింకను విశేషముగా కొనుడు.
విజయమునకు
ధర్మముగాను, అప్పుగాను
ధన మొసంగుడు.

"నమ్మకము"
వ్యాపారము అభివృద్ధిచేయుటకు ముఖ్యావసరము.
ది బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ,
లిమిటెడ్.
తన 33 సం॥ముల సేవ, అభివృద్ధిచే అట్టినమ్మకమును పొందగల్గినది.
1940 రిపోర్టులోని అంకెలు

జారీచేసిన క్రొత్త పాలసీలు	రు.	1 22 కోట్లు	మించినది
ప్రీమియం బడి	,,	39 46 లక్షలు	,,
చెల్లింపబడిన క్లెయిములు	,,	9.80 లక్షలు	,,
జీవిత భీమా ఫండు	,,	1.50 కోట్లు	,,
అమలులోనున్న వ్యాపారము	,,	7.94 కోట్లు	,,

అందు తి లీమా చేసుకొనుటకుగాని లేక ప్రాధాన్యముగాని పనిచేయుటకు గాని మీకు లాభదాయకమైనది.
KOCHIKAR BROTHERS, LTD.,
కోచికార్ బ్రదర్స్, లిమిటెడ్.
భారత సంస్థానములుసహా దక్షిణ హిందూస్థానమున కంతకు చీఫ్ ఏజంట్లు,
1st Floor, "EAST VIEW", 199, హాంటు రోడ్డు,
పోస్టు బాక్సు నెం. 337. హాంటురోడ్డు పోస్టు, మద్రాసు.
లేక యీక్రింది యే బ్రాంచీలకైనను వ్రాసుకొనుడు:—
మంగుళూరు, కాలికట్, బెంగుళూరు,
తిరువేంద్రము, బొంబాయి, ఉడిపి.
గమనిక:—మీ జీవిత నిర్మాణమునకు మా 31 సం॥ముల అనుభవపూర్వకమైన సలహాను ఉచితముగా పొంది లాభ మొందుడు.

రు. 10,000 బహుమతి
జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/8/-
ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు 10,000 లు బహుమతి

ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. త్రియుతు న హజారీలాల్ చాన్లాగారు పరాకోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:—"మీరు పంపిన 'అమెరికన్ క్రొత్త బంగారం' పార్శిలు దినది. ధన్యవాదాలు. అమెరికన్ క్రొత్త బంగారానికి అసలు బంగారానికి శేషమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."
ఈ బంగారాన్ని ఒరపిడి రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే గీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు, అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు, తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7, 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.
ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ క్రొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండురూపాయల చొ॥ అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు. అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది. (2-70)
AMERICAN TRADING CO., (6 A. P.) JULLUNDUR CITY.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్షరసాయనశాల, కుర్తాళం

సుప్రసిద్ధ
ఉన్మాద వైద్యాలయము
స్థాపితము: 1758 సం॥రం
పనిచేత, ఆలమారుబోట్టు, కూ॥నా॥వ॥
మేము ఎటువంటి పిచ్చివ్యాధులనైనను అతిసైపుణ్యముగా స్వల్పకాలములో బాగుచేయుదుమన్నాము. కేట్లాగు ఉచితము. లక్షణములకు మరుగు వాస్తవి రు 8-0-0 లు పోస్టుఖర్చులకు పే-
అనగా పాహా రాయ్యలు బ్రదర్సు
రంగాచార్యులు, రామానుజాచార్యులు
ప్రొపరైటరు
పోటు నామము ప్రపురం, కందులపాలెం, మాగ.

"సత్యమేవ జయతు"
సుప్రసిద్ధ ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ,
ఆడిటర్, సెక్రటరీ గారికి— ఎందరు.
మా భర్తగారైన శ్రీ ... మంగయ్యగారు తమ కంపెనీలో రు. 5,000 లకు ఫీమాచేసి ... 2359 ... పట్టాను పొంది గత ... మాసములో కాలధర్మము నొందినారు. వారియొక్క మరణ వృత్తాంతమును తెలిపిన వెంటనే మీరున్నూ, మీ కంపెనీ ఉద్యోగులున్నూ సరిగా పట్టా తాలూకు సొమ్ము వారు ప్రియురాలు అందజేయుటకు ... శ్రద్ధను కనుపర్చి మావలని స్వల్పలోపములను కడు ... పట్టి క్రమ కలుగకుండునట్లు తామే సవరించినందుకు వారు ... మీ ... రు. 5746 9 0 లు ... ఈ దినాలు అందజేసి ... మరియు ... మీ ఇన్సెక్టరు గారయిన శ్రీ ... వి. ... గారి ద్వారా ఆదుదానను నా కట్టి ... ఇటీవల అందజేసినందుకు మీ కంపెనీయొక్క ... ప్రయత్నములు ... ప్రశంసనీయములు. ఇట్టి సౌకర్యములు గల యీ ... తెలుపు జీవితములను ... కోవలసినదిగా తోడి సోదర సోదరీమణులకు యెల్లరకును ప్రోత్సాహపరచుచున్నాను.
4-2-42 } విత్తగింపవలెను.
(Sd) కక్కిరాల అండాళ్లమ్మ వ్రాలు.

ప్రకటన

నా మేజరు, కుమారుడు, కొట్టేడ మల్లి ఖార్జునుడు ఉరపుదేముళ్లుయొక్క కుటుంబాస్తిలో గల, సంగోడు హక్కు, తే 25-9 41 ది గల, రిజిస్టరీ హక్కు విడుదల దస్తావేజు మూలంగా, వారు, దఖలు పడినది. గనుక కుటుంబాస్తిలో సదరు, దేముళ్లు, హక్కు, కలదనుకొని, ఎవరు గాని, ఎట్టి బదుళ్లుగాని, యిచ్చిన యెడల అవి, నమ్ముగాని, కుటుంబాస్తిని గాని, బైండు, చేయనేరవు, ఇందుమూలంగా, తెలియజేయడమైనది.
బళ్లారి పట్టణం. 1-2-42
కొట్టేడ వెంకయ్య.

ఉంపుడుబియ్యము

ఆరోగ్యము కోరువారు దంపుడు బియ్యము మాత్రమే వాడవలెను

అందువలన పల్లెలలోని పేదవారికి తిండి కలుగును. కిచిలీసాంబా, మొలకొలుకులు, రామసాగరాలు, కుసుమలు దంపుడు బియ్యం తయారగుచున్నవి. వలయువారు పో॥ 164 లు గల బ 1-కి రు. 1 వంతున అడ్వాన్సు మణియార్డరు యిచ్చిన నమ్మకమైన బియ్యం రయిలులో యెసుమతి చేసి ప్యాసు వి. పి. గా గాని బ్యాంకీల ద్వారా గాని పంపబడును. ధరలు వుత్తర ప్రత్యుత్తరముల వలన తెలుసుకొనవచ్చును.
మద్ది వెంకట రంగయ్య,
వి ఎమ్ కైసు అసోసియేషన్ ప్రొప్రయిటరు

టెండరు నోటీసు

కడప జిల్లాబోర్డులో 1942-43 సంవత్సరపు రోడ్లు సంగమణ పనులకు గాను, రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లు 2-3-42 తేదీ, సాయంత్రం 2 గంటల లోపుగా టెండర్లు వ్రాసి చేసుకోవలెను టెండరు ఫారములు ... ఇంజనీరింగు ఆఫీసులో ఇవ్వబడును. ఎస్టిమేట్లు వగైరాలు జిల్లాబోర్డు ఇంజనీయరు గారి ఆఫీసులో గాని, లోకల్ ఫండు అసిస్టెంటు యింజనీయరుగారి ఆఫీసులో గాని, లేక లోకల్ ఫండు ఓవర్‌సియర్ ఆఫీసులలో కాని చూడవచ్చును.
టి. వి. సూర్యనారాయణ,
జిల్లాబోర్డు ఇంజనీయరు, కడప.

నోటీసు

తిరుపతి డి॥ ము॥ కోర్టులో
O S 253 of 1937 E P. 276 of 1941.
డిక్రీహోల్డరు:—తి మల తిరుపతి దేవస్థానముల కమిటీ by its Commissioner శ్రీ సి. సాంబయ్యపంతులు బి. ఏ
జడ్జిమెంటు డెబ్టరు:—తళ్లం రంగనాథ తాతాచార్లు వగైరాలు.
పై నెంబరు అయకడిక్రీలో డిక్రీ హోల్డరుకు చేరవలసిన బాకీకిగాను ... అయకసొత్తు అయిన ప్రతివాదులకు బాధ్యపడిన తిరుపతి నాథమునిపురం వీధిలో మునిసిపల్ నెం. 25/3440 రుగల గట్టిమిద్దె మహిడియిల్లు, కాళీబాగా (కొబాయి 1, బావి 1 గలవు) లను 25-2-1942 తేదీన తిరుపతిలో హైకోర్టువారి సమక్షమున వేలము చేయబడును కోర్టువారి మదింపు రు 2000.
తిరుపతి 11-2-42 } పి. కె విజయరాఘవన్, బి. ఏ, డిక్రీహోల్డరు వకీలు.

అలియరామభూపాలుడు టి. శివశంకరముగారు రచించినది విజయనగరపు రాజగు అలియరామరాయల సమగ్ర జీవితచరిత్ర. త్రివర్ణ, ద్వివర్ణ, ఏకవర్ణ, చిత్రములతో సర్వాంగసుందరముగా ప్రకటితమైన చరిత్ర గ్రంథము. వెల 1-0-0.
ఆంధ్రగ్రంథమాల, 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

కామాగ్నిరసాయనం
మాత్రముతో పోయెడి శుక్లమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి నక్తశక్తి, వీర్యవృద్ధి, కండపుష్టి, నరములబిగి, రతి దారుఢ్యమును గలిగించును. సీసా 1-కి రు. 2-8-0 పోస్టేజీతో. కేటలాగు వుచితము. పి.ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూ॥గో॥

ఇంటిలో ఒరియంటల్ బామ్
అన్ని సిద్ధముట
అతిసులభముగా కుదురును

ఉక్కు
మరియు



ముడి పదార్థములను బాగుచేయు యంత్రములవద్దనుంచి మనము ధరించు దుస్తులను కుట్టు సూదులను చేయు యంత్రములవరకు అన్నిటికి ఉక్కు వాడబడుచున్నది. ఉక్కు లేనియెడల ప్రస్తుతం అన్నిచోట్ల ప్రతివారికి అందుబాటులో నుండునట్లు సరసమయిన ధరకు దొరకు సామానులు దుర్లభమైయుండి పోవు. అందుచేత, మనము మన విశ్వాసమునకు ఉపయోగించు నేతగుడ్డలకు, నిశ్చయముగా ఉక్కుపని సంపవలయును.

TATA and SCOB
తాతా అండ్ స్కోబ్
దేశజీవనమునకు ఉక్కు గొప్ప ఆర్థిక ప్రాధాన్యత వహించియున్నది
తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపనీ లిమిటెడ్ మరియు ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రచురింపబడినది.

ముఖ్యమైన సంగతులు

బంధువులనుండి గాని, ఆఫీసర్లనుండి గాని, లేదా వ్యాపారస్థుల నుండిగాని ప్రయాణముల ద్వారా తెలిసికొనదగు విషయములను ఆరు ఘంటలలో క్షుద్రముగా సంగ్రహించుకొని రాగలరు. వేదేమార్గము ద్వారా వారము రోజులు పట్టి. విమానమార్గము ద్వారా ఒకటి రెండు రోజులలో పని ముగించుకొని తిరిగి రాగలరు. అయినను ఇతర మార్గపు మొదటి తరగతి చార్జీ కన్న ఎక్కువ కానేరదు. పదుకవ మీ సకల సౌకర్యములు చార్జీలోనే ఇమిడి యున్నవి.

సౌఖ్యదాయకమైంది నిరపాయకరమైంది

మీ పెట్టెతో దిగరాదు కలుగకుండ తాళ కండెనీ పని పనులు చేయుదురు. దుమ్ము, ధూళి తగిలి చల్లని ప్రదేశములు ప్రయాణము చేయుదురు. అందువల్ల మార్గాయాసము జెందరు. గుడ్డలన కూడా మార్చ నవసరము లేదు.

సర్కారు నుండి లైసెన్సుపొందిన ఇంజనీయర్లు తాతా మామనుం ఎగుగుటకు ముందు ప్రయాణమునకు అనుకూలముగా నున్నదా లేదా యని ప్రతిదినము ఎనుటకు ముందు పరీక్షింపుదురు.

తాతా ఏర్ లైన్స్

తాతా సన్స్, లిమిటెడ్.

మార్గము 1: కరాచి, భుజ్, అహమ్మదాబాద్, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు, తిరుచునాపల్లి, కొలంబో. వారమునకు ఇరుప్రక్కల 4 సర్వీసులు.

మార్గము 2: బొంబాయి, ఇండోరు, భోపాల్, గ్వాలియర్, ఢిల్లీ. వారమునకు ఇరుప్రక్కల 2 సర్వీసులు.

మార్గము 3: బొంబాయి, గోవా, కన్ననూరు, తిరువేంద్రము, తిరుచునాపల్లి. వారమునకు ఇరుప్రక్కల 1 సర్వీసు

పూర్తివివరములు, బుకింగులకు దగుల అడ్రసులకు వాయుదూత తాతా ట్రాఫిక్ అసిస్టెంటు, ఎయిర్పోర్టు, మద్రాసు. ఫోన్ 88195. తాతాసన్సుకి అండ్ సన్ లిమిటెడ్. ఫోన్ 4411 బిర్లీ అండ్ కో (మద్రాసు) లిమిటెడ్. ఫోన్ 2975 మద్రాసు ప్లయింగ్ క్లబ్ లిమిటెడ్ ఫోన్ 3197. కోపన్ బ్రదర్సు లిమిటెడ్, మద్రాసు. ఫోన్ 3745 లేక యాత్రావెల్ యేజంటుకు గాని వ్రాయుడు.

భారతదేశములో విమాన ప్రయాణము బాలలాభదాయకమైనది

కొరింతదగ్గు

పసిబిడ్డలదగు 'కోరింత' దగ్గు మాటు, అది సంతోషింపదగి సమయాలు కాదు. అట్టి శిశువుల పిల్లదండులకు రక్షకులకు జాగ్రత్త నొసగెడి సమయము. కోరింతదగ్గు శిశువులకే కాదు తోడి శిశువులకు కూడ భయకరము. అది ఇటీవలకు [illegible] వారగుట అంటువ్యాధి [illegible] పరచుట ఆదుర్దాతో కూడిన [illegible]

ఈ బాధను, నూతన శాస్త్రీయ శ్వాసోపశమన టస్సనాలు కొలదిగా [illegible] చాలవరకు తగ్గించవచ్చును. అవి కోరింతదగ్గు తీవ్రతను ఉపశమింప జేయుటేగాక దానికి కలిగిన "తైమిా" అరఖు ప్రభావమున శ్వాసనాళములను సూక్ష్మ క్రిములకు [illegible] వ్యాధి వృద్ధిజెందకుండ అరికట్టును. ఇంతేగాక రందరు ఈ ఔషధమును సేవించిన వ్యాధి రాకుండ కాపాడుకొనుటే గాక వ్యాధిగ్రస్త శిశువుకక్క నెల్ల స్వస్థుడున్నను ఏ భయముండదు. టస్సనాలు ఒక కోరింతదగ్గునకే కాదు, ఉబ్బసము, అమ్ముడపడినెము, న్యూమోనియా, క్షయ మొదలగు సర్వశ్వాస కాస వ్యాధులకు విలువలేని ఉపకారి ఎప్పుడే అవసరము వచ్చునోగనుక ఈ ఔషధము లేకుండ ఏ ఇల్లు ఉండకూడదు.

టస్సనాలు శాస్త్రోక్తమైంది, నిరపాయకరమైనది, అమ్ముడు, ఊపిరితిత్తుల వ్యాధులందు నమ్మకముగా పనిచేయునట్టిది

మీ ఔషధవర్తకుని

శ్వాసకోశవ్యాధులకుండి సర్వతోముఖ రక్షణకారియగు టస్సనాలునకై అడుగుడు

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్, కలకత్తా, బొంబాయి. T. R 3

అహింసా విధానము

ఎప్పుడు అనుసరి పవలెను ఎప్పుడు త్యజించ వలెను

కడపలో శ్రీ రాజగోపాలాచారిగారి ప్రసంగము

శ్రీమతి రామసుబ్బమ్మగారి ఛాయాపటమును బహిరంగపరచుట

(స్వకీయవిలేఖరి)

కడప, ఫిబ్రవరి 1:—

నిన్నటిదినం శ్రీ రాజగోపాలాచారిగారు ఇతరవాయకులతో కలసి ఇచ్చటికివచ్చిరి. వీరికి ఘనస్వాగతమివ్వబడెను.

సాయంకాలపు సన్మానము

సాయంకాలము మునిసిపలు సన్మానము జరిగినది. సన్మానపత్రమును చేర్మెను పి. శేషయ్య శ్రేష్ఠిగారు చదివి సమర్పించిరి. ఈ జిల్లాలో మద్యపానని షేధము ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞత తెలియచ్చుగూ, వారి అధికారములో నుండగనే పెన్నాధారనీటి సప్లయి స్కీము అంగీకరించి ఈ పట్టణమునకు మహోపకారి యైనందుకు సన్మానపత్రమును తెలుపబడెను.

శ్రీ రాజగోపాలాచారిగారు ప్రత్యుత్తరమిచ్చుచు మునిసిపలు సభ్యులు ఐకమత్యముతో ప్రజాక్షేమమును దృష్టియందుంచుకొని పనిచేయుచుండవలెనని సెప్పిరి.

జిల్లాబోర్డు సన్మానము

పిమ్మట జిల్లాబోర్డు భవనములో జిల్లా బోర్డుపక్షమున అధ్యక్షులైన శ్రీమతి రామసుబ్బమ్మగారు, శ్రీ రాజగోపాలాచార్యుల వారికి సన్మానపత్రము చదివి సమర్పించిరి. అందు ఈ జిల్లాలో మద్యపానని షేధము ప్రవేశపెట్టినందులకు కృతజ్ఞత తెలియచ్చుగూ, ఇప్పటికి ఆ చట్టము తృప్తికరముగా పనిచేయుటచేదని తెలిపిరి.

రాజగోపాలాచారిగారు ప్రత్యుత్తరమిచ్చుచు మద్యపాననిషేధ చట్టమును రాష్ట్రమునందు తయారు ప్రవేశపెట్టవలెనను చింత తన్ను బాధించుచున్నదనిరి.

శ్రీమతి రామసుబ్బమ్మగారి ఛాయాపటము

కడపజిల్లాబోర్డు విద్యాశాఖాధికారియు, కడపజిల్లాబోర్డు సౌకర్య సంఘ అధ్యక్షులు అగు శ్రీ కే. రామమూర్తి పంతులుగారు జిల్లాబోర్డు సిబ్బందికి తమ ప్రవేశపెట్టుగారిపై గల విశ్వాసమునకు ఫలితముగా వారు ఆమె ఛాయాపటమును సమర్పించి, శ్రీ నన్నాగారు గోపాలాచార్యులవారిని బహిరంగ పఱుచుగోరిరి.

శ్రీ నన్నాగారు రాజగోపాలాచార్యుల రు నాకరులు ఎడలను, సమాసాలు యెడలను, మన్యత్తులు ఎతిటి ప్రేమతోను, శ్వాసతోను మాట్లాడినదిని చెప్పి, జిల్లాబోర్డు కార్యదర్శియైన శ్రీ రామచంద్రారెడ్డి గారున్నూ, ఈ ఉద్యోగము తమ అధ్యక్షురాలికి చూపుచుండు సహకారము ప్రశంసించి, సౌకర్యుల యొక్కయూ, జిల్లాబోర్డు ఉద్యోగుల యొక్కయూ సానుభూతికి పాత్రురాలైన శ్రీమతి కే. రామసుబ్బమ్మగారిని అభినందించి, ఆమె గారి ఛాయాపటమును కరతాళధ్వనులతో బహిరంగపరచిరి.

కడప శ్రీమాన్ రాజగోపాలాచార్యుల వారికిని, ఇతర నాయకులకును అల్పాహారవిందొసగబడెను.

బహిరంగసభ

సాయంకాలము జరిగిన బహిరంగ సభలో శ్రీ రాజగోపాలాచారిగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

కాంగ్రెసు తీర్మానము

కాంగ్రెసు ఒక ముఖ్యమైన తీర్మానమును ఒక కార్యప్రణాళికను ఆమోదించినది. బ్రిటిషు అధికారులతో కాంగ్రెసుకు ఎందుకు పోరాడుచున్నది ప్రజలు తెలుసుకొనుట ముఖ్యము. ప్రజలకు ఆవిషయము స్పష్టముగా తెలిసినచో, అది కాంగ్రెసుసంస్థకు ఎంతో బలము చేకూర్చగలదు. కాంగ్రెసు కట్టలలోను, తుదకులలోను పోరాడదు. ప్రజాభిప్రాయమే కాంగ్రెసుకు ఆయుధము. అప్పుడప్పుడు త్యాగదీక్షకు, కష్టములకు లోనగుచుండును. గత 20 సం॥ అనేకమంది ఈ దేశములోని గొప్ప మేధావంతులు, శుద్ధవారు, దురాగ్రహులు, చోరులు, పోవుకారాగృహములకు వెళ్లియున్నారు ఈ యొక్క త్యాగముయొక్క ఫలితమేమని మీరు ప్రశ్నింపవచ్చును. అది ప్రజలకు ఒక నూతన శక్తిని ప్రసాదించినది. ఈ దినము బ్రిటిషువారిని జయించి స్వాతంత్ర్యము సంపాదింపదలచుచో అది సత్యాగ్రహముయొక్క ఫలితమేనని చెప్పవలసియున్నది. ఎంతగూర్చులైనా, ఈ దినము బ్రిటిషువారు ఇండియా దేశమునకు స్వాతంత్ర్యము ప్రసాదింపవలసి వచ్చెనా కదా అని భావించుచున్నచో అది సత్యాగ్రహముయొక్క ఫలితమనియే చెప్పక తప్పదు.

దౌర్జన్యము - అహింస

దౌర్జన్యము - దౌర్జన్యరాహిత్యము అను సిద్ధాంతములపై శ్రీమాన్ రాజగోపాలాచార్యులవారు ఉపన్యసించుచూ నేను గాంధీజీతో పాటు నిమగ్నమై తగవులాడినానని [illegible] వారు భావించుచున్నారు. గాంధీజీ భారతదేశమునకంతటికిని నాయకుడు నా జన్మస్థానమునం గుర్తుగలిగి దేశీయులకు దౌర్జన్యరాహిత్యముపై సంపూర్ణవిశ్వాసము నేనవలసినదని నిర్వహింపమని ప్రజలకు తెలియజేయుట ధర్మముకాదు బ్రిటిషువారితో పోరాడుచు ఏ సమయములో దౌర్జన్యరాహిత్యమాత్రము ఉపయోగింపగూడదనునట్టి సమయములో నేను, గాంధీగారు ఇద్దరమును ఏకీభవించుచున్నాము. జపాన్‌తో పోరాడు సమయములో కూడ దౌర్జన్యము ఉపయోగింపరాదని గాంధీజీ తత్వము గాంధీజీ గారికి దౌర్జన్యముపై నమ్మకము లేదు నేను సనాతనబ్రాహ్మణుడనైనను, ఆ సిద్ధాంతములో రాక్షసులు బ్రాంతి రోగవిరాగణకై ఇచ్చుచో పుచ్చుకొనుటకు వెనుదీయను. శ్రీరామచంద్రుడు ఉపనిషత్తులలో చెప్పబడినటువంటి గొప్ప అహింసాసిద్ధాంతము ఉపదేశమైన పుస్తకము. కాని సీతను అపహరించినపుడు అహింసకు శ్రీరాముడు నూనకొనలేదు. వారిని చంపి, కిష్కింధలో ధర్మసంస్థాపన చేయవలసివచ్చినపుడు, శ్రీరాముడు వాలితో యుద్ధమునిలిచి పోరాడి జాలకపోయినను, చెట్టు చాటునుండి వాలిని సంహరించెను. కొన్నికార్యములు విధిలేక చేయవలసి వచ్చినపుడు, శాంతిమార్గము తప్పియైనను వానిని నిరసింపవలసియున్నదని శ్రీరామ—వాలియొక్క చరిత్ర బోధించుచున్నది. శ్రీ గాంధీజీ 1913 సం॥ దక్షిణ ఆఫ్రికాలో సత్యాగ్రహోద్యమమును ప్రారంభించెను. దౌర్జన్యరాహిత్యముపై ఒక గ్రంథమునుకూడ వ్రాసెను. 1914 సంవత్సరములో యుద్ధము ప్రారంభమైనపుడు 1917 సంవత్సరములో యుద్ధ సైనికులుగా ప్రజలు చేరవలెనని ఉద్బోధచేయుచూ ప్రజలను యుద్ధములో చేర్చెను. 1917 సంవత్సరములో గాంధిగారుచేసిన పనినే నేను 1942 సంవత్సరము చేయవలెనని చెప్పుచున్నాను. ఇదియే గాంధిజీకిని—నాకును గల వ్యత్యాసము. మా కిద్దరికిని ఎంతమాత్రము తగవు లేదు. మా బుధియులది దౌర్జన్యము - దౌర్జన్యరాహిత్యములయొక్క కూడిక. ఇది అంతయు అఖిల భారత కాంగ్రెసుకమిటీసభలో గాంధిజీ గారుచూచి ఈ సమస్యపై కాంగ్రెసు కడిపోకూడదనియు, చెప్పిరి. నేను శ్రీ గాంధిజీ గారి ఆజ్ఞపైననే ఆయన పుత్తరువు ననుసరించి ఈ ప్రచారము చేయుచున్నాను. ఒక వేళ నాప్రయత్నము నెరవేరకపోవచ్చును. కాని నేను గాంధీజీయొక్క పుత్తరువుపైననే ఈప్రచారము సాగించుచున్నానను సంతృప్తి నాకు కలదు" అని చెప్పిరి

శ్రీమాన్ వైఖరి విమర్శన

"చక్రవర్తిపదవు మంచి సామర్థ్యము కలదై ఇండియా దేశ మస్యా ఇంకను పూర్తిగా గ్రహించలేదు. ఇ డి దేశపు యొక్క శక్తిసంగతి? జిలేములనుపొ [illegible] చరిత్రలో [illegible] దేశాభిమానము గల యువకులు యుద్ధములో నాకు కులేయుచుదురు స్వాతంత్ర్యము ప్రసాదించుచో 40 కోట్లమంది ప్రజలశక్తిని యుద్ధమువంకకు ద్రిప్పవచ్చును ఇదే కాంగ్రెసుసంస్థ ఘోషించుచున్నది. దీనినే చర్చిల్ ప్రభువు గ్రహింపజాలకున్నారు. అ దూరల్ల లేనపుడు ఆక్షేపణలు చేయుచున్నారు. ఇండియాకు స్వాతంత్ర్యము ఇవ్వవలెనన్న, మస్లింలీగు, శ్రీ జిన్నా, గారు అడ్డు [illegible] చెప్పుచో, బ్రహ్మదేశమునకు స్వాతంత్ర్యమిచ్చుటకు ఏ మస్లింలీగు, ఏ జిన్నా గారు ఆక్షేపించుచున్నారని నేనుప్రశ్నించుచున్నాను ఇట్టి ఆక్షేపణలన్నల్ల కాలహరణమై కార్యము చెడిపోవునే కాని, కార్యసాధనల్లగు బ్రిటిషువారికి కలుగజాలదని ప్రేమాన్ రాజగోపాలాచార్యులవారు హెచ్చరించుచూ తమ గంభీరోపన్యాసమును చాలించిరి.

కాళేశ్వరరావుగారు

శ్రీ కాళేశ్వరరావుగారు పిదప ఉపన్యసించిరి.

పిదప శ్రీ కే. కోటిరెడ్డిగారి వందనములతో సభ ముగిసెను

విశాఖపట్నం

ఫిబ్రవరి 10:—

గతశుక్రవారంనాడు రాత్రి విశాఖపట్నమునందు స్పెషల్ బ్రాంచిపోలీసువారిచే అరెస్టు కాబడిన శ్రీ రాజు, వెంకటేశ్వర్లు గార్లు జెయిలునకు పంపబడిరి.

పోలీసువారు నిన్న రామలింగయ్యగారిని విశాఖపట్నం డిస్ట్రిక్టు మేజిస్ట్రేటువారి వద్ద హాజరుపెట్టి వారినిఖాయిదాలో ఉంచవలెనని కోరిరి అందులకు మేజిస్ట్రేటుగారు సమ్మతించిరి. కోర్టునకు తీసికొనిపోవునపుడును, కోర్టునుండి తీసికొని వచ్చినపుడును రామలింగయ్యగారికి పోలీసువారు సంకెళ్లు వేసిరి.

(స్వ. వి.)

నాగపూరు ఆంధ్రులు

వారి పూర్వచరిత్ర- ప్రస్తుత స్థితిగతులు

(మాగంటి బాపినీడుగారు)

నేను వ్రాయుచున్న ఆంధ్రపర్వ వ్యాసములకై నాగపూరాంధ్రులను గురించి "మహారాష్ట్రేతరాంధ్రులు" అను అధ్యాయమున వివరించుటకై వారి సమస్యలను విచారించుటకు నాకు వేళకు వేళకునుండి వచ్చుచు నాగపూరు వెళ్లినాను. మధ్యరాష్ట్రములలోని ఆంధ్రులసంఖ్య 130393 పైగా నున్నది. విశేషముగా తెలుగువారు, చాందా, బస్తరు జిల్లాలలోను, నాగపూర్, కామ్టీ, కట్నీ, బిలాస్‌పూరులలోను గలరు. ఇచ్చటికివచ్చి నెలకొన్న తెలుగువారిని ముఖ్యముగా రెండు వర్గములుగా విభజించవచ్చును. కొంకటి నాజులు, నైజాంమండలమును, తెలుగువారును, ఏకచ్ఛత్రముగా అవిచ్ఛిన్నముగా నిలిచి నోనులలో ఆంధ్రులు సమీపమున నున్నవారు, బస్తరు జిల్లాలకు విస్తరించిన బ్రిటిషువారు వచ్చిన తర్వాత మిలిటరి పోలీసు లను ఎక్కడబడ్డమీద తోడుకొనివచ్చి కంట్రాక్టరులుగా బుదరు, కృష్ణా, నెల్లూరులనుండి వచ్చి ఇక్కడ నివాసమేర్పరచుకున్న వారి వంశపరంపర లోనివారు. ఇట్టి సంతతిలోని వారే సుప్రసిద్ధులు ఈ ఉప్పిగంటి రాఘవేంద్ర రావు, లక్ష్మీనరసింహస్వామి గారు నెల్లూరు వీరికాక చూచ్చుయిండియా జర్నలిస్టుసంఘమునకు, మనిలీపట్నమునుండి, సుమారుగా, ఉద్యోగరీత్యా వచ్చిన బ్రాహ్మణవంశములు, వాయుర్లలో పూనాకు నెల్లి, పూనానుండి వచ్చి యిక్కడ స్థిరపడిన ఆర్. యస్ నాయుడుగారు సంతతి. ఈ కోవకానివారే కొరాడు నారాయణస్వామి నాయుడు, క్రికెటు ఆటలలో పేర్కొనగన్న సి. కె నాయుడు, సి. యస్ నాయుడు మొదలైనవారు. కొరాడు నారాయణస్వామి నాయుడుగారు నాగపూర్ కాంగ్రెసు భాహ్యాన సంఘాధ్యక్షులు. బందరు కాపురస్థులు, వార్ధాలో శ్రీనివాసరావు నాయుడుగారు, 17 సంవత్సరములు మునిసిపల్ వైర్మన్‌గాను, పబ్లిక్ ప్రాసిక్యూటరుగాను, 8 సంవత్సరములు మంత్రిగాను పనిచేసిరి. బ్రాహ్మణ కుటుంబములలో గణపతిక్కిన వారిలోని వారు అమెరికా, జపాన్ మొదలగు విదేశములకు వెళ్లివచ్చి, నాగపూర్ విశ్వవిద్యాలయమునకు వైస్ ఛాన్సలరుగా నుండి, హైకోర్టుజడ్జీ పదవిలోనున్న భవానీ శంకరనియోగిగారు! మదరాసు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి పర్ముత్తా వెంకటసుబ్బారావు ఏజెంటుగావుండి ఆంధ్రుల గౌరవమును పెంపొందించుచున్నారు. ఇంకా ఇచ్చటి ఉన్నతోద్యోగములలో గౌరవ పదవులలో నున్నవారిలో, శ్రీ పెద్దాపల్లి నారాయణగారు, ఐ. సి. యస్ వీరు నాల్గు జిల్లాలకధికారి. [illegible] ఘనాపాఠి మేనల్లుడు అభివృద్ధికి [illegible] బారిష్టరు కోపలే ప్రభాకరరావు, పోస్టు మాస్టరు జనరల్ పార్థసారథి సంబంధించి [illegible] పురుషోత్తమరావుగారు, కాంప్టరు, సర్వీస్ ఆఫ్ ఇండియా సాంకేతిక ధ్యక్షులు కోపడి పురుషోత్తమరావు, పిన్నవయస్సునాడే నాగపూరు వైస్రాయి కౌన్సిలుకు సదవికివచ్చిన, డా. కృష్ణ [illegible] గారు మొదలగు. ఇచ్చటి ఆంధ్రులు గౌరవ స్థానములలోనున్నారు. వీరుకాక ఇక్కడ వచ్చిన కుమ్మరికుమ్మరిచాకలిమంగలి మొదలగు వృత్తులు, కూలినాలిచేసుకొని జీవించు కులములు బహు లనేకములున్నవి.

ఆంధ్రర్లబ్బు

ఈప్రాంతపు ఆంధ్రుల అభివృద్ధికై, ఐక్యతకుపాటుబడుటకు 'ఆంధ్రర్లబ్బు' అనుపేర నొకసంస్థగలదు దీనికి ఒక్కగ్రంథాలయము, గ్రంథాలయమున కొకస్త్రీలశాఖగలదు [illegible] ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, భారతి, మొదలైన పత్రికలు చెప్పించుచున్నారు. గ్రంథాలయమునకు గ్రంథములు, పత్రికలు ఇంకా కావలసియున్నది ఆర్ల బ్బున కర్థ్యతతిరస్కరించి, చందాసేకరణ పడుచున్నారు. శ్రీ. రేవతి భుజంగంగారు, ఆంధ్రులకు సామాన్య కుటుంబములవారు తెలుగుమాట్లాడుటమరచి, మరాఠీ మాట్లాడెదరు. ఆంధ్రులలో ఇచ్చట తెలుగు నిపుణులొకనలేనని వీరికి పత్రికలు, గ్రంథములు, ఉచితముగా సహాయము చేయుట సమంజసమగు [illegible] ప్రోత్సాహకులు గ్రంథములు నాకుపంపిన, నేను వారికి పంపెదను. (నా అడ్రసు:-166 మాంటుబోర్డు, మద్రాసు) వీరికి మనము తోడ్పడుట అవశ్యనీయము, శుభకరము. ఇచ్చటి ఆంధ్రులు కొందరు మహారాష్ట్రులతో సంబంధబాంధవ్యములు చేసుకొనుచున్నారు. భవానీ శంకర నియోగిగారు, డా. కృష్ణమూర్తిగార్లు మహారాష్ట్ర కన్యలను వివాహమాడిరి. అనేకులు ఆంధ్రసోదరులు మనదృష్టికి మారుచున్నారు. నాబోవు వ్యాసమున హైదరాబాదు ఆంధ్రులగురించి వివరింతును. అసలు రాష్ట్రీకరణ, ఆంధ్రులగురించి కృషిజేయుటకు, బాధ్యతగల ఒకనాయకుని [illegible] మహాసభచేయుట సమంజసము.

ఆంధ్రులు సర్వతోముఖాభివృద్ధి పొందవలెనన్న సర్వశక్తులను పునరుజ్జీవింపజేసుకొని, కూడగట్టుకొనుట అవసరము!!

అడవుల ఉత్పత్తి

గృహ పరిశ్రమలకు ఉపయోగించుకొనుట అవసరము

[శ్రీ బ్రాహ్మడి సూర్యప్రకాశరావు గారు]

మదరాసు రాజధాని 19000 చదరపు మైళ్ళ విస్తీర్ణము. అందులో 100 కి 12 వంతులు గవర్నమెంటు రిజర్వు అడవులచే ఆక్రమించబడిన మట్టి ప్రదేశములలో కూడిన జిల్లాలు నున్నవి లేకుండ కలప దొరకు అడవులు పర్వతములు ప్రక్కనున్నవి పరిశ్రమకర్తాగారు విడిచిపెట్టితే, మదరాసు రాజధానిలోనే మిగిలిన రాష్ట్రాలకంటే కంటుతోనుండి ప్రదేశము కక్కువని పేర్కొనియుటుంది. ఇండియాలోని ముఖ్య రాష్ట్రాలలో అడవుల విస్తీర్ణం తక్కువ అనుకూలమైనది.

అడవుల బద్దమొత్తము విస్తీర్ణము

	100 కి	67 చొ॥
,, ఆస్సాము	,,	38 చొ॥
,, మధ్యపరగణాలలో	,,	20 చొ॥
,, బెంగాల్	,,	14 చొ॥

మన రాజధానిలో గవర్నమెంటు రిజర్వు అడవుల విస్తీర్ణము తక్కువ. కాగా ప్రైవేటు జమీనా అడవులు - రిజర్వు చేయని అడవులు గలవు.

ఆదాయపు వివరాలు

1938-39 లో గవర్నమెంటుకు అడవుల వల్ల రాబడి 44 లక్షల రూపాయిలు. మన రాజధానికి మొత్తము వసూలయ్యే రాబడిలో ఇది 3%. ఈ మొత్తము రాబడిలో 33% టేకు కలపవలన 16% మంచిగంధపుకర్రవలన; 15% బంటు చెట్టుకువలన; 11% నిల్లర సంబంధమైన ఉత్పత్తివలన. వెదురువలన 9%, మేరకైవున్న పెచ్చిబయళ్లవలన 9% తదితర వసూళ్లు 8%.

అడవుల సంపద

మనరాష్ట్రము [illegible] అమూల్యమైన వృక్ష సంపద కలదు. ఇవి మంచిగంధపు టేకు, రోజుకర్ర మొదలగునవి. టేకువలన సాలీనా 14 లక్షల రూపాయిలు, బంటు చెట్టుకువలన 5½ లక్షల రూపాయిలు, వెదురువలన 4 లక్షల రూపాయిలు, మంచిగంధపుకర్రవలన 7 లక్షల రూపాయిలు తక్కిన తరగతి చిన్నపుటలు వలన 5 లక్షల రూపాయిలు రాబడి వచ్చుచున్నది.

మనపరిశ్రమలు గృహానివి అయినా, పెద్దస్కేలువయినా, పల్లెలోనివైనా, పట్టణాలలోనివైనా ఈ అడవులలో గోరకే గల వృక్షసంపదనే ఆధారపడి వున్నాయి. టేకుకట్టె ఉపయోగించే పరిశ్రమలు రంపపుమిల్లులకు, గృహసామానులకు, బండలు కట్టుటకు, యిండ్లు కట్టుటకు, బడ్డు కట్టుటకు, స్లీపర్ పరిశ్రమకు, అగ్గిపెట్టెల పరిశ్రమకు, కిరోసిన్ పెట్టెలకు, బల్లలు, కుర్చీలు, బీరువాలు, బ్రష్షులు, బొత్తాములకు, లేట్రాలకు, పనిముట్లు [illegible] పేరుబలకు, చేతికట్టెలకు టేకు ఉపయోగపడుచున్నది.

మంచిగంధపుకట్టె

గానె పనిబోయుటకు, [illegible] ఆలంకారపు వస్తువులు తయారుచేయుటకు, నగిషీపని చేయుటకు, ఉపయోగపడుచున్నది.

వెదురు

గంపలు, చాపలు, తట్టలు, గృహసామానులు (టేబిళ్ళు, కుర్చీలు), బొమ్మలకు [illegible] చట్రాలు [illegible] కట్టుటకు, [illegible] కట్టుటకు, [illegible] మొదలగునవి మిక్కిలి ఉపయోగపడుచున్నది.

(4) అడవులలో దొరకే ఇతర ఉత్పత్తులు: విస్తర్లు, నారగుండ్రాళ్లు, దేశీయ ఔషధములు, గింజలు, బొత్తాము, కొమ్ములనుండి పిడులు ఆకులనుండి నూనెల వడబోయుట పైరులు, గింజలు పచ్చి కట్టె, రంగు, నీలపేసే లక్క, రూపము గాను అక్కరకు వచ్చుచున్నది.

కాగితమును బోతాస్పయర్ గడ్డితోను, నరుకు, మార్దత్, లంటానా యీటాలూపాలతోను చేయుటకు ఎంతయు విలువగానున్నది. ఈ పరిశ్రమవృద్ధి అయిననే కాని విదేశములనుండి దిగుమతులు తగ్గజాలవు. కేకింగసు, అచ్చువేయుటకు ప్రాయడానికి 1937-38 సం॥ రములో రూ 70,98,798-0-0 విలువగల కాగితము యిక్కడకు దిగుమతి అయిందంటే ఎవరికి గాని విషాదము కలిగించకమానదు. మన రాజధానికి 1937 38 సం॥ లోనే 5,26,893 గ్రోసుల అగ్గిపెట్టెలు రూ 10 89,147. విలువగలవి దిగుమతి అయాయి క్రమక్రమముగా మన ఫాక్టరీలు ఈ దిగుమతులు తగ్గకట్ట గల్గుతూ వుండడం సంతోషదాయకమైన సంగతి

ప్లైవుడ్ 1937-38 లో 61 టన్నులు, 1,51,429 రూపాయిలు విలువగలది మనరాజధానికి దిగుమతి అయింది. పనికిమాలిన తేలికబరువు తదితరదారుకార్యాలు మనకు చాలా వున్నాయి వాటిని ఉపయోగించుకొనినచో మనము దిగుమతులమీద ఆధారపడవలసిన అవసరం వుండదు. దానితో నేత యంత్ర సామగ్రి చేతిపనిముట్లు చేయవచ్చును.

లక్క పరిశ్రమ

పెయింట్లు, వార్నిష్‌లు (ఇన్సులేటింగు) స్టవ్వార్నిషులుచేర్చి ప్లాస్టిక్సు చేయుటకు, లక్కబొత్తాములు, ఎలక్ట్రికులైట్ల ఫిట్టింగులకు ఎక్కువగా ఉపయోగపడుతోంది.

మదరాసు అడవుల డివిజనుమెంటువారు 83,000 ఎకరాలలో టేకుబరును పెంచుచున్నారు. సాలీనా 1200 ఎకరములు చొప్పున వృద్ధిచేయుచున్నారు.

మన అరణ్యములు పరిశ్రమల కుపకరించు నట్టి వస్తుసంపద గల్గియుండుటకై మన మింకను పైదేశములకు దిగుమతులు మీద ఆధారపడి యుండవలసిన మన దేశీయప్రజలకు జీవనాధారంలేక అల్లాడవలసి జరుగుతూవస్తుంది. దేశమునుండి దారిద్ర్యము తొలగి సుఖితముగా వుండాలంటే ప్రతిగ్రామానికి యీపరిశ్రమలు వ్యాపించాలి.

ఆరోగ్యము ఆనందము

పసిపిల్లలకు కేవలము సువాసన సబ్బునకు తి మేరకు విమనివారకమైనదియు, క్రిమి సంహారి యైనదియునగు సబ్బును కోగుడు పసిపిల్లల చర్మముపై తడచు పొట్టులేకుండు బాధను కల్గించుచుండును మార్గోసబ్బు నగుగు పిల్లల చర్మమును పరిశుభ్రముగా నుంచుటయే గాక తుదిమొత్తని చర్మమునగు అనవసర బాధ కలుగకుండా తోడ్పడును.

నీం ఆయిల్ చర్మమునకు శ్రేష్ఠమైన టానిక్ అని శాస్త్రజ్ఞులు ప్రకటించిరి ఈ మూసెనుండి కర్పూరపు సబ్బు మార్గో సబ్బు ఒక్కటే.

పిల్లల స్నానమునకు మార్గో సబ్బు వాడి వారి ఆరోగ్యమును కాపాడుడు. మీరు పిల్లకు నాలుగణాలకంటె యెక్కువ యివ్వవద్దు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్
కలకత్తా కెమికల్ M. 1

కిర్లోస్కర్



"హెచ్. యు. హెచ్. ది వైజామ్సు యెలెక్ట్రిక్ డిపార్టుమెంటుకు యి టీవల రెండు యు. పి. రకము పంపులను కొంటిరి. అవి బాగుగా పనిచేసినవి."

(సం) ××××××

అన్ని అవసరముల తీర్చుటకు ప్రాచ్యమున గొప్ప పేరుగల చేతి పవరు పంపులు

పవిత్రమగు క్యాటలాగునకు వ్రాసి తెప్పించుకొనుడు:—

KIRLOSKAR BROTHERS, LTD.,
KIRLOSKARVADI

స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, తాడిపత్రి. మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

అంధ్ర విశ్వవిద్యాలయ భవనములు

సర్ బోగుగారు శంఖుస్థాపన మొనర్చెదరు

విశాఖపట్నం, ఫిబ్రవరి 10:—

ఆంధ్ర విశ్వవిద్యాలయముయొక్క "న్యూ ఎడ్మినిస్ట్రేషన్ బిల్డింగునకు" ది హోప్ ఛాన్సెలరీ" అను నామకరణముచేయవలెనను నిండికేటువారి సూచనను ఘనతవహించిన ఛాన్సలరుగారు ఆమోదించిరి.

"ది హోప్ ఛాన్సెలరీ" బిల్డింగునకు శంఖుస్థాపనోత్సవము చేయవలెనని కోరుచు ఘనతవహించిన మదరాసు గవర్నరుగారి సలహాదారను సర్ జార్జి బోగ్ గారిని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆహ్వానించిరి.

సర్ జార్జి బోగ్ గారు పైశంఖుస్థాపనోత్సవము మార్చి 15 తేదీజరిపెదరున్.

బజాజ్‌గారి అంత్యక్రియలు

గాంధిమహాత్ముడు హాజరగుట

వినోబాభావేగారు వేదమంత్రాలు చదివిరి

బజాజ్ రూ. 12 లక్షలు కాంగ్రెసు ఉద్యమాలకు యిచ్చిరి

వార్ధాగాంధీ, ఫిబ్రవరి 11:

గోపులిబద్ద జమ్నాలాల్ బజాజ్‌గారి శరీరమునకు దహనసంస్కారము జరిగెను. వార్ధాలోని ముఖ్యమైన వీధులన్నిటా ఊరేగి చుచ్చుప్రభూమి గొంపోయిరి. వినోబాభావేగారు వేదమంత్రముల దహనసంస్కారము చదువుచు శిరస్సు గాంధిమహాత్ముడు, బిర్లా సహోదరులు, దేశాయి మధురాలాల్ గార్లు, ఇతరులు చాలామంది ప్రముఖులు దహనసమయమున హాజరైయుండిరి. బజాజ్‌గారి వయస్సు 58 సంవత్సరములు. 1920 సంవత్సరంలో వీరు కాంగ్రెసులోచేరి నాగపూరు కాంగ్రెసుకు ఆహ్వానసంఘాధ్యక్షులుగా అప్పుడు ఎన్నికబడిరి.

8 మార్లు కాంగ్రెసు ఉద్యమాలలో వీరు జైలుకు వెళ్లిరి. అ. భా. చర్కాసంఘమునకు, గాంధీ సంఘమునకు, అ. భా. గ్రామ పరిశ్రమల సంఘమునకు బజాజ్‌గారు రూ. 12 లక్షలు ధర్మంచేసిరి.

వీరు కండె అకస్మాత్తుగా నీరసించుటవల్ల మరణించిరి. వెంటనే గాంధిమహాత్మునకు తెలిపి తెలియజేయబడెను. మహాత్ముడు వచ్చేలోపునాడే బజాజ్‌గారు మరణించారు కాక మహాదాత్మశేషుండా ధర్మాయంతయును కళాబిహీనమైనది. (అ. ప్రె.)

మహాత్ముని గాఢసంతాపము

వార్ధా, ఫిబ్రవరి 11:—

నేటు జమ్నాలాల్ బజాజ్‌గారి ఆకస్మిక మరణమువల్ల కలిగిన గాఢమైన సంతాపముతో బజాజ్‌గారినిసరించి మహాత్ముడు లూలాగు చెప్పాడు:—

"మహాసమర్థుడైన యొక భారతపుత్రుడు మనలను విడిచిపోయినాడు. భారతదేశమునందలి ధనికస్వంగవులందరిలోను మకుటమువలే నిలిచి మహీపతిగా నుండిన యీ లక్ష్మీపుత్రుడొక్కనిని మనసులో నుంచుకొనే "ధనవంతులవద్దనున్న అపారమైన ధనము ప్రజలదేగాని ధనికుల స్వంతము కాదు. ధనికులు ఆ ధనమునకు ధర్మకర్తలు మాత్రమే" అని నే నెల్లప్పుడు వ్రాస్తూవుండేవాడను. బజాజ్‌గారు ధర్మకర్తగా తన విధిని నెరవేర్చుటలో ఆదర్శముయొక్క పారము నంగా కొజాలకపోయినయెడల అందుకు బజాజ్‌గారు బాధ్యులుగారు. ఈనే బుద్ధిపూర్వక నా వారిని నిరోధిస్తూ వుండేవాడను. ధికోత్సాహమువల్ల ఒకడు తొందరపడి ఒకపనిని చేసినప్పుడు ఆ వుత్సాహము తగ్గినపిమ్మట తాను చేసినపనికి అతడు విచారించుట నా కెంతమాత్రము యిష్టము లేదు. ఈ రీతిగా ఒక్కసారియైనను బజాజ్‌గారు పనిచేయుటకు నే నంగీకరించియుండలేదు. నిరాడంబరజీవనము జరుపుటలో బజాజ్‌గారితో పోల్చదగినవారు మరెవ్వరూ కూడా నాకు కనబడుటలేదు. తనకోసమని వారు కట్టించినగృహములన్నీ కూడా చివరకు ధర్మశాలలుగానే వుపయోగించబడుతూ వున్నాయి.

సత్యాగ్రహము నొనరించుట వీరిపద్ధతి శ్రేష్ఠతమము. రాజకీయచర్యలలో వీరు తితిక్షాభిప్రాయములనే అనుసరించేవారు. యుక్తాయుక్తవివేచన శక్తి వీరికి సమగ్రము అందువల్ల వీరి నిర్ణయములన్నీ చాలా పరిగావుండేవి.

సర్వజైభవములను పరిత్యజించుటలో కడపట వీరు చేసినపని, వీరు చేసిన అన్నికార్యములలోను శిరోమణియనుట కేమీ సందేహంలేదు. వీరు నిర్మాణకార్యక్రమము చేయదలిచారు. దేశంలో పశుసంపదకు ముఖ్యముగా గోసంతతిని రక్షించి వృద్ధినొందిచుటలో వీరు గట్టిపట్టుదలతో తమ కాలము నంతనుకూడా విని యోగిస్తూ ఉండేవారు ఈవిషయంలో కూడా వీరితో పోల్చదగిన వారెవరూ లేరన్నప్పుడు వీరిని మించుగలిగిన వారెవరూ లేరని నేను వేరుగా చెప్పనవసరములేదు. వీరు వదాన్యులలో అగ్రగణ్యుడు. జాతి మత వర్ణములతో అవసరము లేకుండా అత్యధికమైన ఔదార్యముతో వీరు సమస్త ప్రజలకు సర్వవిధముల ధనసహాయము గూర్చు చేస్తూనేవుండేవారు. వీరు నెరవేర్చవలసిన కార్యకలాపము లపారముగా నున్నప్పటికీ అనుచితమైన ఒక్క భావము కూడా తన మనసులో ప్రవేశించకుండా వుండేలాగు తన మనస్సును నిగ్రహించవలెనని వీరు కోరారు. భారతమాత ధీరులలో అగ్రగణ్యుడైన ఒక పుత్రరత్నము నుకోలు పోయిందని. వీరి మరణమువల్ల ప్రపంచమునకు కూడా గొప్ప కొరతి కలిగినది. తన భర్త నెరవేర్చుతున్న కార్యముల నన్నిటిని ఆయనసంకల్పమునకు లేశమైనా వికల్పము కలుగకుండా కొనసాగించుటకు బజాజ్‌గారి ధర్మపత్ని జానకీబాయిగారిప్పుడు నిశ్చయించారు. ఈసాదీ మణికి ప్రత్యేకముగా 250000 రూపాయలు ఖరీదుగల స్వంత ఆస్తి వున్నది దీనిని తన ఉదారభావముతో యీ సోదరి దేశము కర్పించింది ఈమె తన దృఢసంకల్పము సరిగా నెరవేర్చగలుగునట్లు భగవంతు డనుగ్రహించుగాక. (అ. ప్రె.)

రాజేంద్రప్రసాదుగారు

పాట్నా, ఫిబ్రవరి 11:-

నేటు జమ్నాలాలు బజాజ్‌గారి మరణానకు సంతాపమును వెల్లడిస్తూ రాజేంద్రప్రసాదుగారి రీలాగు వక్రకటన చేశారు.

"ఒకదీక్షగల సహకారిని, ఒక పరమిత్రుని, ఒకగొప్ప దేశసేవకుని, ఒక నెరజాణ, ఒక నిస్వార్థుడైన వక సంస్కర్తను మేము గోల్పోయినాము. అత్యంత శ్రద్ధగలవాడైన ముఖ్య సహకారిని గాంధిమహాత్ము గోల్పోయినాడు. నేడు మధ్యాహ్నము కర్మకముగా భౌతిక శరీరమును పదగన్న వార్త నాచెవిని బడినది. వెంటనే మేము నిర్ఘాంతపడిపోతిని. ఈ వార్త నిజమని చాలాసేపటివరకు నేను నమ్మజాలక పోయినాను.

ఈవార్తవల్ల నాహృదయమునకు ప్రబలమైన ఆఘాతము కలిగినది. బజాజ్‌గారు 25 ఏళ్లనుంచి కాంగ్రెసుకు సంబంధించిన అన్నిసమయములలోను అత్యధికమైన శ్రద్ధతో పనిచేస్తూ ఉండుటవల్ల వీరి స్థానము నిటువైపు యెవరు పూర్తిచేయగలరు? అనే ప్రశ్నకూడా నాకు కలుగుతూవుంది. నిర్మాణకార్యక్రమము శుద్ధరునిర్మాణము అస్పృశ్యతానివారణలనను, రాష్ట్రభాషా ప్రచారము, గోసేవ, సమస్త ప్రజలకష్టములను దైన్యతను తొలగించుట మొదలైనవాటి వన్నిటిని మనఃపూర్వకముగా నిరతదీక్షతో సాగిస్తూవుండేవారు. గాంధిమహాత్ముడు సలహాలు కారము నాలుగునెలలనుంచి వీరు మరణకాలమునంతను గోసేవనిమిత్తమే వినియోగించారు. వాణిజ్యములో వీరి ప్రయత్నము లన్నియును పూర్తిగా సఫలమగుటకు వీరి దీక్షశక్తియే ముఖ్య కారణము. కాంగ్రెసు వ్యవహారము లన్నిటిలోను కూడా వీరు తమదీక్షశక్తిని అధికముగా వుపయోగిస్తూ వుండేవారు.

గత పది సంవత్సరములనుంచిన్నీ భారత కాంగ్రెసుకార్యసంఘసభ లన్నీ వార్ధాలోనే జరుగుతూవున్నాయి. నేటు జమ్నాలాల్ బజాజ్‌గారు తమ అతిథిగృహములో మాకందరికి యెల్లప్పుడు మనఃపూర్వకముగా యేవిధమైన లోపము జరుగకుండా ఆతిథ్యము నిచ్చి సదరిస్తూవుండేవారు. కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు పుత్రమేకాకుండా గాంధిమహాత్ముని దర్శనము కొరకు వార్ధాకు వచ్చేవారికందరికీకూడా వీరు తిథ్యమునిస్తూ వుండేవారు. వీరు వందల కొలది సంస్థల నేర్పరచి వాటిని పోషిస్తూవుండేవారు. ప్రజలకు సేవచేసే ప్రతి సంస్థకు వీరికల్ల ధనసహాయము లభిస్తూనే వుండేది. వీరివల్ల ధనసహాయమును బడసిన వ్యక్తుల సంఖ్య వందలకొలదిగా వుండనన్నటలో సంశయ మేమీ లేదు.

బీహారులో వెనుక భూకంపమువల్ల అపారమయిననష్టము కలిగినప్పుడు బజాజ్‌గారు ఈ రాష్ట్రములోని ప్రజలకు చేసిన సహాయము చిరస్మరణీయమయినది. వీరప్పుడుకొన్ని నెలలపాటు బీహారులోనే స్థిరంగావుండి బీహారులో యేర్పడిన సహాయసంఘంవారికి సర్వవిధముల సహాయము చేశారు. నాపట్ల బజాజ్‌గారు ప్రత్యేకముగా అపారమైన సోదరభావమున్నూ వాత్సల్యమును కలిగి యుండేవారు వారువారు చేసిన మహోపకారమునకు నేను శేషమైనా ప్రత్యుపకారమును చేయగలిగియుండలేదు.

(అ. ప్రె)

జవహరులాలుగారి సంతాపం

ఢిల్లీ, ఫిబ్రవరి 11: —

[illegible] నేడు సాయంకాలము జరిగిన సభలో జమ్నాలాల్ బజాజ్‌గారి మరణమునకు సంతాపమును వెల్లడిస్తూ జవహరులాలుగారు మాట్లాడారు.

"నేటుజమ్నాలాలుగారిమరణమువల్ల గాఢమైన దేశభక్తిని గలిగినట్టిన్నీ సుగుణఖని అయినట్టిన్నీ వకపుత్రరత్నమును భారతమాత కోల్పోయింది. బజాజ్‌గారి చేతికి పరము లేదు. వారిదాతృత్వము విశ్వతోముఖమైనది. దానికి పరిమితులులేవు ఆది పాపర్జనికము. తమకు భగవంతుడిచ్చిన అపారమైన ఉదారభావముతో ప్రజాసేవ రక్షేవ్యయపరిచారు. భారతజాతీయోద్యమ మొదలైన అన్నిఉద్యమములను వారు పోషించారు. జాతీయ గృహపరిశ్రమ దేశమందు ప్రతి గ్రామమునను చాలా అభివృద్ధి నొందుటకు వీటికి మూలాధారమగు భారతగ్రామ గృహపరిశ్రమల సంఘమును బజాజ్‌గారు ఏర్పరిచారు. వీరుచేసిన ఘనకార్యములన్నిటిలోను ఇది చిరస్మరణీయముగా నుండగలదు. ఇదే వీరు దేశీయులకిచ్చిన నిశ్శ్రేయము" అనే తీర్మానము సభలో ఆమోదింపబడెను.

రాజేంద్రప్రసాదుగారు

పాట్నా, ఫిబ్రవరి 11:-

నేటుజమ్నాలాలుబజాజ్‌గారి మరణానకు సంతాపమును వెల్లడిస్తూ రాజేంద్రప్రసాదుగారి రీలాగు వక్రకటన చేశారు.

"ఒకదీక్షగల సహకారిని, ఒక పరమిత్రుని, ఒకగొప్ప దేశసేవకుని, ఒక నెరజాణ, ఒక నిస్వార్థుడైన వక సంస్కర్తను మేము గోల్పోయినాము. అత్యంత శ్రద్ధగలవాడైన ముఖ్య సహకారిని గాంధిమహాత్ము గోల్పోయినాడు. నేడు మధ్యాహ్నము కర్మకముగా భౌతిక శరీరమును పదగన్న వార్త నాచెవిని బడినది. వెంటనే మేము నిర్ఘాంతపడిపోతిని. ఈ వార్త నిజమని చాలాసేపటివరకు నేను నమ్మజాలక పోయినాను.

ఈవార్తవల్ల నాహృదయమునకు ప్రబలమైన ఆఘాతము కలిగినది. బజాజ్‌గారు 25 ఏళ్లనుంచి కాంగ్రెసుకు సంబంధించిన అన్నిసమయములలోను అత్యధికమైన శ్రద్ధతో పనిచేస్తూ ఉండుటవల్ల వీరి స్థానము నిటువైపు యెవరు పూర్తిచేయగలరు? అనే ప్రశ్నకూడా నాకు కలుగుతూవుంది. నిర్మాణకార్యక్రమము శుద్ధరునిర్మాణము అస్పృశ్యతానివారణలనను, రాష్ట్రభాషా ప్రచారము, గోసేవ, సమస్త ప్రజలకష్టములను దైన్యతను తొలగించుట మొదలైనవాటి వన్నిటిని మనఃపూర్వకముగా నిరతదీక్షతో సాగిస్తూవుండేవారు. గాంధిమహాత్ముడు సలహాలు కారము నాలుగునెలలనుంచి వీరు మరణకాలమునంతను గోసేవనిమిత్తమే వినియోగించారు. వాణిజ్యములో వీరి ప్రయత్నము లన్నియును పూర్తిగా సఫలమగుటకు వీరి దీక్షశక్తియే ముఖ్య కారణము. కాంగ్రెసు వ్యవహారము లన్నిటిలోను కూడా వీరు తమదీక్షశక్తిని అధికముగా వుపయోగిస్తూ వుండేవారు.

గత పది సంవత్సరములనుంచిన్నీ భారత కాంగ్రెసుకార్యసంఘసభ లన్నీ వార్ధాలోనే జరుగుతూవున్నాయి. నేటు జమ్నాలాల్ బజాజ్‌గారు తమ అతిథిగృహములో మాకందరికి యెల్లప్పుడు మనఃపూర్వకముగా యేవిధమైన లోపము జరుగకుండా ఆతిథ్యము నిచ్చి సదరిస్తూవుండేవారు. కాంగ్రెసు కార్యవర్గ సభ్యులకు పుత్రమేకాకుండా గాంధిమహాత్ముని దర్శనము కొరకు వార్ధాకు వచ్చేవారికందరికీకూడా వీరు తిథ్యమునిస్తూ వుండేవారు. వీరు వందల కొలది సంస్థల నేర్పరచి వాటిని పోషిస్తూవుండేవారు. ప్రజలకు సేవచేసే ప్రతి సంస్థకు వీరికల్ల ధనసహాయము లభిస్తూనే వుండేది. వీరివల్ల ధనసహాయమును బడసిన వ్యక్తుల సంఖ్య వందలకొలదిగా వుండనన్నటలో సంశయ మేమీ లేదు.

బీహారులో వెనుక భూకంపమువల్ల అపారమయిననష్టము కలిగినప్పుడు బజాజ్‌గారు ఈ రాష్ట్రములోని ప్రజలకు చేసిన సహాయము చిరస్మరణీయమయినది. వీరప్పుడుకొన్ని నెలలపాటు బీహారులోనే స్థిరంగావుండి బీహారులో యేర్పడిన సహాయసంఘంవారికి సర్వవిధముల సహాయము చేశారు. నాపట్ల బజాజ్‌గారు ప్రత్యేకముగా అపారమైన సోదరభావమున్నూ వాత్సల్యమును కలిగి యుండేవారు వారువారు చేసిన మహోపకారమునకు నేను శేషమైనా ప్రత్యుపకారమును చేయగలిగియుండలేదు.

(అ. ప్రె)

జవహరులాలుగారి సంతాపం

ఢిల్లీ, ఫిబ్రవరి 11: —

[illegible] నేడు సాయంకాలము జరిగిన సభలో జమ్నాలాల్ బజాజ్‌గారి మరణమునకు సంతాపమును వెల్లడిస్తూ జవహరులాలుగారు మాట్లాడారు.

"నేటుజమ్నాలాలుగారిమరణమువల్ల గాఢమైన దేశభక్తిని గలిగినట్టిన్నీ సుగుణఖని అయినట్టిన్నీ వకపుత్రరత్నమును భారతమాత కోల్పోయింది. బజాజ్‌గారి చేతికి పరము లేదు. వారిదాతృత్వము విశ్వతోముఖమైనది. దానికి పరిమితులులేవు ఆది పాపర్జనికము. తమకు భగవంతుడిచ్చిన అపారమైన ఉదారభావముతో ప్రజాసేవ రక్షేవ్యయపరిచారు. భారతజాతీయోద్యమ మొదలైన అన్నిఉద్యమములను వారు పోషించారు. జాతీయ గృహపరిశ్రమ దేశమందు ప్రతి గ్రామమునను చాలా అభివృద్ధి నొందుటకు వీటికి మూలాధారమగు భారతగ్రామ గృహపరిశ్రమల సంఘమును బజాజ్‌గారు ఏర్పరిచారు. వీరుచేసిన ఘనకార్యములన్నిటిలోను ఇది చిరస్మరణీయముగా నుండగలదు. ఇదే వీరు దేశీయులకిచ్చిన నిశ్శ్రేయము" అనే తీర్మానము సభలో ఆమోదింపబడెను.

మద్యనిషేధ శాసనాధికారం

రాష్ట్రప్రభుత్వములకు కలదా?

ఫెడరలుకోర్టులో వాదాలు

ఢిల్లీ, ఫిబ్రవరి 10 —

పాట్నా హైకోర్టులో చెప్పబడిన తీర్పు మీద ఫెడరలుకోర్టుకు అప్పీలు చేయబడెను బీహారురాష్ట్ర ప్రభుత్వము శాసించిన మద్యనిషేధ చట్టమును శాసించుటకు బీహారు ప్రభుత్వానికి అధికారము కలదా లేదా యను ధర్మసందేహము విషయమై ఫెడరలుకోర్టులో విచారణ జరుగుచున్నది.

బీహారు అడ్వొకేటు-జనరలు బసుబలగెహా బీహారు రాష్ట్ర ప్రభుత్వపు తరపు వాదించిరి.

ఉత్తుపదార్థాలను ఎవరున్నూ కలిగియుండరాదని నిషేధించుటకు రాష్ట్రప్రభుత్వానికి 1985 సం॥ ఇండియా రాజ్యాంగ చట్టము ప్రకారము అధికారమేర్పడుచున్నది.

మద్రాసు అడ్వొకేటు జనరలు అల్లాడి కృష్ణస్వామిఅయ్యగారు మద్రాసు ప్రభుత్వం తరపున ఇట్లు వాదించిరి:-

రాష్ట్రీయ శాసనాధికార వ్యవహార జాబితాలోని 31 నెంబరు పద్దుమీదిన యొకటి వీరి మైన సంశయం కలుగజాలదు. రాష్ట్రమిమా సభలో ఇండియా చట్టములోని 297 సెక్షనుకు ప్రసక్తిలేదు. ఆ మెకా సం॥ రాష్ట్రీ ఆస్ట్రేలియా లోనికనబడుచున్న విధి రాష్ట్రీ యులకు గల ప్రత్యేక అధికారములలో మద్యనిషేధ శాసనాధికారము కలదు. 1940 సం॥ బీహారు మద్యనిషేధ చట్టముకింద చేయబడిన ప్రాసిక్యూషను చెల్లక పోయినను, 1915 సం॥ ఫు బీహారు రాష్ట్ర ఆబ్కారీ చట్టము క్రింద వైన్సును యీ ప్రాసిక్యూషను నేరుబడవచ్చును. బీహారు మద్యనిషేధచట్టము ఉపోద్ఘాతమును ఆధారంగా చేసికొని చెప్పబడే వాదన సవ్యమైనదికాదు.

(అ. ప్రె.)

భూలాభాయి దేశాయిగారి ప్రకటన

నేటు జమ్నాలాలుగారి మరణమునకు భూంబాయి రాష్ట్రీయ కాంగ్రెస సంఘాధ్యక్షుడు భూలాభాయి దేశాయిగారు వక్రప్రకటన చేశారు.

"చిరకాలమునుంచి బజాజ్‌గారు గాంధిమహాత్మునకు పరమ మిత్రులుగావుండి మహాత్ముని వుద్యమము లన్నీ కొనసాగుటకు అధికముగా ధనసహాయమును చేస్తూనే వున్నారు వీరి స్వగృహమును వీరు ప్రజలసంబంధించిన కార్యముల నిమిత్తమున్నూ నాయకుల బసల నిమిత్తమున్నూ వారి అతిథ్యము నిమిత్తమున్నూ మాత్రమే వినియోగిస్తూవుండేవారు. గాని తమ స్వంతమునిమిత్తము వుపయోగించడమే లేదు. గాంధిమహాత్ము డిప్పుడు నివసిస్తున్న వీరి గ్రామమును ప్రత్యేకంగా వీరికట్టినవారు. భారత స్పిన్నర్స అసోసియేషను భారత చేనేత విద్యాసంఘము భారత గృహపరిశ్రమల సంఘము మొదలయినవాటికి మూల ధనమునిమిత్తము వీరు మిక్కిలి గొప్పమొత్తములను ధర్మాదాయముగా (ఎండోమెంటు) యిచ్చివున్నారు. వీరు కార్యశూరులు. వీరెల్లప్పుడు ఉల్లాసముగానే వుండేవారు. త్యాగము చేయుటలో వీరిది పైచెయ్యి."

(అ. ప్రె.)

బజాజ్ కుమారుని రాక

లక్నో, ఫిబ్రవరి 11:—

బజాజ్‌గారి మరణవార్తను విని వారి సుపుత్రుడు కమలనేనుబజాజ్‌గారు గోలాగోకరనాథునుంచి యీవాళ సాయంకాలం లక్నో వచ్చారు. నేడురాత్రి వీరు వార్ధాకు వెళ్లారు. (అ. ప్రె.)

లాహోరు కాంగ్రెసువారి సంతాపము

లాహోరు, ఫిబ్రవరి 11:—

నేటు జమ్నాలాలుబజాజ్‌గారి మరణవార్త లాహోరులోని కాంగ్రెసువారి కందరికి గాఢమైన సంతాపమును కలుగజేసింది. (అ. ప్రె.)

* * *

బెంగాలు రాష్ట్రీ కాంగ్రెసు సంఘ కార్యాలయము మూయబడుట

కలకత్తా, ఫిబ్రవరి 11:—

నేటు జమ్నాలాలు బజాజ్‌గారు మృతి నొందిరన్న వార్త తెలియగానే యీవాళ యిక్కడి బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యాలయమును మూసేశారు. రేపు కూడా దానిని తెరవరు. సంతాపమును చెల్లించుటకే వీరీకార్యాలయమును మూసేశారు. (అ. ప్రె)

విదేశ రాజ్యపాలనమును భారతీయులు అంగీకరింపరు

ఢిల్లీసభలో పండితనెహ్రూ ప్రకటన

షేక్‌గారి రాకవల్ల కాంగ్రెసువైఖరి మారదను సూచన

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

నేడు సాయంకాలము ఢిల్లీలో గాంధి స్టేడియములో అసఫాలీగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. ఈ సభకు పెక్కువేలమంది వచ్చారు. ఆ సభలో జవహరలాలు గారిలాగు చెప్పారు.

ఇడియూ దేశమును జపానువారుగాని జర్మనీవారుగాని మరేదేశమువారైనగాని పరిపాలించుటకు భారతీయులెంతమాత్రము అంగీకరించరు. ఇండియాలో భారతీయ జనసామాన్యముయొక్క ప్రభుత్వమును మాత్రమే భారతీయులంగీకరిస్తారు. మేము మరేదేశమువారికికూడా లొంగము. మరేదేశంవారైనా మా దేశముమీదికి యుద్ధానికివస్తే మేము వారిని ప్రతిఘటిస్తాము.

చైనానాయకునకు స్వాగతము

మన దేశముపక్షమునకు ఢిల్లీనగరవాసులైన మీ అందరి పక్షమునను జగద్విఖ్యాతుడైన చీనా ప్రధాననేతాని మార్షల్ చాంగు కయిషేకు గారికి స్వాగత మిచ్చుటకే నేనిప్పుడు ఢిల్లీకి వచ్చాను.

రెండున్నర యేళ్ళ క్రితము నేను చీనాకు వెళ్లాను. అక్కడనే వారికి మనకూ దృఢతరమైన సంబంధము యేర్పడ్డది. ఇప్పుడు మార్షలు షేకుదంపతులున్నూ వారి ఆఫీసరులును ఢిల్లీకి వచ్చుటవలన ఇండియా చీనా దేశాలవారికి యిదివరకు యేర్పడ్డ సంబంధము దృఢతమము కూడా అయినది ఇండియా స్వతంత్రముగా వుండినయెడల మనము యీ దంపతులకు యేరీతిగా స్వాగతము నిచ్చియుందుమో ఆరీతిగా యిప్పుడు అప్రతిమంత్రులమైన మనము స్వాగత మియ్యజాలనందుకు మాత్రమే నేను విచారిస్తున్నాను

కాంగ్రెసుపద్ధతి మారదు

"మార్షలు షేకుగారు ఢిల్లీకి రావడంవల్ల కాంగ్రెసుయొక్క పద్ధతి మారుతుంది, అనే వదంతి నేనిక్కడికి రాగానే చెవినిపడినది. ఇది నిజముకాదు. చీనాలో 25 యేళ్లనుంచి గొప్ప విప్లవము జరుగుతూ వున్నది. దానివల్ల నే మార్షలు షేకుగా రిప్పుడు చీనాకు ప్రధానసాయకులు కాగలిగారు. గనకవారికి గల అపారమయిన అనుభవము నుంచి మనము నేర్చుకోవలసిన విషయములు చాలా వున్నాయి.

వారు ఇండియాకు వచ్చినంతమాత్రమున కాంగ్రెసుపద్ధతి మారుతుందనేవారు వారిని కాంగ్రెసునుకూడా ఆదరమానపరిచిన వారవుతున్నారు. కాంగ్రెసువారుబాగాఆలోచించకుండాయెన్నడు యెటువంటి నిర్ణయమును చెయ్యరు. ఈనిర్ణయములమీద కోట్లకొలది ప్రజలభావిఫలితముఆధారపడివుంటుంది గనక కాంగ్రెసువంటి బాధ్యతగల సంఘములవారు తొందరపడి యే నిర్ణయమును చెయ్యగూడదు.

ఇప్పుడు ప్రపంచమంతటా గూడ మిక్కిలి గొప్ప పరివర్తనము జరుగుతూవున్నది. చివరకు దీనివల్ల యెటువంటి ఫలితము కలుగుతుందో యిప్పుడెవరూకూడా చెప్పలేరు.

శత్రువుల బారినుండి మనదేశమును కాపాడుటకు మనదేశీయులందరుకూడా యిప్పుడు ఏకీభవించి పనిచెయ్యవలెను. ఇటువైపున జరగనున్న మార్పులవల్ల యింతకంటే మంచి పరిస్థితులు కలుగుతాయో లేక ఇంకా చాలా అధమములైన పరిస్థితులు కలుగుతాయో మనకు తెలియదు. కాని కాంగ్రెసువారు తమ బాధ్యతను నెరవేర్చుటలో యెన్నడు వెనుదీయరని మాత్రము నేను నిర్ధారణగా చెప్పగలను. కాంగ్రెసువారు మొదటి కంటె విధేయతతోను కట్టుబాటుతోను పని చేస్తూవున్నారు. కనుక యిటువంటి కష్టదశలో వారు తమ స్థానములను వదలి యెంతమాత్రము పారిపోరు. అన్నిగ్రామములు స్వయంపోషకములుగా వుండేలాగు చేయుటకు కాంగ్రెసువారిప్పుడు సర్వవిధాలను విజృంభించి పని చేస్తారు."

ఈసభకు మార్షలు షేకుగారితో కూడా చీనా అఫీసరులలో డాక్టరు వాంగుచంగు హెయి, డాక్టరు తన్నసింగుగార్లు కూడా వచ్చారు. అమాలాలానాఅజదు శ్రీమతి విజయలక్ష్మి గార్లు మొదలైననాయకులు చాలా మంది కూడా యీసభకు వచ్చారు.

(అ. ప్రె)

ఆంధ్ర విశ్వవిద్యాలయం

సర్. సి. ఆర్. రెడ్డి నామినేషను

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:—

ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని పదవికి తిరిగి సర్ సి. ఆర్. రెడ్డిగారిని నామినేటు చేయుచు 17 గురు సెనేటు సభ్యులు కాగితములు పంపినట్లు తెలియుచున్నది. బహుశః ఆ పదవికి ఆంధ్ర విద్యార్థి సంఘ నాయకులు గూడ స్థానము నకు యీయాభ్యర్థి పోటీ చేయరు (ప్ర. వి.)

దీపావళి! దీపముల పండుగ! తళతళ మెరయు వేలకొలది దీపముల బారులు మీ ఇంటికి శోభను చేకూర్చును; మిరుమిట్లుకొలుపు బాణసంచాకాల్పులు; పిల్లల ఉత్సాహభరితమయిన నవ్వులు: ఇది కుటుంబమంతయు ఒకచోట సుఖముగా కలిసి ఆనందించు సమయము. ఈ పండుగనాటి సాయంకాలమువేళ ముఖ్యముగా ఉండవలసిన ప్రధాన విషయము టీ—ప్రతి యొకరికిని—సంతోషదాయకమయినది. మీ ఆప్తులకు, ఇష్టులకు ప్రతి పెద్ద పండుగకు—గొప్ప పానీయము—టీ యొసగుము.

ఇండియన్ టీ
గొప్ప పండుగకు గొప్ప పానీయము

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది

151 A



ఇండియన్ తేయాకులలో శ్రేష్ఠమైనది

LIPTON'S

ఉత్తేజకరమైనది

నేదదీర్చును

LIPTONS WHITE LABEL TEA

LIPTON'S TEA GIRL

జాకూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గరల్

LTK 32

పంచాయతీబోర్డు ప్రెసిడెంటుపై కేసు

రిజిను పిటిషను అస్మిటు చేసుకొనబడెను

(న్యా॥ హార్విల్)

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

పశ్చిమ గోదావరిజిల్లా అండ్ సెషన్సు జడ్జిచే ఐ. పి. సి. క్రింద పరువునష్టపు మాటల ప్రయోగించినందులకు జరిమానా విధించుచు గావించిన ఉత్తర్వుపై నూతపరం పంచాయతీబోర్డు ప్రెసిడెంటు తరఫున దాఖలు చేయబడిన క్రిమినల్ రివిజను న్యాయమూర్తి అడ్మిటు చేసుకొనిరి.

కేసు వివరము :—

4 9-41 నేరిన ఫ॥ గో॥ జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా [illegible] పంచాయతీబోర్డు ప్రెసిడెంటు పన్నులు వసూలుచేయుచుండగా నే గ్రామమునసుబ్బు పరువుకు భంగకరమగు మాటలు ప్రయోగించెనని కేసు తేబడగా పశ్చిమగోదావరిజిల్లా సెషన్సుజడి ఐ. పి. సి. 500 సెక్షనుక్రింద నేరస్థునిగనుంచి రూ. 100 జరిమానా విధించిరి.

సదరుబోర్డు ప్రెసిడెంటుపై కేసు దాఖలు చేయుటకు ముందు అతని అధికార కృత్యము నెరవేర్చినపుడు గాని, నెరవేర్చుచున్నాడని తలంచినపుడు గాని అతడు చేసిన నేరమునకు అతనిపై కేసు తెచ్చుటకు ముందు లోకల్ బోర్డు గవర్నమెంటు 227 (ఎ) క్రింద గవర్నమెంటు శాంక్షను అవసరమని ప్రెసిడెంటు తరఫున తేలుపబడినందు పై ప్రెసిడెంటు అట్టి మాటలు ప్రయోగించుచున్నపుడు ఆ ధర్మకర్తను పదవీ అధికారము గానిచేయుట లేదని యు అందువలన ప్రభుత్వ అనుమతి అనవసరమనియు సెషన్సుజడ్జి అభిప్రాయపడుచు పైన తెలిపిన విధముగ జరిమానా విధించిరి.

దాఖలైన పిటిషను [illegible] తరఫున వాదించిరి.

విశాఖపట్నంలో సహాయసంఘ స్థాపింపబడుట

విశాఖపట్నం, ఫిబ్రవరి 9:—

విశాఖపట్నం లేవునందు దిగుచున్న భారతీయశరణార్థులందరకును సౌకర్యములు సొసగి ఆదరించుటకుగాను విశాఖపట్టణమున ఈ క్రిందివారితో ఒకసహాయసంఘంస్థాపింపబడినది. అధ్యక్షులు:— శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు.

ఉపాధ్యక్షులు:— శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు.

కార్యదర్శి:— శ్రీ మల్లిమడుగుల జగన్నాథరావుగారు.

మెంబర్సు:— 1. యమ్. పట్టాభిరామిరెడ్డిగారు. (పురపాలకసంఘాధ్యక్షులు) 2. డా॥ యం. వి. కృష్ణారావు, 3. శ్రీ డి. వి. రామస్వామి, ఎం. ఎల్. ఎ 4. డా॥ జి. వి. పంతులు, 5. శ్రీ వి. యస్. మల్లికార్జునరావు బి. ఎ. బి. ఎల్., 6. శ్రీ వి. అనంతరావు (అడ్వొకేటు), 7. శ్రీ చిరతలపాటి బంగారరాజు (అడ్వొకేటు), 8. శ్రీ డి. యస్. సుందరరావు (సివిల్ ఇంజనీరు), 9. శ్రీ యస్. వాసుదేవరావు (సివిల్ ఇంజనీరు) 10. శ్రీ యస్. వాసుదేవులు (ఫుట్‌బోర్డు వ్యాపారి మేనేజింగు డైరెక్టరు) గార్లు.

ప్రకటన

రేపు మహాశివరాత్రి యగుటచే మా పత్రిక వెలువడదు. మరల 14-వ తేది వెలువడును. మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీవ్యవ నం॥ మాఘ బ॥ త్రయోదశి 1942 నం॥ ఫిబ్రవరి 13 శుక్రవారం

సూ॥ త్ర సా॥ 6.41 ఉ॥ రా॥ 11 26 వర్జ్యం ఉ॥ 8-16 మె॥ 9-47 కు. మహాశివరాత్రి.

బ॥ చతుర్దశి ఫిబ్రవరి 14 శనివారం

శ॥ చతు సా॥ 5 11 త్ర॥ రా॥ 10-31 వర్జ్యం రా॥ 2-26 మె॥ 4-0 కు.

ఆంధ్రపత్రిక

1942 నం॥ ఫిబ్రవరి 12-వ తేది గురువారము

సహకారపరిపాలన

సహకారశాఖ పరిపాలనను గురించి ప్రభుత్వమువారు ఇంతవరకు, చాల వార్షిక నివేదికలను ప్రకటించియుండిరి. కాని వానిలన్నిటిదీ ఒకత్రోవ. 1940-41 సంవత్సర పరిపాలనను గురించి ప్రభుత్వమువారిపుడు ప్రకటించిన నివేదికది వేరొక త్రోవ. సహకారోద్యమపు స్థితిగురించి, ప్రభుత్వాభిప్రాయముల వెల్లడించు ధోరణియందు, పద్ధతియందుగూడ, ఇదివరకటి నివేదికలలో కనుపించే నిగ్రహంగాని, సహనంతో మంచిచెడ్డల పరిశీలించు చిహ్నాలు గాని, ఈ నివేదికయందు దెచ్చుటను కనుపింపవు. అధికారులు సహకారసంస్థలలో యెంతవరకు జోక్యము కల్గించుకొనవచ్చునను విషయమున ఈ రాష్ట్రమున బయల్పడిన భిన్నాభిప్రాయములందరికును సుపరిచితము. ప్రభుత్వమువారీ విషయమై దలపెట్టిన మార్పులను ప్రతిఘటించిన వారు స్వలాభపరులని నివేదికలో వ్రాసి వేసిరి. సహకారోద్యమం కేవలం "ఒకవిధమైన వ్యాపారమే" గాని ఏదో మానవుల నుద్ధరించుటకోసం పుట్టిన ఉద్యమం కాదనీ, అటువంటి ప్రసంగాలన్నీ యెంతత్వరలో కట్టిపెడితే అంతమంచిదనీ తేల్చారు. ఈ నివేదికను వ్రాసిన రిజిస్ట్రారు ఎస్. ఎ. వేంకటరామన్‌గారి వుద్దేశంలో, ఇంతవరకూ, ఈరాష్ట్రంలో వుద్యమం లౌకికమగు వ్యవహారజ్ఞానంతో, నిర్వహింపబడుచున్నట్లు కనుపించదు. ఈ ఆరోపణల సత్యాసత్యము లెట్లున్నను, ఈ విధమైన వ్రాతలు, ప్రస్తుతం సహకారోద్యమములో వున్నవారికే గాక, ఇదివరకు సహకారశాఖ రిజిస్ట్రారులుగ నున్న సుప్రసిద్ధులగు అధికారులకు గూడ కళంకమును ఆపాదించుచున్నవి. ఇట్టి వ్రాతలను ప్రభుత్వంవారెట్లు ప్రోత్సహించిరో ఆశ్చర్యముగ నున్నది.

పోనీ, రిజిస్ట్రారుగారి వాక్యాలకు తగినంత ఆధారముంటే ఏదో అనుకోవచ్చు. రాష్ట్రములోని సహకార సెంట్రలు బ్యాంకులన్నీ బాగుగ పని చేయుచున్నవనీ, ప్రస్తుత యుద్ధ సమయంలో గూడా ప్రజల జాయంటు స్టాకు బ్యాంకులలో కంటె, సహకారబ్యాంకులలోనే ఎక్కువ నమ్మకమును కనబరచుచుండిరనీ, వీనిలో కొన్ని, మెడ్యాలు బ్యాంకులకు ఏమాత్రం తీసిపోవుం లేదనీ ఈ వేంకటరామన్‌గారే నివేదికలో వేరొకభాగములో అనిదిరి. వారు ఈ అభివృద్ధి యంతయు కార్యకారులు జోక్యం తగినంత లేం అనుకొనుచున్న రోజులలో సాధింపబడినది గాదూ! నివేదికలో మరియొకచోట సహకారసంస్థలు బాగుగ పనిచేయవలెనంటే "స్థానిక ప్రజలలో సరియైన వుత్సాహము కల్పించి ప్రోత్సహించుట. సరే"మని కూడ రిజిస్ట్రారుగా రంగీకరించారు. అధికారులు ప్రతి విషయంలోనూ జోక్యంకలుగచేసుకొనుచుండే యెడ స్థానికులలో సరియగువుత్సాహం యెట్లు కలుగుతుంది! ఇంతవరకూ సహకారసంఘంగా వుండి మంచి లాభాలు సంపాదిస్తున్న వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీని వారు అమ్ముకొనదలచుట, అధికారులు గల్గించుకొనుచున్న జోక్యము, సరియగు సౌకర్యము లొసగకపోవుట యెందువలకు కారణమో ప్రభుత్వమువారాలోచించి యుండిరా?

ఇదిగాక, సర్ టి. విజయరాఘవాచారిగారి యధ్యక్షతను నియమింపబడిన విచారణ సంఘపు శిఫారసులలో ముఖ్యమైనవాని నన్నిటినీ ప్రభుత్వమువారు నిరాకరించి బుట్ట దాఖలుజేసిరని ఈ నివేదికయందు వెల్లడింపబడెను. అది ప్రజలకు మరింత దిగ్భ్రమగల్గిస్తుంది.

ధన్యజీవి

'సంపదయందు హర్షమూ విపత్తులో విషాదమూ లేనివాడై రణమందు ధీరత్వము గలిగి, ఘనత్రయ తిలకమనదగిన పుత్రుణ్ణి ఎక్కడో ఒకతల్లి, ఎప్పుడో ఒకప్పుడు గాని కనదు' అని పెద్దన్నడు. నిన్నటిదినం హృద్రోగచేత ఆకస్మికమరణం పాలైనారన్న శ్రీ జమ్నాలాల్ బజాజ్‌గారు ఇట్టి భారత పుత్రులని చెప్పవచ్చు. జమ్నాలాలు బజాజ్ ఆగర్భ శ్రీమంతుడు. దేశంలో శ్రీమంతులెందరు లేరు? ఐనా, శ్రీ జమ్నాలాల్‌వలె ధన్యజీవులైనవారు నూటికి కోటికొక్కరుగాని కనిపించరు. హిందూధర్మం ప్రకారం ధనం ఆర్జించడం దోషమెన్నటికీ కాదు; ధార్మికం కూడాను. కాని, ఆర్జించిన ధనాన్ని ధర్మవిహితంగా వినియోగించినప్పుడే పురుషార్థసిద్ధి కలుగుతుంది. ధనాన్ని ఏవిధంగా సమకూర్చాలో, ఏవిధంగా వినియోగించాలో రెంటికీ మార్గదర్శి జమ్నాలాల్ బజాజ్. అందుచేతనే బజాజ్ తన అపారసంపదకు ధర్మకర్త అని అన్నాడు గాంధిమహాత్ముడు. అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘంగాని, అఖిలభారత చరఖాసంఘంగాని, అ. భా. హిందీప్రచార సమితిగాని, అ. భా. గోరక్షణసంఘంగాని మరే యితర ధార్మికోద్యమంగాని ఈతని దాతృత్వాన్ని అనుభవించని వుద్యమంలేదు. వితరణ ఒక్కటే కాదు జమ్నాలాల్ బజాజ్‌గారిలో వుండే విశిష్టత. ఇతడు గొప్ప వ్యవహర్త. ఆడంబరం లేని దేశభక్తుడు. సాధ్యాసాధ్యాలెరిగిన సంఘసంస్కర్త. ఏజెనిమిదిమాసముల కారాగారశిక్ష లనుభవించిన సత్యాగ్రహయోధుడు ఇంతటివాడు కాకపోతే గాంధిమహాత్ముని కు నమ్మిన బంటుగానూ, కాంగ్రెసుకు 22 సంవత్సరాలు కోశాధికారిగానూ, దేశనాయకులకు కుడిభుజగానూ వుండటం ఎలా సంభవిస్తుంది? బజాజ్‌వంటి ఘటనాఘటనసమర్థుడు లభించకపోతే గాంధిజీ నిర్మాణ కార్యక్రమం దేశంలో ఈతీరు వ్యాపించి, వేరుపాతుకపోయ్యేదేనా అని అనిపిస్తుంది! 53-వ యేట జమ్నాలాల్ బజాజ్‌గారికి కలిగిన అకాలమరణం కాంగ్రెసుకే కాదు యావద్భారత దేశానికికూడా తీరని నష్టం. శ్రీబజాజ్‌గారి కుటుంబానికీ బంధుమిత్రులకూ మనఃపూర్వక మైన మా సానుభూతి.

వ్యాఖ్యలు-విమర్శలు

—(౫)—

12 తేది మొదలుకొని ప్రతిరోజూ, సూర్యాస్తమయంనుంచి రాత్రి గం. 8-30 ని. వరకూ చెన్నపట్నం వీధుల్లో ఏవిధమైన దీపాలు గానీ వుండరాదనీ, ఇండ్లల్లో వెలిగించుకునే దీపాలైనా బైటికి వెల్తురు కనిపించకుండా వుండవలెననీ న్న ప్రభుత్వంవారొక వుత్తరువుచేశారు.

* * *

ఈ వుత్తరువును ప్రతిరోజూ అమలుజరిపేట్టయితే పాద్దు గూకటంతోటే మదరాసంతా నిద్ర పోవలసివచ్చేది. రాత్రి 8-30 గం. వరకూ వీధుల్లో దీపాలు వెలిగించరాదనడం చీకటిపడిన తర్వాత ఇండ్లల్లోనుంచి బయటికెవ్వరూ రాకూడదన్నట్టే దీపాలు లేని చీకటిరాత్రుల్లో, అందులో మద్రాసులాంటి మహానగర వీధుల్లో, సంచరించటానికి ఎవరు సాహసిస్తారు?

* * *

శత్రు విమానదాడులు జరిగినప్పుడు ఇలాంటి నిబంధన తెలాగూ తప్పవు. ఐతే, అవి గాకపూర్వమే ఇప్పటినుంచే ప్రజలు ఇబ్బంది పడవలసివచ్చేది ఇకంతా ఆలోచించే కావచ్చు, పోలీసుకమిషనరు గారు ఆ ఉత్తరువునుమార్చి నేడు మరొక ఉత్తరువును జారీచేశారు. దీని ప్రకారం 12 వ తేది ఒక్కరోజు మాత్రమే 8-30 గం. వరకూ దీపాలుండవు. అనంతర్వాత ప్రతిరోజూ రాత్రి 9-30 గం. మొదలు 11-30 గం. వరకు దీపాలు ఆర్పుతారు. వారంలో ఒక్కరోజు మాత్రం 8-30 గం. వరకు దీపాలుండవు ప్రజల అసౌకర్యాలు తెలుసుగొని అధికారులు ఈమార్పు చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం.

* * *

శత్రుభయం నిరాధారమో వాస్తవమో, ఎలా అయితేనేం ప్రస్తుతం మదరాసు నగరంలో అన్నిప్రాంతాలలోనూ అనేకమంది యిండ్లు తాళాలు వేసి ఇతర గ్రామాలకు వెళ్లారు. అందులోనే, పూళ్లో వుండే గుండ్లకొద్దీ మంగోసంగాన కమిషనరుగారు ప్రతికి వివరణ కూడా పౌరసంఘాలంటూ స్థాపించారు స్థానికులైన పెద్దలు కొందరీసంఘాల్లో సభ్యులుగా వుండి ప్రజలకూ పోలీసువారికి పరస్పరసహకారాన్ని కుదుర్చుస్తారట. పోలీసువారు కేవలం సలహాదారులుగనే వుంటారు గాని, ఈ పౌరసంఘాలు నిర్ణయాలతో ఏమీ జోక్యం కలిగించుకోరని కమిషనరుగారనడంచేత, కాంగ్రెసువారు కూడా ఈ సంఘాల్లో చేరి, కలిసి పనిచేయవచ్చునేమో ఆలోచించవచ్చు.

* * *

ఈ ప్రయత్నాలన్నిటిని బట్టి చూసినా, సామాన్యంగా యుద్ధపరిస్థితినిబట్టి యోచించినా, ప్రజలలో కొంత భయోత్పాతం కలగడంలో ఆశ్చర్య మేమీలేదు. మద్రాసుమీదుగా జపానువాడు దండయాత్ర సాగించకపోవచ్చుగాని, బాంబుల భయంలేదని అధికారులైనా అనటం లేదు కదా. నగపడ పట్నం ఖాళీ వినగ ఈ స్థితిలో ప్రభుత్వంవారు పాఠశాలలను మూసకపోవటం వివేకం అని పించుకోదు. కనీసం ఒకనెలముందు గానైనా పరీక్షలు జరిపి పిల్లలకు ఫలితాలివ్వటం చాలా అవసరం. సింహళ స్టేటు కొన్నిలు వారుకూడా 'ప్రమాదకరమైన ప్రదేశాల్లో పాఠశాలలను మూసివేయవలెనని తీర్మానించారు. పరిస్థితు లన్నీ గమనించి ప్రభుత్వంవారు ఈ విషయమై వెంటనే అనుకూలమైన నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాము.

ఒకఖండంగ ఉన్న చైనాను ఒకదేశంగా తయారుచేశాడు

చైనాజాతీయనిర్మాత చియాంగు కేషేక్

45 కోట్ల ప్రజలకు నాయకుడు, సేనాని

మన అతిథి జీవిత విశేషాలు

[శాంతిసమయంలో మనం చెమట ఎక్కువగా ఓడ్చినట్టయితే, యుద్ధసమయంలో రక్తం ఆటే ఓడ్చవలసరంలేదు]

45 కోట్ల చైనా ప్రజలకు నాయకుడూ, సైనిక నాకా విమానదళాలకన్నిటికీ నాయకుడూ, యుద్ధసంఘాల కధ్యక్షుడూ, చైనాలో ఉన్న ఒకేఒకపార్టీకి అధిపతీ అయిన చంగ్ కైషేక్ జన్మచేత సామాన్యుడు. అతని తండ్రి ఒక కుగ్రామ వ్యాపారస్థుడు.

చంగ్ కైషెక్ వింత వ్యక్తి, అనేకమంది శత్రువులను తుదిముంచిన చండశాసనుడు, చైనాకు ఐక్యతసిద్ధింపచేయాలనే జీవితాశయం ఉండి అనేక అంతఃకలహాలలో పాల్గొన్నవాడు, జపానులో శిక్షణ పొందిన జాతీయవాది, క్రైస్తవమతంలో విశ్వాసంఉన్న చైనావాడు. ఇతను స్టాలిను ముసోలినీలకు తీసిపోని నాయకుడు కొప్పసంస్కర్త.

వ్యక్తి

చంగ్ కైషెక్ 5 అడుగుల 9 అంగుళాల మనిషి, సన్నగా, పొడవుగా, సుకుమారంగా కనిపిస్తాడు. సూర్యోదయానికల్లా నిద్రలేచి సూర్యాస్తమయంవరకూ తీవ్రంగా పని చేస్తాడు. పెందలాడే పడుకుని నిద్రపోతాడు. ఆయనకు తాగుడుగాని, పుగాకుగాని అలవాటులేదు. కాఫీ టీలు కూడా పుచ్చుకోడు. ఆయనకు ప్రియతమమైనవి కవిత్వమూ, కొంచెం, తనభార్యా. నిత్యమూ ఆయన వెంట నిధిగాఉండేభార్యనుతప్పిస్తే ఆయనవిశ్రాంతప్రియుడు. ఎవరితోనూ జాస్తిగా సాంఘిక సంబంధాలు పెట్టుకోడు, తన రహస్యాలు చెప్పడు. ఆయనకు మాతృభాషా కాక జపానుభాషమాత్రమే వచ్చును. అందుచేత ఆయన విదేశీయులతో మాట్లాడేటప్పుడు ఆయనభార్య గుర్తుపాసిగా వ్యవహరిస్తుంది.

ఆయన అంగరక్షకులలో కాప్టెన్ వాల్టర్ స్టెన్స్ అనే జర్మను ఉన్నాడు. ఈస్టెన్స్ హిట్లరు పదవికి రాకపూర్వం డాక్టరు గోబెల్సుమీద తిరుగుబాటు చేసినవాడు ఇతను హిట్లరుతో పోట్లాడి, కొంతకాలం జైల్లో ఉండి చివరకు చీనా చేరాడు. చంగ్‌గారి స్వంతవిమానం నడిపేవాడు రాయల్ లియోనార్డు అనే అమెరికను. చంగ్‌గారికి విమాన ప్రయాణం ఇష్టం ఈయన అధికారనామం "చంగ్ చుంగ్ చెగ్" ఆయన భార్య ఆయన్ను "కై" అని పిలుస్తుంది.

జీవితకథ

1887 లో చికోట్ అనే గ్రామం (ఫెనోఘ్వాబిల్లా)లో చంగ్ పుట్టాడు. ఈయన పూర్వికులలో పోర్చుగీసురక్తం గాని అరబ్బీరక్తం గాని కలిసివుండవచ్చును ఈయన కుటుంబం నిరుపేదలు కానప్పటికీ ఏమాత్రమూ సంపన్నులుకారు. హిట్లరూ, స్టాలినూ, కెమాల్ తిల్లుల్లాగే చంగ్‌గారితల్లి కూడా అసామాన్యవ్యక్తి. ఈయన తండ్రి ఈయనశైశవంలోనే మరణించాడు. ఈయన తండ్రి తృతీయభార్య కీయన ప్రథమసంతానము. ఈయన చదువుకోసం కుటుంబం చాలా అగచాట్లు పడ్డది. ఈయన 1907 లో జడకత్తరించుకొని ఆధునికత్వంప్రకటించాడు.

విప్లవవాది

ఈయన 19-వ ఏట పెకింగ్‌దగ్గర ఉన్న మిలిటరీపాఠశాలలో సైనికశిక్షణ పొంది ఆ పిమ్మట జపానువెళ్లి అక్కడ మిలిటరీ స్టాఫ్ కాలేజీలో ప్రవేశించాడు. ఈయన చాలా కాలం జపానుసైన్యంలో ఉద్యోగం చేశాడు. కూడాను. జపానులోనే ఈయనకు 1909లో డాక్టరు సెన్ యెట్ సెన్‌తో పరిచయం అయింది. అప్పటి కాయనకు 22ఏళ్లు ఈ పరిచయంవల్ల చంగ్‌గారికి దేశాభిమానము కలిగింది. వెంటనే ఆయన ఒక దేశాభిమాన రహస్య సంఘంలో సభ్యత్వం సంపాయించాడు. ఇదే ఈనాడు చైనాలోఉన్న ఏకరాజకీయపార్టీ. 1911లో పెకింగులోని మంచూపరిపాలన పడగొట్టబడి ప్రజాప్రభుత్వము ఏర్పాడగానే విప్లవకారులలో చేరటానికి ప్రయాణమవుతూ టోక్యో ద్వారా తనకత్రోవన్తులూ జపానుసేనకుతప్పింపపడు

విప్లవ సందర్భంలో చైనాలో పాగిన అంతఃకలహాలలో చంగ్ 1911 లగాయతు 1916 వరకూ పాల్గొన్నాడు. సైనికోద్యోగిగా పైకివస్తున్న చంగ్ 1917 లో ఆకస్మాత్తుగా సైన్యాన్ని విసర్జించి వ్యాపారంలో ప్రవేశించాడు. ఇది దూరదృష్టితో కూడినపని ఎందుకంటే రాజకీయవేత్తకు డబ్బుండాలి ఆయన వ్యాపారప్రపంచంలో వరుసగా ఒకరి తరువాత మరొకరుగా ఇద్దరు ధనికుల ఆకర్షించి, డబ్బు సంపాదించి, తిరిగి 1921లో విప్లవవాదిగా రాజకీయాలలో ప్రవేశించాడు. ఒక తరణాలో ఈయన ఒక యుద్ధనౌమీద 56 రోజులపాటు డా॥ సన్యాట్సెన్‌తో సంప్రదింపులు జరిపాడు 1923 లో ఈయన సన్యాట్సెన్‌చేత మాస్కో పంపబడి సైనికరాయబారి హోదాలో ఆరునెలల కాలం ఉన్నాడు. రష్యాకు చైనావిప్లవంతో సంబంధం కలిగిన మొదటిరోజులది. "విప్లవానికి నిలకడా చురుకుదనమూ ఉండాలి" అని ట్రాట్‌స్కీ చంగ్‌గారికి సలహా ఇచ్చాడట. 1924 లో చైనాకు తిరిగివచ్చి చంగ్‌గారు కాంటన్ మిలిటరీ కాలేజికి ప్రధాని అయినాడు. 1925 లో సన్యాట్సెన్‌గారి ఆధిపత్యంలోఉన్న రాజకీయపార్టీకి చెందిన సంఘంలో సభ్యుడై, డాక్టరుగారి అనంతరం ఆయనస్థానే ఆపార్టీకి నాయకుడైనాడు.

రాజకీయ నాయకత్వం

1926 చంగ్‌గారు చైనాను ఏకం చెయ్యటానికి చేసిన ఉద్యమం అద్వితీయమైంది. ఆరోజుల్లో చైనా జాతీయపార్టీవారికి దేశమంతటా పలుకుబడిలేదు. ఆయన తనసైన్యాన్ని నడిపించి వరుసగా, 1926 అక్టోబరులో వుచాంనగ, 1927 ఫిబ్రవరిలో హాంచౌనూ మార్చిలో నంఘెనాన్కింగులనూ, 1928 జులైలో పెకింగునూ జయించాడు. అదివరకు ఒకఖండంగాఉన్న చైనాను ఒకదేశం చెయ్యవలిగాడు.

1927 నుంచి 1937 వరకూ చంగ్‌గారు చైనాకొరకు చాలా పాటుపడ్డాడు. ఆయన విమానంమీద దాడాపు చైనా యావత్తూ నుట్టివచ్చాడు. అంతకుపూర్వపు పాలకులెవరూ చెయ్యలేక పోయినపని ఒకటి చేశాడు-22 రాష్ట్రాలచేత పన్నులు చెల్లించునన్నాడు. ఆర్థిక విషయాలు చక్కబెట్టటానికి విదేశీయులను పిలిపించాడు నానాంకు ముఖ్యపట్టణంగా చేసి దాని నిర్మాణానికి పూనుకోవాడు. క్షామ నివారణోద్యమాలకు సహకారం చేశాడు, రోడ్లు నిర్మించాడు. నల్లమందు అమ్మకం నిరోధించటానికి ప్రయత్నాలు సాగించాడు. భార్యా సహకారంతో "నూతన జీవితోద్యమం" పారంభించాడు. ఇది ఆచార వ్యవహారాలకు చెందిన ఉద్యమం. చంగ్‌గారు చైనాకు మొదటి జాతీయ సైన్యాన్ని శిక్షించాడు (అటువంటిసేన అంతకు పూర్వం లేదు.) సైనికవృత్తికి గౌరవం ఆపాదింపజేశాడు. అన్నిటికన్నా అధికంగా చైనా దేశానికి చంగ్‌గారు జాతీయతాభిమానమూ, రాజకీయదృష్టీ కల్పించాడు.

కుటుంబ విషయాలు

ఈయనకు 15 వ ఏట వివాహం అయింది. ఆ భార్యకు ఈయన 1921 లో విడాకులిచ్చాడు. ఆరిడ పాతకాలపు మనిషి అవినీతి చంగ్‌గారు ఈనాటికీ భరణం ఇస్తున్నాడు. అనిడకొక కుమారుడు కలిగాడు. అతని కిప్పుడు 33 సంవత్సరాలుండవచ్చును.

తన మొదటి భార్యకు విడాకు లిచ్చిన తరువాత చంగ్‌గారు కాన్టను పట్టణములో మీలింగ్ సూంగ్ అనే కన్యను కలుసుకుని ఆమెను పెళ్లిగా ప్రేమించాడు. కాని ఆమె ఒప్పుకోలేదు. చంగ్ నిరుత్సాహపడలేదు. ఆయన ఆమెను సంపాదించటానికి యుద్ధాలూ, విప్లవమూ సహితం ఆపిపెట్టాడు. ఆఖరుకు 1927 డిసెంబరు 1 న చంగ్‌గారి కోరిక నెరవేరింది ఆపెళ్లికంటే చంగ్‌గారు 10 నేల పరివారాలు ఖర్చు చేశాడట ఆయనకు భార్యమీద ప్రేమ అప్పటికీ ఇప్పటికీ ఒకలాగే ఉంది. కాని వారికి పిల్లలులేరు. తన మొదటి భార్యకల్లకన్న కొడుకు గాక చంగ్‌గారు మరో కొడుకును పెంచుకున్నాడు చంగ్‌గారి పెద్ద కొడుకు పచ్చి కమ్యూనిస్టు. తండ్రి కొడుకులకు 1927-37 మధ్య కొంత అభిప్రాయ భేదాలు కలిగినవి గాని అవి పిమ్మట సమసిపోయినై.

చంగ్-రి సెంజీవితం 1000 పైనాడాలరు. (2250 రూపాయలు) ఈయన చాలాధనం సంపాదించినప్పటికీ ఈయనఆస్తి ఆపెద్దది కాదు. కాని ఈయనభార్య చాలా భాగ్యవంతురాలు. భార్యాభర్త లిద్దరూ చాలా గొప్పదాబ్బే ఖర్చుచేస్తారు. విలాసపురుషులు కారు.

ఇతర రాజ్యాలవారు దెబ్బతగిలిన సైనికులకు లంచాలాశిస్తే చంగ్ డబ్బివ్వలేదు. ప్రాణభిక్షనిచ్చాడు. సిపాయీఅయితే గాయానికి రెండు డాలర్లు, ఉద్యోగిఅయితే గాయానికి 30 నుండలు 50 డాలర్లు. ఈపద్ధతి చాలా కృత్రిమంగా పనిచేసింది

1931 అక్టోబరు 23 న చంగ్‌గారు క్రైస్తవమతం పుచ్చుకున్నాడు. ఆయన భార్య మొదటినుండి క్రైస్తవమతస్థురాలే చంగ్ క్రైస్తవుడుకాకపోవటం ఆయన వివాహానికి కలిగిన అంతరాయాల్లో ఒకటి. అయితే మొండివాడు గనక చంగ్ పెళ్లికోసరం మతం మార్చుకోవటానికి అంగీకరించక, "నేనటువంటిపనిచేస్తే నాభార్య నన్ను గౌరవించలేదు!" అని భార్య గౌరవం సంపాదించాడు చంగ్‌గారు దీక్షగల క్రైస్తవుడయినప్పటికీ పితృదేవతార్చన మానలేదు

ప్రతి సోమవారంనాడూ చంగ్‌గారు తనకింద రాజకీయ సైనికాధికారు లందరికీ సన్యాట్సెన్ గారి ప్రవచనాలు చదివి వినిపించి ఆపై ఒకటి రెండు గంటలపాటు ఉపన్యసిస్తాడు ఆ ఉపన్యాసంలో రకరకాల హెచ్చరికలూ మిళ్ళూ చేస్తాడు.

షేక్‌గాంధీల సమావేశం జరుగదు

ఢిల్లీనుండి చైనాకు సరాసరి షేక్‌గారు వెళ్లేదరు

అజదు నెహ్రూలు షేకుగారితో సంప్రదించుట

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

ఇదివర కనుకున్న ప్రకారం మార్షలు షేకుగారు అలహాబాదు బొంబాయి మొదలైన స్థలములకు పటికికూడా వెళ్లరని తోస్తుంది. గాంధిమహాత్ముడున్నూ, మార్షలు షేకుగారున్నూ కలుసుకోడానికికూడా వీలుండక పోవచ్చును. ఢిల్లీలో పని పూర్తి కాగానే ఢిల్లీనుంచే వీరు చీనాకు వెళతారని తెలిసింది.

రాష్ట్రపతి షేకుగారితో మాట్లాడుట

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

నేడు సాయంకాలం మౌలానా అబుల్ కలాం ఆజదు, పండిత జవహర్‌లాలు నెహ్రూగార్లు మార్షలు షేకుగారి బసలో వారితో రెండుగంటలసేపు మాట్లాడారు. ఆటుతరువాత వీరిద్దరు పాతఢిల్లీ వెళ్లారు. అక్కడ బహిరంగసభలో జవహర్‌లాలుగారు వుపన్యసించారు.

నేడు రాత్రి మౌలానా ఆజదుగారు లాహోరు వెళ్లారు., వారితోపాటు సింధు ప్రధానమంత్రి కూడా లాహోరు వెళ్లాడు.

మహాత్ముడు అలహాబాదు వెళ్లడు

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

భారత కాంగ్రెసుకు ప్రెజిడెంటున్నూ, భారత కాంగ్రెసు సంఘ సభ్యుడున్నూ అయిన నేబు జమునాలాలు బజాజ్‌గారు చనిపోయినందున ఆనుకొన్న ప్రకారం మార్షల్ షేకుగారితో మాట్లాడుటకు గాంధిమహాత్ముడు అలహాబాదు వెళ్ళవలె వార్ధాలోంచి వార్త వచ్చింది.

జిన్నా - సావర్కరుగార్లకింకా ఆహ్వానములు రాలేదు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

మార్షలుషేకుగారివద్ద నుంచి జిన్నా, సావర్కరుగార్లకింకా ఆహ్వానాలు రాలేదని తెలిసింది.

మార్షలు షేకుగారిని నేడు చాలామంది సందర్శించుట

ఢిల్లీ, ఫిబ్రవరి 12:—

నేడు ఉదయమున భారతప్రభుత్వ సంఘ సభ్యులైన సర్ ఆర్. అక్రోయ్డ్, సర్ ఫిరోజ్ ఖానూనూన్, సర్ హోమీ మోడీ, డాక్టరు రాఘవేంద్రరావు, ఎస్. ఆర్. సంకార్ గార్లున్నూ, నేపాలు రాజ్యాధిపతి రాణా జనరలు మంషేరుజంగు బహదరుగారున్నూ మార్షలు షేకుగారి భవనమునకు వచ్చారు. నేడు సాయంకాలము యిక్కడ భారత మహిళాసంఘంవారు మార్షలు షేకు పతిగారికి ఆతిథ్యమునిస్తారు. (అ. ప్రె)

నరేంద్రులతరఫున స్వాగతము

ఆజబురోడు, ఫిబ్రవరి 11:—

నరేంద్రుల తరఫున చాంగుకైషేకు దంపతులకు ధాన్సలరు జామ్‌సాహెబుగారు హృదయపూర్వకస్వాగతం అందజేస్తూ దౌర్జన్యపరులను ప్రతిఘటించటానికి చీనాదేశస్థులకు వారినాయకత్వ మే విధంగా ఉత్సాహం కలిగిస్తున్నదో భారతదేశానికి వారిరాక భారతీయులకుకూడ ఉత్సాహకరులుగా చేయగలదని తెలిపిరి.

స్వాగత సందేశాలు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి నగరము బొంబాయిరాష్ట్ర కాంగ్రెసుతరఫున అధ్యక్షుడు శ్రీ భుల్లాభాయి దేశాయిగారు చాంగ్ కైషేకు దంపతులు భారతదేశానికి వచ్చినందుకు స్వాగతసందేశాలు పుతూ వారిని బొంబాయికి ఆహ్వానించారు.

కరాచి మేయరు స్వాగతం

కరాచి, ఫిబ్రవరి 11:—

కరాచి మేయరు యం. హెచ్ గజ్దార్‌గారు కరాచిపౌరుల తరఫున చాంగ్ కైషేకు దంపతులకు హృదయపూర్వక స్వాగతమును రెలుపుతూ కరాచీకి ఆహ్వానించారు.

ఢిల్లీలో పౌరసన్మానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

చాంగ్ కైషేకు దంపతులకు పౌరసన్మాన మొసగేందుకు ఢిల్లీ పురపాలక సంఘం నేడు సాయంకాలం నిశ్చయించెను.

శ్రీ సేఠ్ జమనలాలు బజాజ్‌గారి మరణమునకై విచారం రెలుపుతూ అందరు నిలుచుకొని సానుభూతితీర్మానం గావించిరి.

బెనారెసుకు ఆహ్వానము

బెనారెసు, ఫిబ్రవరి 11:—

బెనారెసు కాంగ్రెసు కమిటీ చైనా సేనానికిఆతని సతికిమనఃపూర్వక స్వాగతం తెలిపి బెనారెసుకు వారిని ఆహ్వానించెను

చైనాదినోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

చాంగ్ కైషేక్ దంపతులు ఆగమన గౌరవార్థం ఫిబ్ర 15 వ తేదీన చీనాదినోత్సవం జరపటానికి అఖిలభారత విద్యార్థుల సంఘం నిశ్చయించెను. చీనా సేనానికి వారిపతికి అఖిలభారత విద్యార్థుల ఘెరవేమను తరఫున స్వాగతం అందచేయబడెను. (అ. ప్రె)

పసిఫిక్ మిత్రమండలి నౌకాధిపతి

—(౧)—

అనారోగ్యంవల్ల అడ్మిరల్ హార్టు రాజీనామా

తాత్కాలిక నాయకుడుగా హెల్ ఫ్రిచ్ నియామకము

లండను, ఫిబ్రవరి 11:—

ఏబిడిఏ ప్రాంతమున సమష్టి నౌకాబల నాయకుడైన అడ్మిరలు హార్టు అనారోగ్యంవల్ల తనను ఆపని నుండి వదలిపెట్టవలసిన దని కోరెను. తాత్కాలిక నాయకుడుగా వైసు అడ్మిరల్ హెల్ ఫ్రిచ్ నియోగింపబడెను.-అని సాధికారంగా తెలుపబడెను.

సామ్రాజ్యయుద్ధం మంత్రివర్గము

భారతదేశమునకు ప్రాతినిధ్యమొసగుట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

సంగ్రామ నిర్వహణార్థం ఏర్పరుపబడిన పసిఫిక్ యుద్ధసంఘమందును, సామ్రాజ్య యుద్ధమంత్రివర్గమునందును, ఇతర అధినివేశములతోబాటు భారతదేశము కు గూడ ప్రాతినిధ్యమొసంగవలెననియే బ్రిటిషు ప్రభుత్వమువా రుద్దేశించిరి. ఇష్టమగచో, ఈ రెండుసంఘములకును ప్రతినిధులనునియమింపవలసినవని బ్రిటిషు ప్రభుత్వమువారు భారత ప్రభుత్వమువారిని కోరియుండిరి.

కడపటి వార్తలు

సింగపూరు నేవలకు జపాను తుదిసందేశం

టోకియో, ఫిబ్రవరి 12:—

లెఫ్టినెంటు జనరలు యమషీటాగారు నేడుదియం 10 గంటలకు బ్రిటిషు నేవలకు మరొక అంత్యసందేశమును లౌంగిపోవలసినదిగ కోరుచు, పంపెను. అని డొమైఏజన్సీ వార్త తెల్పుచున్నది. బ్రిటిషువారు దానిని నిశ్శబ్దంచేసి యుద్ధం చేస్తునేయున్నాడు.

సింగపూరు నౌకాశ్రయమును బ్రిటిషువారు ధ్వంసముచేసిరి

దీనినిర్మాణమునకు పట్టినఖర్చు 90 కోట్ల రూ॥లు

సింగపూరు నగరమును ప్రవేశించినట్లు జపాను ప్రకటన

బ్రిటిషుపక్షసేన అద్భుతముగా పోరెను

సింగపూరు, ఫిబ్రవరి 11:—

సుమారు 90 కోట్ల రూపాయలు పెట్టి కట్టిన సింగపూరు నౌకాశ్రయము శత్రుహస్తము గాకుండ బ్రిటిషువారు ధ్వంసముచేసిరి. సింగపూరు పడిపోవుట తప్పదనితోచినచో, వీలైనంతవరకు బ్రిటిషుపక్షసేనను ఆయుధసామగ్రితో సహా అచ్చటినుండి బయటకు తీసికొనిపోవుటకు డచ్ బ్రిటిషువారలు సిద్ధముగా నున్నవి.

'ఆస్నాలిస్టు' వ్యాఖ్యానము:—

"సింగపూరు దీవియొక్క తూర్పుభాగములోనున్న సింగపూరు నగరము యొక్క పడమటి సరిహద్దులో నేడుదయం తమసేన ప్రవేశించినట్లు జపాను సైనికాధికారవర్గము చేసిన ప్రకటన తెలుపుచున్నది. కాని లండనులోని ప్రభుత్వాధికారులీవార్తను ధ్రువపరచుటలేదు. నగరమునకు ఇంకను దూరమున యుద్ధము జరుగుచున్నట్లు వారికి నేడు ఉదయము సమాచారము తెలిసెను. జపాను ప్రకటనలు చాలావరకు అసత్యములు గనుక ఇప్పటి ప్రకటనయు అసత్యమై యుండవచ్చును. కాని స్త్రీలు, పిల్లలు సింగపూరునుండి ఖాళీచేయు చుండుట, మందుగుండు సామగ్రినిలువలు శత్రువుకు చిక్కకుండ బ్రిటిషువారు నాశనముచేయుట, ఈసంరంభము గమనించిన, సింగపూరు ఎక్కువకాలము నిలువబడజాలదని చెప్పవచ్చును.

మలయాలో దండయాత్ర ప్రారంభించి కష్టపడినప్పటినుండియు జపానుకు విమానబలాధిక్యత యుండెను. సింగపూరుకు క్రొత్తగా చేరిన బ్రిటిషుపక్షసేన చాలా స్వల్పము.

సింగపూరును కోల్పోవుట బ్రిటిషువారి ప్రతిష్ఠకు చాలా గొప్పదెబ్బ అని ఒప్పుకొనక తప్పదు.

నౌకాశ్రయనిర్మాణ వ్యయం

సింగపూరు నౌకాశ్రయమును తత్క్షణ కవసరమగు కోటలను నిర్మించుటకు సుమారు 90 కోట్ల రూపాయలుపట్టెను. దూరప్రాచ్యములో బ్రిటిషుబలమునకు కేంద్రము గానుండుటకుగాను సింగపూరులో ఇంత గొప్ప నౌకాశ్రయమును నిర్మించి ఇంత బందోబస్తుచేసిరి.

ప్రిన్సాఫ్ వేల్స్, రిపల్స్ అను గొప్ప బ్రిటిషు యుద్ధనావలు మలయా యుద్ధప్రారంభమునకే మునుకపెట్టుటవల్లను మలయాదక్షిణఅగ్రమున దోహోరు బహ్రూనుండి సింగపూరు ఉత్తరకోస్తాలో నౌకలను మరమ్మతు చేయుస్థానములపై జపానువారు ఫిరంగులు ప్రేల్చగలుగుటవల్లను సింగపూరు నౌకాశ్రయము బ్రిటిషువారికి నిరుపయోగమైనది.

నష్టము త్వరలో తీరదు

సింగపూరు పడిపోవుటవల్ల బ్రిటిషువారికి కలుగునష్టము త్వరలో తీరునదికాదు.

డచ్ ఈస్టిండీసున కపాయం

ఇప్పటి నుండి డచ్ ఈస్టిండీసుపై ఉగ్రముగా దండయాత్ర జరుపుటకు జపానువారికి వీలుండును."

సింగపూరు రేడియో వృత్తాంతము

సింగపూరు రేడియోద్వారా తెలిసినసమాచారము:—

"నేడుదయం యుద్ధము తీవ్రముగా నుండెను. సింగపూరు నగరమువద్దకు త్రోసుకొని వచ్చు జపాను ప్రయత్నమును బ్రిటిషుపక్షసేన తీవ్రముగా నిరోధించుచున్నది. బ్రిటిషుపక్షసేన ఏస్థలములలో నిలువబడియున్నదో తెలియుటలేదుగాని తమకు చాలా శ్రమకలుగుచున్నదని జపానువారే ఒప్పుకొనుచున్నారు. చాలాకష్టముమీద వారు ముందుకు పోవుచున్నట్లు జపానురేడియో తెలిపెను. 8 జపాను సైనికడివిజనులు పోరుచున్నవి. నేడుదయం జపానువిమానములు రైల్వే స్టేషనుమీదను, రేవుప్రదేశముమీదను బాంబులు వేసెను. బ్రిటిషువిమాన విధ్వంసక ఫిరంగులు చాలా తీవ్రముగా పనిచేసెను"

పరిస్థితి చాలా విషమముగా నున్నది. కొద్దిరోజులలో ఏదోఒకసంగతి తేలగలదు. సింగపూరు పడిపోవుట తప్పదని తేలియగానే వీలైనంత బ్రిటిషుపక్షసేనను, ఆయుధసామగ్రితో సహా ఇతరరేవుట్లకు చేరవేయుటకు డచ్‌నావలు బ్రిటిషునావలు యుద్ధనావల సహాయముతో సిద్ధముగా నున్నవి. ప్రస్తుతము స్త్రీలను పిల్లలను జేరవేయుచున్నవి. వీటిని ముంచుటకు జపాను విమానములు జలాంతర్గాములు సిద్ధముగా నున్నను, ఇవి ఏమాత్రమును భయపడుటలేదు.

సింగపూరు నౌకాశ్రయము ఉపయోగపడినది 7 రోజులే

గొప్పయెత్తు ఖర్చుపెట్టి నిర్మించిన సింగపూరు నౌకాశ్రయము, జపానుతో జరుగుచున్న యుద్ధములో బ్రిటిషువారి కుపయోగపడినది 7 రోజులుమాత్రమే. ఆనౌకాశ్రయమునుండి పనిచేయుటకు యుద్ధప్రారంభ సమయమున పంపబడిన బ్రహ్మోండమగు బ్రిటిషు యుద్ధనావలను ప్రిన్సాఫ్ వేల్స్, రిపల్స్‌లను 8 వ రోజుననే జపానువారు ముంచివేసిరి.

నీటిసస్లయి అపాయము

టింగా విమానాశ్రయము వద్దను, క్రాంజీలోను స్థిరపడినట్లు జపానువారు ప్రకటించిరి. సింగపూరు దీవిలో ప్రజలకు సప్లయిచేయు మంచినీటిరిని నిలువచేసి యుంచినచోటికి ఈ స్థలములు చాలా సమీపము. మంచినీటికి ఇతరవసతులు లేకపోలేదు. కాని అవి ఎక్కువకాలము ఉపయోగపడజాలవు.

ప్రజల ధైర్యము

ఇన్ని కష్టములకు లోనగుచున్నను పౌరజనము ధైర్యము కోల్పోక సైన్యమున కన్ని విధముల సహాయపడుచున్నది.

సింగపూరుతో రేడియోసంబంధం

లండను, ఫిబ్రవరి 11:—

నిన్న మూడుగంటల తర్వాత సింగపూరు రేడియో లండనులో వినబడలేదు. ఇందుకు కారణము వాతావరణ పరిస్థితులే. సింగపూరు రేడియో తెలిపిన వార్తలను డచ్ ఈస్టిండీసు రేడియో కేంద్రము విని, డచ్ ఈస్టిండీసు రేడియో ఆ వార్తలను ఏకతువు పెట్టగా లండనులో వినపడెను. సింగపూరు రేడియో డచ్ ఈస్టిండీసులో గూడ ఇప్పుడు స్పష్టముగా వినిపించుటలేదు.

సింగపూరు దీవియంతయు పొగలతో నిండియున్నదని ఒకవార్త వచ్చినది.

బ్రిటిషు ప్రకటన

సింగపూరు, ఫిబ్రవరి 11:—

బ్రిటిషు ప్రకటనలో ఇట్లు కలదు:—

"సింగపూరుదీవి పడమటి భాగమునుండి శత్రువు సింగపూరు నగరము వంకకు ముందుకు వచ్చుటకు నిన్నరాత్రి చాలా గొప్పప్రయత్నము చేసెను. ఆ ప్రయత్నము నేడుదయమునుండి కూడ కొనసాగుచున్నది.

శత్రువుటాంకులను ఉపయోగించుట

శీఘ్రముగా పురోగమనము సాగించుటకై శత్రువు టాంకులను, విమానములను విశేష సంఖ్యగా ఉపయోగించుచున్నాడు. మా సేన కొంచెము వెనుకతగ్గక తప్పనిదిగాదు.

జపానువారి ప్రచారము

నేడుదయం 7-30 కు జపానువారు విమానమునుండి బ్రిటిషుపక్ష సర్వసేనానికి చేరునట్లుగా ఒక లేఖను పడవేసిరి. పోరాటము లేకుండ లొంగిపోవలసిన దని దానిలో వ్రాసియున్నది. ఈ లేఖకు బ్రిటిషువారు జవాబు చెప్పలేదు.

సింగపూరు దీవియొక్క ఉత్తరభాగములోను వాయవ్యభాగములోను పోరు బలముగా నున్నదిగాని తూర్పు భాగములో చాలా తక్కువ.

వార్తలు వెంటనే తెలియనికారణం

వాతావరణస్థితి బాగుండక సింగపూరు రేడియో వినిపించకపోవుటవల్ల ఎప్పటివార్త లప్పుడు తెలియుటలేదు.

బ్రిటిషుపక్షసేనల అద్భుతశౌర్యము

కాన్బరా, ఫిబ్రవరి 11:—

ఆస్ట్రేలియను సేనలు ఇతరసేనలతోకలసి పట్టుదలతో శత్రువు నెదిరించుచున్నట్లు అచ్చటి ఆస్ట్రేలియను సర్వసేనాని యగు గార్డన్ బెన్నెట్‌గారు పంపిన వార్తవల్ల తెలియుచున్నది.

సింగపూరు దీవిలో ఎంతమంది ఆస్ట్రేలియనుసైనికులు మరణించిరో ఇంకను లెక్కలు తెలియలేదు.

"సుంగెయిక్రాంజీ - సుంగెయిజురాంగుల మధ్యను, సుంగెయిక్రాంజీ-సుంగెయిముండా యీలమధ్యను బ్రిటిషుపక్షసేనలు తీవ్రముగా ఎదిరించి పోరు సలిపెను. కొంత ఫలితము కలిగెనుగాని మొత్తంమీద స్థితిగతులు ఆశాజనకముగాలేవు." అని లండనులోని ప్రభుత్వాధికారు లెరిగించిరి.

జోహోరుబహ్రూ-సింగపూరు మధ్యనను జపానువారు మరమ్మతుచేసినట్లు లండనుకు ఇంకను వార్తలు రాలేదు. జపానువారు మరమ్మతుచేయుటకు ప్రయత్నము చేసియుండవచ్చును. కాని అది ఫలించియుండదు.

సింగపూరులో ఎంత జపానుసేన యున్నదో నిశ్చయముగా చెప్పుటకు వలనుపడదు.

క్వాంటుంగు రంగము

శత్రువు తరుమబడుచుండుట

ఇతర రంగములలో తీవ్రమైన పోరాటము

బొంబాయి, ఫిబ్రవరి 11:—

చంకింగు అధికారవార్తా సంఘము ప్రకటించిన నేటి యుద్ధవార్తా ప్రకటనను చంకింగు రేడియో ఇట్లు తెలిపినది:—

దక్షిణ క్వాంటుంగు రంగమున వైచా, బోల్లోను తిరిగి పట్టుకొన్న తర్వాత్తి చైనాసేనలు శత్రువును కాంటన్ - కౌలూన్ రైలు మార్గాన నున్న షెక్లును చైపునకు విడవకుండా తరుముచున్నవి తూర్పునది రెండు తీరములందును జపానీయులు సైనికులు లేకుండ జేయబడిరి.

మధ్యచైనాలో, ఉత్తర ఆన్హాంగమున మెంచెంగు ప్రాంతమున శత్రునిశ్శేష మొనర్చుకార్యములను చైనీయులు సాంచుచున్నారు. గత శనివారం ఉదయం మెంచెంగు సమీపమున శత్రుకాల్బలము, శతఘ్నీదళము కలిసి జరిపినపోటు తిరగగొట్టబడెను. దీనంతా జరిగినయుద్ధంలో శత్రువుకు 300 జననష్టం కలిగించబడెను. ఒక జపానీయ నాయకుడు యుద్ధంలో హతుడయ్యెను. మెంచెంగుకు ఆగ్నేయమున హ్వాయువానా దగ్గర చైనీయులకు వారిస్థానములనుండి తొలగించుటకు శత్రువుచేసిన యత్నము ఈ వారాంతంలో భగ్నమొనర్పబడెను.

తూర్పుహూనాను రంగమున, హ్వాయాను ఆగ్నేయమున చైనీయ స్థానములపై శత్రు దాడి గత శనివారం మధ్యాహ్నం తిరగగొట్టబడెను.

ఉత్తర హూపేరంగమున, సోమవారం ఉదయం జపానీయ దుర్గమైన సూసియాన్‌పై చైనీయ శతఘ్నులు బాగా ప్రయోగించబడినవి. ఆపట్టణ ఉత్తరపరిసరములందున్న అనేకశత్రుబారకాసులు తగలబెట్టబడినవి శత్రువుకు అమితనష్టం కలిగినది.

వాయవ్యచైనాలో, మధ్య స్వీయాన్ రంగమున పావుటో ప్రాంతమున యుద్ధ ఇంకా జరుగుచున్నది. పావుటో పడమట ఒక పట్టణంలోనికి గత గురువారంసాయంత్రం ఒక చైనీయసైనికదళ ప్రవేశించి శత్రువుతో మూడుఘంటల సేపు వగ్గరగా యుద్ధం చేసినది. జపానీయులకు 100కిపైగా జననష్టముకలిగింది. పావుటోనుండి దక్షిణముగా నడుచుచుండిన శత్రు అశ్విదళము శుక్రవారం ఉదయం వెయ్యిటికి హెచ్చింపబడినది. అప్పుడే ఒకపెద్దకాల్బలసేన 300 లారీలు, 8 భారీఫిరంగులతో యుందుకు సాగి చైనీయస్థానములపై దాడి జరిపినది. చైనీయసేనలు అబలముగ సర్వత్ర ఎదిరించెను.

ప్యారిసులో బాంబు ప్రేలుడు

జర్మను అభిమాన సంస్థవై విధ్వంసకుల చర్య

బర్లిన్, ఫిబ్రవరి 11:—

ప్యారిసులో సాంఘిక విప్లవోద్యమానికి చెందిన మూడు కేంద్రాలలో నిన్నరాత్రి బాంబులు పడినట్లు జర్మను అధికార వార్తాసంఘం తెలుపుచున్నది. జర్మనీతో అభిమానంగా ప్యారిసులో వ్యవహరిస్తున్న పలచిన్నసంస్థలలో యిదొకటి.

బాంబు తునకలుతగిలి వీధిని పోయేవారొకందరు గాయపడిరి. భవనానికి కూడా నష్టం కలిగెనని జర్మను వార్తాసంఘం తెలుపుచున్నది.

మరొకమారు ప్రేలుడు

విషీ, ఫిబ్రవరి 11:—

బుధవారం వేకువను ప్యారిసులో రూచోటీయందు సాంఘిక విప్లవోద్యమ కార్యాలయంలో మరొకమారు ప్రేలుడు సంభవించెను. ఆ సమయమున ఎవరూ ఆ భవనంలో నుండలేదు. కాని దారిని పోయే ఒకవ్యక్తి కొద్దిగా గాయపడెను. బాంబు తునకలు అచ్చట కనపడని కారణమున మందుగుండు వాడియందురని ఎంచబడుచున్నట్లు విషివార్తాసంఘం తెలుపుచున్నది పారిసులో జర్మను సైనికాధికారులు బుధవారంనాడు ముగ్గురు ప్రేంచివారికి మరణదండనవిధించి చుపాకితోకాల్చి చంపినట్లు తెలుపబడుచున్నది. వారిలో నొకడు రహస్య సమాచారాలు బయటపెట్టెననియు మరియిద్దరు డీగాలుసేనానిపక్షంతో కుట్టచర్యలుచేసిరనియు నేరమారోపింపబడెను.

ఇంగ్లాండుపై శత్రువిమానం

లండన్, ఫిబ్రవరి 11:—

నేడు మస్సీసైడు ప్రాంతమున నొక జర్మను విమానం ఎగురుచుండుట చూచిన తోడనే విమాన శతఘ్నులు ప్రేల్చబడెను.

శ్వేత రష్యావైపు విజృంభణ

సోవియటుదళము యుఖపట్టణం చేరినది

ఖార్కావు రంగమున జర్మను బదులు దాడులు

లెనిన్‌గ్రాడు దక్షిణమున సోవియటు పోటు

మాస్కో, ఫిబ్రవరి 12:—

శ్వేతరష్యావైపు విజృంభించుచూ, క్లారియనావు నాయకత్వమున ఒక సోవియటు దళము "యుఖ్" పట్టణం మధ్యకు చొచ్చుకొని వెళ్లినది, ఆని ప్రథమశ్రేణియందు తంతివచ్చినది. సోవియటు సైనికులు మూడు పెద్ద జర్మను బ్లాకు ఇండ్లను, నాశనంచేసి, 200 మంది శత్రుసైనికులుండిన బారకాసులను ప్రేల్చివేసిరి. అంతేగాని జర్మను లందరు శిథిలములక్రింది పూడిపోయిరి.

మధ్యరంగమున జర్మనుశ్రేణులవెనక 10 మైళ్లదూరమున ముఖ్యస్థలమైన మస్లాకిని ఒక సోవియటు స్కీదళముఆక్రమించిన దని రెడ్‌స్టార్ పత్రికకు తంతివచ్చినది.

ఖార్కావు రంగము

మాస్కో, ఫిబ్రవరి 11:—

"వసంతకాలంవరకు తమ స్థానములను నిలబెట్టుకొనుటకుజర్మనులు తమకుసాధ్యమైనంతా చేస్తున్నారు," అని ఖార్కావు రంగమునుండి వార్త వచ్చినది. "శత్రువు ఫిరంగా ప్రతిఘటించుచున్నను, సోవియటు సేనలు దానిని గెలిచి, అతని రక్షిత స్థానములను నాశనంచే, ముందుకు సాగుచూ నాటికి ఎక్కువ పట్టణములను పల్లెలను జర్మనులనుండి విడిపించుచున్నవి గత 24 గంటలలో ఈ రంగమున కొత్త విజయములు చేకూరినవి"

లెనిన్‌గ్రాడు రంగము

కెయిరో, ఫిబ్రవరి 11:—

లెనిన్‌గ్రాడు దక్షిణరంగమున యుద్ధము ప్రజ్జ్వలంగా రేగినట్లు నేటి ఆక్సిసువార్తలు సూచించుచున్నవి. రష్యాలో రెండవపట్టణమైన లెనిన్‌గ్రాడుపై జర్మను పిడికిలిని పడగొట్టుటకుగాను రష్యనులు జర్మనుల దక్షిణరాకపోకలపైగట్టిదెబ్బతీయుచున్నట్లున్నది. ఇల్మెను సరస్సు వాయవ్యమున ఘోరయుద్ధం జరుగుచున్నట్లు ఫిన్నిషురేడియో తెలిసినది.

వివరములు తెలుపుటలేదు

మాస్కో, ఫిబ్రవరి 11:—

రష్యనులు అనేకప్రాంతములలో స్థానికవిజయములను పొందినారుకానిసరిగావివరములను తెలుపుటలేదు. ఇప్పుడు ఎర్రసేన లెనిన్‌గ్రాడు ప్రాంతమున పెద్ద యెత్తున యుద్ధచర్యలు సాగించుచున్నవి. ఒక్కనాటి పోరాటములో 1500 మంది శత్రు అధికారులు సైనికులు రూపుమాపబడి రనిఅంటున్నారు. 46 బ్లాకుఇండ్లను నాశనము చేసినారట జర్మను బదులుపోటును భగ్నమొనర్చుటలో రష్యనులు కాలహరణం చేయలేదని దీనిని బట్టి తెలియును.

దక్షిణమున టిమెషెంకోబలములు ముందుకు నెట్టుకొని పోవుచునేయున్నవి. యుద్ధము చిరకాలముగా ఎదురుచూచుచుండిన ఉగ్రస్థితికి వచ్చుచున్నదని జర్మనులే ఒప్పుకొన్నారు. జర్మనులు బదులుదాడులు జరుపుచున్నారు కాని వాటివల్ల వారికి అమితజననష్టం కలుగుచున్నది. ఈప్రాంతములో 800పైగా అధికారులు సైనికులుహతులయిరి. జర్మను 85-వ కాల్బల రెజిమెంటు యొక్క మొదటిపటాలనాయకుని రష్యనులు పట్టుకొనిరి.

క్రిమియాలో సెబాస్టపోలుకు దారిచేసుకొనుటకు పోరాడుచున్న సోవియటుదళములు ఒకముఖ్యమెట్టను పట్టుకొన్నట్లు రెడ్‌స్టార్ విలేఖరి తెలుపుచున్నాడు.

అధికారప్రకటనలు

సోవియటుప్రకటన ఒకటి యిట్లు తెలిపినది:— ఫిబ్రవరి 11న మా సేనలు పోటు యుద్ధములు సాగించుచూ, శత్రుబదులు దాడులను తిరుగగొట్టుచూ, మరికొంత ముందుకు సాగినవి. ఫిబ్రవరి 10న 12 జర్మను విమానములు నాశనమొనర్పబడెను. మా వి 8 విమానములు నష్టమైనవి. ఫిబ్రవరి 11 న మాస్కోసమీపమున రెండు జర్మనువిమానములు కూల్చబడినవి. ఫిబ్రవరి 9 న నాలుగు శత్రువిమానములను నాశనమొనర్చితిమి. ఫిబ్రవరి 10 మా సేనలు అనేక జనావాసములను ఆక్రమించినవి." ఫిబ్రవరి 10 రాత్రి అంతా యుద్ధం జరిగినట్లు ఒక ప్రకటన తెలిపినది.

జర్మను బదులుదాడులు

దక్షిణరంగమున జర్మనులు కొత్తసేనలు ఎక్కువగారాగా ఒకవరుస బదులుదాడులు జరిపిరి. కాని, వారికి అమితనష్టం కలిగించి, ఆ దాడులను మా సేనలు తిరుగగొట్టినవని సోవియటు మిట్టమధ్యాహ్న ప్రకటనకు అనుబంధము తెలిపినది. హతశత్రులను 850 మంది అధికారులను సైనికులను జర్మనులు యుద్ధక్షేత్రమున వదలిపెట్టిరి. పట్టుకొనబడిన 20 మంది జర్మను బైదీలలో 85 వ కాల్బల రెజిమెంటుయొక్క మొదటిపటాలపు నాయకు డొకడు.

లెనిన్‌గ్రాడు రంగమున రష్యనులు ముందుకు తోసుకొని పోవుచున్నారు. జర్మనులు ఒక్క నాటి యుద్ధములో 1500 మంది సైనికులను, మూడు టాంకులను, ఆరు పెద్ద ఫిరంగులను ఇతర సామగ్రిని గోల్పోయిరి.

మధ్యరంగమున మరి రెండు జనావాసములను, 6 పెద్ద ఫిరంగులను, విస్తారమైన ఇతర సామగ్రిని రష్యనులు పట్టుకొనిరి.

సోవియటు గోరీల్లాలు ఒక జర్మను రైలుబండి జెట్లుచుండగా రైలుపంతెనను ప్రేల్చివేయుటలో ఒక జర్మను సేనాని హతుడయ్యెను. అతనిపేరు తెలియలేదు.

రష్యనుల విశ్వాసము

రెండునెలలు జయప్రదంగా విజృంభణ చర్యలు సాగించినమీదట రష్యన్ సైన్యం ఇప్పుడు అమిత విశ్వాసంతో నున్నది. "వారిని మేము ఓడించగలమని మేము గ్రహించాము" అని యుద్ధరంగమునుండి తిరిగి వచ్చిన రష్యన్ సైన్యాధికారులు చెప్పిరి. జర్మన్ సైన్యము అజేయమనే కట్టుకథ భగ్నము కావడము యిప్పటికరకు జరిగిన యుద్ధఫలితమని యారస్లావిస్కీ వ్రాసెను. "హిట్లరు ఎన్ని నిలువనేలను దూకించినా రష్యన్ గృహిని చెదరగొట్టలేకున్నా"డని అతడు వ్రాసెను.

మాకాసారు వద్ద జపాను సేన దింపబడుట

జావా, సుమాత్రా దీవులవై జపాను గస్తీవిమానములు

బటేవియా, ఫిబ్రవరి 11:—

డచ్చి యీస్టు యిండీసులోని సెలిబీసు దీవిలో మాకాసారు సమీపంలో 1. చాంగ్ నీపా 2. జెనీపోంటో 3 చారంబోంగ్ అను యీ మూడుచోట్లకు జపానుసేనలు దిగినవి.

ఒక జపాన్ విమానం మర ఫిరంగులను కాల్చుటవల్ల 4గురు డచ్చివైనికులకు దెబ్బలు తగిలెను. జావాలోని చాలాభాగం ధ్వంసం చేయబడవలసినవన్నీ జపాన్‌వారికి అందకుండా ధ్వంసంచేయబడెను.

సుమాత్రా ఉత్తరభాగంమీదను, జావా పశ్చిమభాగంమీదను జపానువిమానము వేసు చూచినవి.

న్యూగినియా వైరృతి ప్రాంతంలో ఫర్చాకుమీద జపానువిమానాలు మరఫిరంగులను బాటుచేసి కొట్టెను. కొట్టగా సొత్తుకు నష్టం కలిగెను.

బటేవియా మధ్యవున్న విమానాశ్రయములమీద జపానువిమానాలు సోమవారం నాడు బాంబులువేసెను. 3 డచ్చి విమానాలు పడగొట్టబడెను.

పాపువాదీవిపై జపానువిమానదాడి

గస్మాటావద్ద చాలా జపానునావలు చేరినవి

కాన్బెరా, ఫిబ్రవరి 11:—

నేడు బుధవారం జపానువిమానాలుపాపువా దీవిలోని ఆగ్నేయభాగమందున్న సమరైమీద బాంబులువేసెను. కాని ఫలితపర్యవసానము తెలియలేదు. పట్టణములుకూడా పాపువా దక్షిణతీరమీద జపాను విమానాలు వేసుచూచివెళ్లెను.

గస్మాటావద్ద జపానుసేనలు దిగుట

గస్మాటాలో జపానువారు తమనావల మీద సేనలను దింపుచుండగా ఆస్ట్రేలియను విమానాలు పెక్కుటన్నులబాంబులువేసెను గస్మాటావద్ద చాలాజపానునావలు కన్పించినవి.

బ్రిటిషు బోర్నియోనుండి వచ్చిన పంజాబీసేనలు

బటేవియా, ఫిబ్రవరి 11:—

బ్రిటిషు బోర్నియోనశించిన తర్వాత ఆచట చిక్కువడిన పంజాబీ పటాలపు సైనికులు అడవులలో పడి వచ్చి యీస్టుయిండీసువారి బోర్నియా భాగమునకు చేరిరి. ఇచట జపానువారిని ఎదిరించుచు గూడా యుద్ధం చేస్తున్నారు. వీరి వెంట కత్తులను తుపాకులను మాత్రమే తెచ్చుకోగల్గిరి. వారి దుస్తులు చినిగినవి, ఇచటి డచ్చి యీస్టుయిండీసు దుస్తులను యిచ్చిన పిమ్మట పలురకముల దుస్తులను వారిప్పుడు ధరించియున్నారు.

ఒకచోట జపానువారు నదిలో స్నానం చేస్తూ ఉన్నారు. ఈ విందుదుస్తుల పంజాబీలు వారిపై తుపాకులు కాల్చిరి.

ఒడ్డునఉన్న జపాను సైనికోద్యోగులు ఇద్దరు పారిపోయిరి. 26 మంది జపానువారిని కాల్చి చంపిరి. పంజాబీలలో ఒక్కడే మరణించెను.

ఈ గూఢమర్మ యుద్ధం సాగించడంవల్ల జపానువారు బోర్నియోదీవిలో చేరలేకుండా ఉన్నారు.

మర్టబాన్ శత్రు అధీనంలో నున్నది

చైనా జపాను సేనల సంఘర్షణ

సాల్వీనునదిని దాటుటకు జపానుయత్నము

చైనాసేనలు—మేజరు డెన్నిసు ప్రశంస

రంగూను, ఫిబ్రవరి 11:—

బర్మా యుద్ధంగురించి నేటి అధికార ప్రకటన ఇట్లు తెలిపినది:—

ఇవాళసాయంత్రం శత్రువు మర్టబానుకు వాయవ్యమున పడవలలో గొప్పబలములను దింపెను. మర్టబానుకు తూర్పుపడమరలలో అనేకచోట్ల శత్రువుకు ఎక్కువజననష్టం కలిగించబడెను. కాని మర్టబానుమాత్రము శత్రు అధీనంలో నున్నదని అనుకొంటున్నాము.

సాల్వీనురంగము

సాల్వీనునదిని విస్తార ప్రదేశములో, విస్తారమైన సేనతో దాటుటకు శత్రువు యత్నించెను. పాఅన్ ప్రాంతమున దినమంతా తీవ్రమైనపోరాటము జరిగినది. ఈప్రాంతంలో పోటుసర్వత్ర సాగించబడినది. చిక్కులు ఎక్కువగానున్నా మనస్థానములు చెక్కుచెదరక, పరిస్థితి అదుపులోనున్నది. శత్రు విమానములు మన సేనలపై చురుకుగా బాంబులను, మరఫిరంగులనుప్రయోగించినవి.

తాయిసైనికులు వెనకకుతగ్గుట

ఇండో చైనాసరిహద్దున పనిచేయుచున్న మనసేనలు నిన్న తాయిబలములతో కలయబడినవి. తర్వాత తాయివారు జనవష్టం పొంది, మందుగుండుసామగ్రి వదలిపెట్టి వెనకకు పోయిరి.

విమానచర్యలు

విమానశాఖవారిట్లు ప్రకటించిరి:—

గడచిన రాత్రి బర్మాలో విమానదాడులు జరిగినట్లు వార్తలు రాలేదు. నిన్న మనమెట్ట సేనలకు సహాయంగా మిత్రమండలి పోరాట విమానములు చేయూతగా ఉండగా మన బాంబర్లు మర్టబాన్ ప్రాంతమునన్నున్న శత్రుస్థానములపై దాడి జరిపినవి.

తాయిలాండు ఉత్తరకొసన చెంగ్రాయి వద్దనున్న శత్రుసమూహములపైన కూడ మన బాంబర్లు దెబ్బతీసినవి. మన విమానములన్నీ తిరిగివచ్చినవి.

నిన్న మధ్యాహ్నము శత్రువిమానములు ఘాటన్‌పై దాడిజరిపినవి. నష్టం జననష్టం గురించి వివరములు ఇంకా రాలేదు. పగలు మనవిమానములు శత్రుప్రాంతముపై పరిశీలన చేసినవి.

ఇవాళ ఉదయం 9-10 కు రంగూను ప్రాంతమున విమానదాడి హెచ్చరిక ప్రోగింపబడెను. 9-45 కు భద్రనాదమీయబడెను. శత్రువిమానములు రాలేదు. మధ్యాహ్నము 1-30 కి కొద్దిసేపు హెచ్చరిక జరిగింది. కాని విశేషాలు ఏమీ జరగలేదు.

చైనాసేనలు శత్రువుతో తలపడుట

చంకింగు, ఫిబ్రవరి 11:—

బర్మాలోని చైనీయసేనలు జపానీయులతో తలపడినట్లు తెలియుచున్నదని బ్రిటిషు సైనిక రాయబార అధిపతి మేజర్ డెనిస్ నేడు తెలిపెను.

చైనాసేనలు చేయవలసినవని

మేజరు డెన్నిసుగారి అభిప్రాయం

బర్మాలోని చైనీయసేనల పనిక్షిక్ యుద్ధంలో చాలా ముఖ్యమైన పనిచేయవలసియున్నది. అని మేజర్ డెనిస్ చైనీయ, విదేశ పత్రికా ప్రతినిధులకు చెప్పినట్లు చంకింగు రేడియో తెలిపినది. బర్మాలోనికి చైనీయసేనల ప్రవేశమునుగురించిన నిరాధారమైన వదంతులను అతడు ఖండించెను. రెండు దేశముల, భాషల సేనలకలిపి పనిచేయునప్పుడు జరుగు ఏర్పాట్లు చక్కగా నుండగలవని అతడు తెలిపెను. బర్మాలో కావలసినంత బియ్యం ఉన్నది కాని తక్కిన వాటికి చైనావలెనే బర్మాకూడ పై దేశాలపై ఆధారపడియున్నది. చైనాసేనలు బర్మా చేరుటకు ఎక్కువ ఆలస్యం కాలేదు. కొంత ఆలస్యం తప్పనది కాదు. "చైనాసేనలు నెనకకు మరలుచున్నవన్న వదంతులు నిజం కావని నేను జమ్మకంగా చెప్పగలను. చైనాసేనలు రావడం బర్మావారికి ఇష్టంలేదనే మాట పూర్తిగా అసత్యమని నేను చెప్పగలను. చైనాసేనలకంటె మరెవ్వరి రాక బర్మావారికి ఎక్కువ సంతోషమిచ్చియుండజాలదు" అని అతడు చెప్పెను. బర్మాదళములతో డ్పడుటకే చైనాసేనలు బర్మాలో ప్రవేశించినవి. వారికి యింతవరకు గస్తీంభులు ఒప్పజెప్పెను. వారు ఏ రంగమునైనా యుద్ధం చేయుచున్నట్లు నిశ్చయంగాచెప్పే వీలులేదు. బర్మాపై దండెత్తుటలో తాయిసేనలు బాగా జపానువారికి తోడ్పడినసంగతి గృహము. కాని వారి సంఖ్య స్వల్పము. టావో, హాలీమను మధ్య ప్రాంతమున యుద్ధం జరుగుచున్నది. చైనాసైనికులపని ఇకమీద బ్రిటిషు యుద్ధాధికార ప్రకటనలలో తెలుపబడును. చైనాకు అమెరికానుండి సమ్మసామగ్రి కొంత బర్మాలో ఉపయోగింపబడును. చైనాసేనలు బర్మాకు వచ్చినందుకు బర్మా సైన్యాధికారి జెనరలు హుట్టను సంతోషించడమే గాక వారి యాత్రాత్యయమును మెచ్చుకొనెను. చైనీయులు ఆరితేరిన వీరులని మేజరు డెనిస్ తన స్వంత అభిప్రాయం తెలిపెను. బర్మాలోని చైనీయులకు తగినంత ఆహార మివ్వబడునని అతడనెను.

సాల్వీనునదిని జపానీయులు పెద్దబలంతో దాటలేదని అతడు చెప్పెను. కొద్దిమంది కొంతకాలంక్రింద దాటిరి గాని వారక్కడ లేరు. జపానీయులకు అమితనష్టంకలిగినందున రంగూనుపై విమానదాడులు తగ్గినవని తన స్వంతఅభిప్రాయమును మేజరు డెనిస్ చెప్పెను.

బర్మాలోని చైనీయ బ్రిటిషు సేనలకు భాషాసంబంధమైన చిక్కులు తొలగించుటకు గాను ద్విభాషులు యేర్పాటుచేయబడిరి. తనకు తెలిసినంతవరకు మర్టబానును జపానీయులు పట్టుకొనినట్లు డోమీ ఏజెన్సీ చెప్పినవార్త నిజంకా దని మేజరు డెనిస్ ముగించెను.

బాటానువద్ద జపాను నావలు పట్టుకోబడెను

అమెరికనులు ఫిలిప్పయిను దీవులలో సాగించుచున్న ప్రతిఘటన

వాషింగటన్, ఫిబ్రవరి 11:—

ఫిలిప్పయినుదీవుల పశ్చిమకోస్తాలో బాటానువద్ద జపానునావలు అనేకము దిగుటకు యత్నించుచున్నవి. ఆ నావలలో ప్రాణరక్షణార్థం సైనికులు ఉపయోగించుకొను సాధనాలు యీ నావలలో ఉన్నవి. ఈ సామగ్రులలో కొన్ని జపానుకు సప్లయి చేయబడినవై యున్నవి. "మెరిట్" అను రవాణా నావమీద మనిలాలేవులో యీసరకు ఎక్కించబడెను. జపానుకు పంపబడెను 1923 సం॥లో జపానులో పెద్ద భూకంపం అగ్నిప్రమాదం వచ్చినప్పుడు యీ సామగ్రి ఆ నావమీద సప్లయిలు చేయబడెను.

బాటానులో పోరాటం

బాటానులో ఘోరముగా పోరాటం జరుగుచుండెను. కాని యిప్పుడు పోరాటం తగ్గినది. అమెరికను ఫిరంగులు, జపాను ఫిరంగులు అప్పుడప్పుడు కాల్చబడుచుండెను. కాబైట్ తీరమునఉన్న జపాను ఫిరంగులు కాల్చబడెను.

సోమవారంనాడు జరిగిన విమాన పోరాటములో చాలా జపాను విమానములు పడగొట్టబడెను. కాబైట్ తీరమువద్ద 6 జపాను విమానాలు ఫోటోలుతీసే అమెరికను విమానాలకు కన్పించెను. అమెరికను ఫోటోగ్రాఫిక్కు విమానాలవెంట కొన్ని అమెరికను పోరాట విమానాలు కలవు. 4జపాను విమానాలు పడగొట్టబడెను. 5వ విమానం చెడగొట్టబడెను. సిల్చారువద్దనున్న విమానాశ్

పసిఫిక్ కౌన్సిలు

చిన్న దేశాలకు ప్రాతినిధ్యము

బ్రిటను అమెరికాలకు ఉత్తర ప్రత్యుత్తరములు విడిగా జరుగుచుండును

లండను, ఫిబ్రవరి 11:—

జపానుతో యుద్ధము నిర్వహించవలసిన విధమునుగురించి ఆలోచించుటకు "పసిఫిక్ కౌన్సిలు" అను నామముతో ఏర్పడినసంఘ మంగళవారం లండనులో బ్రిటిషు ప్రధాన చర్చిలుగారి అధ్యక్షతను సమావేశమైనది. ఉపప్రధానియగు అట్లీగారును బ్రిటిషు విదేశాంగమంత్రియగు ఈడెను గారును చర్చలలో పాల్గొనిరి. ఈ సంఘములో ఆస్ట్రేలియాకు డచ్ ఈస్టిండీసుకు న్యూజీలాండుకు, ఒక విధంగా ఇండియా బర్మాలకు ప్రాతినిధ్యము కలదు. ఆస్ట్రేలియా డచ్-ఈస్టిండీసు న్యూజీలాండులకు ఇద్దరేసి ప్రతినిధులుచొప్పున ఈ సంఘములో కలరు. ఈ మూడు దేశముల ప్రధాన సైనికాధికారులుకూడ హాజరగుటను బట్టి అతిముఖ్య విషయములను గురించి మాత్రమే చర్చ జరిగి యుండునని ఊహించవచ్చును. సింగపూరు విషయము తప్పక ప్రస్తావనకు వచ్చియుండును ఈసంఘము ఆలోచించిన విషయము లేవియో బయటపెట్టరు.

చర్చలను రూజ్వెల్టుగారికి నివేదింతురు

ఈసంఘము యొక్క చర్చావివరములను అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారి కందజేసెదరు. అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రాపు లేనిది, ఈసంఘమునకు విలువలేదు. ఎందుకనగా, జపానుతో యుద్ధమును బ్రిటనుతోపాటు నిర్వహించుచున్న పెద్దదేశము అమెరికా సంయుక్తరాష్ట్రములే.

ఈసంఘమును స్థాపించుటకు పూర్వము నూడ మిత్రదేశము లన్నియు సంప్రతింపులు జరుపుచునే యుండెనుగాని సంప్రతింపులు సులభముగా జరగుటకు ఈ సంఘము ఉపయోగపడును.

ఈ సంఘమునకు సంబంధించిన ఉపసంఘములే ఎక్కువపని చేయవలసియున్నవి సంఘాధ్యక్షులగు చర్చిలుగారికి చేతినిండ పని యుండుననుటలో సందేహములేదు.

ఇండియా బర్మాల తరఫున అమెరికాగారు హాజరగుట

ఇండియా బర్మావ్యవహారములను చూచుకొను బ్రిటిషుమంత్రి అమెరికాగారు ఆదేశముల తరఫున సంఘ సమావేశములో పాల్గొనిరి. జపానుతో జరుగుచున్న యుద్ధములో ఇండియా బర్మాలు చిక్కుపడియున్నవి గనుక, వాటి తరఫున అమెరికాగారి కీసంఘములో చోటిచ్చుట అవసరమని చర్చిలుగారు తలచిరి.

రాయిటరు విదేశీయ యిట్లు వ్రాయుచున్నాడు:—

"జపానుతో యుద్ధము ప్రారంభమగుటకు పూర్వము కూడా, డచ్ ఈస్టిండీసు ఆస్ట్రేలియా న్యూజీలాండు ఇండియా బర్మాల పరస్పరము అభిప్రాయములను తెలుపుకొనుచు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచుండెను. జపాను యుద్ధమునకు దిగినతర్వాత ఉత్తర ప్రత్యుత్తరము లతి త్వరగా జరుగవలసిన ఆవశ్యకత ఏర్పడెను. అందువల్ల ఈ దేశముల ప్రతినిధులందరు ఒకచోట కూడుట అవసరమని తోచెను. అందుకే 'పసిఫిక్ కౌన్సిలు' అను సంఘము ఏర్పాటు చేయబడినది. పైన తెలిపిన ఐదు దేశముల ప్రతినిధులు ఈ సంఘములో కలరు. బ్రిటను అమెరికాల సంప్రదింపులు యుద్ధభారమును ఎక్కువగా వహించుచున్న దేశములు బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు గనుక, అవి యూరోపు ఆఫ్రికా మారప్రాచ్య యుద్ధపరిస్థితులనుగురించి గంటకొకమారు పైచెప్పినట్లు ఉత్తరప్రత్యుత్తరములు జరుపుచునేయున్నవి. చిన్న దేశాలగు డచ్ ఈస్టిండీసు ఆస్ట్రేలియా న్యూజీలాండులకు ప్రాతినిధ్య మిచ్చుటకే పసిఫిక్ కౌన్సిలు ఏర్పరుపబడినది. వాటి అభిప్రాయములనుగూడ ఈ సంఘము ద్వారా తెలిసికొనుట, బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు ఉద్దేశ్యము. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య విడిగా జరుగు ఉత్తర ప్రత్యుత్తరములను ఈ సంఘ నిర్ణయములు బాధించవు."

కామన్సు సభ

వర్తకసంకటాల పరిస్థితి ఆలోచించుటకు రహస్య సమావేశం

లండన్, ఫిబ్రవరి 11:—

వర్తక సంకటాల పరిస్థితిని చర్చించుటకు కామన్సుసభ రహస్యసమావేశం చేయనున్నది.

లిబియా యుద్ధం

పరిస్థితిలో మార్పులేదు

కైరో, ఫిబ్రవరి 11:—

మధ్యప్రాచ్యమైన్యాధికార ప్రకటన బుధవారం నాడిట్లు తెలిపినది:—

"నిన్ననుకూడా మొత్తం పరిస్థితిలో మార్పు ఏమీ జరుగలేదు."

లిబియా వ్యవహారములు

స్మట్సు ప్రబోధము

కేపుటౌన్, ఫిబ్రవరి 12:—

గొప్పసభలో ఫీల్డుమార్షల్ స్మట్సుగారు ఉపన్యసించునూ ఇట్లనిరి:—

"మారప్రాచ్యమున జరుగుచున్న దానిని బట్టి నిరుత్సాహపడగూడదు. నిరాశపడగూడదు. లిబియాలో గత రెండువారాలుగా వ్యవహారాలు బాగాలేవు. కాని అవి ఏమంత ప్రమాదకరమైనవికావు. అక్కడి సంగతుల గురించి నిరాశపడనవసరంలేదు. రోమెలకు మాత్రం పరిస్థితి ప్రమాదకరంగా నున్నది అతడు తన సేనలలో 2/3 వంతు పోగొట్టుకొన్న సంగతిని మరవకండి. అతనికి అమితే నష్టం కలుగుటవల్ల రష్యానుండి ఆపారంగా సైన్యసహాయము వంపవలసివచ్చినది. ఆవిధంగా మన గొప్పమిత్రమైనరష్యాకు మనము అప్రత్యక్షంగా సహాయం చేయగలిగినాము. మనకు కొన్ని పరాజయములు కలిగినవి. కాని అవిఏవిన్నీ రష్యాలో జర్మనులకు కలిగినంతగొప్పవి కావు. రష్యాలో నేడు ఏమిజరుగుచున్నదో ప్రజలు సరిగా గమనించుట లేదని నా భావము. అంతనష్టం, అనంత బాధలను అనుభవించిన రష్యన్ ప్రజలు, రష్యన్ సైన్యం ఇంత గొప్పగా కోల్కొంటాయని ఎవరునూ కలలోనైనా అనుకొనియుండరు".

లిబియాలో జర్మనుసైన్యానికి సామగ్రి

ఫ్రాన్సునుండి పంపిన సరుకు వివరములు

లండను, ఫిబ్రవరి 11:—

ఆర్థిక యుద్ధమంత్రివర్గ ఉద్యోగి ఒకడు ఇట్లు తెలిపెను.

డిసెంబరులో ఫ్రాన్సునుండి లిబియాలోని జర్మను బలములకు పంపిన సామగ్రిలో 2 వేల టన్నుల గాసలీను ఉండినది. జనవరి నెలలో 1500 టన్నుల ఉండినవి. 2000 టన్నుల విమానపెట్రోలు ఆ మాసంలో పంపబడెను.

1941 లో సుమారు 2 వేలలారీలు, ప్రయాణపు మోటారుకార్లు పంపబడినవి. మూడు నెలలలో 10 డివిజనులసేనలకు చాలినంతగా 12 వేల టన్నుల గోధుమలు రోమెలసేనానికి చేరినవి. సుమారు 20 వేల హెల్మెటులు ట్రాక్టరు సరుకు అయిదువేలటన్నుల ఆలివు నూనె పంపబడినది.

డచ్చి గయానాకు అమెరికను సేనలు

వాషింగటను, ఫిబ్రవరి 12:—

దక్షిణ అమెరికాలోని డచ్చిగయానాకు దూరముగానున్న కురాగావో అను దీవిని, అరూబా అనుదీవిని రక్షించుటకు అమెరికా సంయుక్తరాష్ట్రములనుండి సేనయొకటిపంపబడెను. అచటి డచ్చిసేనలకు సహాయముగా పంపవలసినదని డచ్చిప్రభుత్వం కోరుటవల్ల పంపబడెను. ఈ అమెరికను సేనలు కూడా గవర్నరు యొక్క ఆజ్ఞయిచే క్రిందనుండును. యుద్ధ ప్రమాదము తొలగినపిమ్మట ఈ అమెరికను సేన అచటినుండి తొలగింపబడును. వెనిజులాస్ ప్రభుత్వమున్ను డచ్చి ప్రభుత్వమును ఒక ఒడంబడిక గావించుకొనెను. సురీనాం రక్షణ విషయములో బ్రేజిలు ప్రభుత్వమున్నూ, డచ్చిప్రభుత్వమున్నూ, చేసికొన్న ఒడంబడిక పద్ధతిగానే వెనిజులాను ప్రభుత్వంతో కూడా డచ్చి ప్రభుత్వం ఒడంబడిక చేసికొనును.

రూజువెల్టు అధ్యక్షుడు

ముఖ్య ఉపన్యాస మొసగును

వాషింగ్టన్, ఫిబ్రవరి 11:—

రూజువెల్టు అధ్యక్షుడు ఫిబ్రవరి 23 వ తేదిని నొసగ గల ఉపన్యాసం చాలా ప్రాముఖ్యంతో కూడినదై యుండగలదని రూజువెల్టు అధ్యక్షుని కార్యదర్శి స్టీఫెన్ ఆర్లిగారి వాక్రువలిరి.

స్పెయిను పోర్చుగలు సంప్రతింపులు

మాడ్రిడ్, ఫిబ్రవరి 12:—

స్పెయిను నియంత ఫ్రాంకోగారును, పోర్చుగలు ప్రధాని సాల్జారుగారును స్పెయినులో నివిల్లలో నేడు కలసికొనుచున్నారు స్పెయినులోని పోర్చుగలు రాయబారియగు సినర్ పెరియిరాగారుగూడ హాజరగుచున్నారు. ఫ్రాంకోగారితోపాటు వారి సైనిక సలహాదారులనుగూడ వచ్చిరి.

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గం

విశాఖ బోర్డు సమస్యా పరిష్కారం

స్వామిబాబుగారి రాజీనామా

(మా ప్రత్యేకవిలేఖరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 12:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ వారు విశాఖపట్నంజిల్లా బోర్డుఅధ్యక్షులగు పాటూరు స్వామిబాబుగారిని అధ్యక్షుని అధికారములు తోగినాయుడుగారికి ఒప్పగించి రాజీనామానియ్యవలెనని కోరిరి. తోగినాయుడుగారిని కాంగ్రెసు పార్టీవారు అభ్యర్థునిగ ఎన్నుకొందురు.

స్వామిబాబుగారు తమ అధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చి ఉపాధ్యక్షునకు పార్టీ ఒప్పగించిరి.

నిన్న సాయంకాలం కార్యవర్గం వారు అల్లు జోగినాయుడుగారి అధ్యక్షపదవికి నియమించిరి. ఎన్నిక మార్చి 2 వ తేదీన జరుగును.

కార్యాలయం మార్పు

రాష్ట్రకాంగ్రెసు సంఘ కార్యాలయమును మదరాసునుండి బెజవాడకు మార్చవలెనను విషయమున తీవ్రముగ చర్చజరిగెను. అధికసంఖ్య సభ్యులు మార్పుకోరిరి. ప్రకాశంగారు ప్రతికూలంగా నుండిరి. చివరకు యీ విషయం చర్చ వచ్చేసభకు వాయిదా వేయబడెను.

బార్డోలీ తీర్మానంపై చర్చకూడా వాయిదా పడెనని తెలియుచున్నది.

బెజవాడలో రాష్ట్రసంఘసమావేశం

అహింసా విధానంగూర్చి భిన్నాభిప్రాయంగల ప్రకాశంగారు అధ్యక్షపదవికి రాజీనామా నిస్తారా యని ప్రశ్నింపబడుచున్నది. బెజవాడలో రాష్ట్రసంఘసభ మార్చి మొదటివారంలో జరిగినపుడు యీ ప్రశ్నకు జవాబు తెలియగలదు.

నిర్మాణ కార్యక్రమం కొనసాగించుటకు శాంతిసంఘాలు స్థాపించుటకు, స్థానిక సంస్థల సభ్యులపై (తిరుపతి, విజయనగరం మునిసిపలు సంఘములు) ఆరోపణలు విచారించుటకు ఉపసంఘములు నియమించబడెను.

(ప్ర. వి.)

సమావేశపు వివరాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశము విశాఖపట్టణమున శ్రీ ఆర్లగారి భవనమునందు నిన్న సాయంకాలము 3 గంటలు మొదలు 6 గంటలవరకును, మరల రాత్రి 9 గంటలు మొదలు 12 గంటవరకును జరిగినది.

కార్యనిర్వాహకవర్గ సభ్యులు మొత్తం 20 మందిలోను 18 గురు సభ్యులు సమావేశమునకు విచ్చేసిరి. రెండవ జాయంటు కార్యదర్శి యస్. సంజీవరెడ్డిగారు వేలూరు జెయిలులో డిటెన్యూగాఉన్నారు. సభ్యుడు కేసు వెంకటరెడ్డిగారు మరణించిరి. సామి వెంకటాచలం శెట్టిగారు సత్యాగ్రహం చేయనందున వారి సభ్యత్వం వదలుకొన్నారట. ఇకమిగిలిన 4 గురు సభ్యులు అనివార్య కారణములవల్ల సమావేశమునకు రాజాలక పోయిరట.

సమావేశమునకు ఈక్రిందివారు హాజరై

అధ్యక్షులు:—శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు.

కార్యదర్శి:—శ్రీకళా వెంకట్రావుగారు

జాయంటు కార్యదర్శి:— శ్రీ ముంతెన వెంకట్రాజుగారు.

సభ్యులు:—శ్రీయుతులు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య, టి. యల్. యన్. రాజు, గోదల చంద్రయ్యనాయుడు, మల్లిపూడి పల్లంరాజు, వడ్లపూడి గంగరాజు, మరుపిల్ల చిట్టి, బెజవాడ గోపాలరెడ్డి, శరణు రామస్వామిచౌదరి, జి. వెంకటరెడ్డి, యస్. రామిరెడ్డిగార్లు.

సభ్యులెల్లరకును బస, భోజనము మున్నగు వసతులన్నియు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చేర్పాటు చేసిరి.

ఉపాహారవిందు

సమావేశమునకు ముందు కార్యనిర్వాహకవర్గ సభ్యులు, మున్నగువారికి శ్రీ విశ్వనాథంగారు ఉపాహార విందు నొసంగిరి.

సమావేశము

ఉపాహారవిందు దయినవిమ్మట సమావేశము ప్రారంభమయ్యెను. ప్రథమమున శ్రీ రవీంద్రవాగటాగారు, యస్. శ్రీనివాసయ్యంగారు, మండపాక రంగయ్యనాయుడు, కేసు వెంకటరెడ్డి, నడింపల్లి సుబ్బరాజు, దేవత శ్రీ రామమూర్తిగార్ల అకాలమరణమునకు ఈ సభవారు చింతిల్లుచూ వారి కుటుంబములకు సానుభూతిని తెల్పుచూ తీర్మానించిరి.

ఇతర విషయముల గూర్చి చాలా చర్చలు జరిపి సమావేశము నిన్నటికి ముగించబడెను.

మరల నేడు 10 గంటలకు సమావేశమయ్యెదరని తెలియుచున్నది.

మదరాసు సహకార సంస్థలు

1940-41 నివేదిక

సహకార ప్రచారణసంఘం శిఫార్సులు నిరాకరించబడినవి

మదరాసు ప్రభుత్వం సహకారశాఖ 1940-41 సంవత్సర వార్షికనివేదిక ప్రకటించబడినది. ఈ వత్సరం ఉద్యమం అన్నిరీతుల విస్తరించి, కొన్ని ప్రత్యేక మార్గములయిదివరకు జరుగుచుండిన అభివృద్ధి స్థిరము చేయబడింది.

సహకార ఆర్థికసంస్థలు సంతృప్తికరంగ పనిచేసినవి. గ్రామసొసైటీలు, సెంట్రలు, అర్బన్ బ్యాంకులు మొత్తమై బాగానే పనిచేసినవి. డిపాజిట్లు ఎక్కువగానే యుండెను. ఓవరు డ్రాఫ్టులు తగ్గినవి. చాల సొసయిటీలు తాము చేసిన ఋణము వడ్డీకి, యిచ్చే ఋణాలకు వడ్డీ రేటునకు రూ 2 వ్యత్యాసం వుంచిం మదరాసు కేంద్ర సహకార భూమితనఖా బ్యాంకు నిలువగా నిధిలో నూటికి 25 బదులు 40 వంతున లాభాలలో నుండి దాచియుంచుటకు వీలుగా నిబంధనలు సవరించుకొంది. వడ్డీ వ్యత్యాసం కూడ నూటికి 3 వంతున హెచ్చించింది. 2 వంతున బ్యాంకుకి మిగులును తొమ్మిది జిల్లాలలో పెరిటోరియల్ ఇనస్పెక్టరులను నియమించుటవలన, సొసయిటీల తణికి యిదివరకు కన్న బాగా జరుగుచున్నది

ఈయేడు ముఖ్యాంశము లేమన.

రాష్ట్రీయ చేనేతపనివారి సంఘమువారు నియమించిన ఉపసంఘమువారి సిఫార్సులు అమలు జరుపబడెను. ప్రత్యేకంగా ఒక డిప్యూటీ రిజిస్ట్రారు కేవలం చేనేత వస్త్రముల ఉత్పత్తి విక్రయ కార్యక్రమము సరిజూచుటకు రెండేండ్లవరకు నియమించబడెను.

ఋణం, విక్రయ సంఘములు మంచి వ్యాపారం చేసినవి. ఋణం యిచ్చే సంఘాలు తమసభ్యులకు వడ్డీపై 1¼ కోట్ల రూపాయలు ఋణము లిచ్చినవి.

వస్తువులు వాడుకొనే వారి స్టోర్సు ఎక్కువయినవి. విద్యార్థుల వస్తు విక్రయ సంఘాలు ఎక్కువయినవి. మిల్లుపని సంఘాలుకూడా పెరిగినవి. సాలాంతానికి 3654 స్టోర్సు ఉండెను. వాటిలో రూ 58,88,890 విలువగల సరకు విక్రయమయ్యెను.

పాలు సప్లై సంఘాలు బాగా అభివృద్ధి చెందినవి. వాటి సభ్యుల సంఖ్య హెచ్చి, వ్యాపారం నూటికి 60 వంతు పెరిగింది.

సహకారోద్యమమున క్రొత్తపని శీతల సహకార కాఫీహోటల్సు, వ్యవసాయదారులు స్థాపించబడినవి. వ్యవసాయదారుల ఎలక్ట్రిక్ మోటారు సంఘములు, కొనిపెట్టుటకు క్రొత్త సంఘములు ఉద్భవింపబడినవి. నేయ్యి, వెన్న సప్లయి సంఘాలుకూడ స్థాపించబడినవి. రామ్నాడు తిరువాంకూరు జనరల్, అగ్నిప్రమాద భీమా సంఘమొకటి స్థాపించబడినది. విక్రయ సంఘాలలో తనకాయుంచబడు పంటలు భీమాచేయుటే యీ సంఘముయొక్క ఉద్దేశ్యము.

సంఘాలను బాగుపరచుటకు చేయుచున్న పనులు యథాప్రకారం జరుగుచున్నవి. ఎక్కువ నష్టం గాయున్న జిల్లాలలో ప్రత్యేక పరిశీలన స్కీములు మరి జరుగుచున్నవి.

సొసయిటీలలో లెక్కలు సరిగాయుంచుటకై శిక్షణను 50,000 మందికి బోధించబడెను. సహకారోద్యమ సిద్ధాంతములు వాటి ననుసరించుటగూడ వారికి బోధించబడెను.

వస్తువు వాడుకొనేవారి స్టోర్సు, ఉత్పత్తి చేసేవారి సొసయిటీలతో కలుపుటకూడ కొన్నిచోట్ల జరిగెను.

సుమారు 100 స్టోరు తమకు కావలసిన సరకు 1½ లక్షల విలువగలది సహకార విక్రయ సంఘములవద్దను, నేతగాండ్ర సంఘములవద్ద పాల సరఫరా సంఘాలు మున్నగు సంఘాల వద్ద కొన్నవి. నేతగాండ్ర సంఘముల సరకు యితర స్టోర్సులో పెట్టి విక్రయించబడెను.

నివేదికయందు మొదటిభాగములోనే, సహకార విచారణసంఘ నివేదికయందలి శిఫార్సులు చాల ప్రభుత్వంవారు నిరాకరించినట్లు పేర్కొనబడెను. గ్రామపరపతిసంఘములకు అను లిమిటెడు లైబిలిటీ విధానమే అనుసరించబడునుగాని, కమిటీవారు శిఫార్సు చేసినట్లు లిమిటెడు లయబిలిటీ పద్ధతి అనుసరించబడదు. అంతకన్న కమిటీవారు కోరినట్లు గ్రామసంఘాలన్నింటి రిజర్వునిధి ఒక సెంట్రలు బ్యాంకు నందుంచబడదు. కొన్ని గ్రామాలను కలిపి ఒకేసంఘం యేర్పాటుచేయాలని, బహుప్రయోజనసంఘాలు స్థాపించాలని, గ్రామసొసయిటీలు సభ్యులకు బంగారంపై ఋణాలివ్వాలను సూచనలుకూడ ప్రభుత్వంవారు నిరాకరించిరి. ఇంకా పెక్కు శిఫార్సులు బ్యాంకులగూర్చి చేయబడినవని నిరాకరించబడెను

ఆంధ్రదేశాలలో అపెక్సు బ్యాంకు, తమిళ జిల్లాలకొక బ్యాంకు స్థాపించవలెనను సూచనగూడ నిరాకరించబడెను. షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేక సహకారసంఘము లుండవలెనను సూచనగూడా అంగీకరించబడలేదు రాష్ట్రీయ సహకారసంఘం (యానిమును) ఎత్తేసి నాల్గుభాషలకు నాల్గుసంఘాలుండవలెనను శిఫార్సుగూడ అంగీకరింపబడెను. మొత్తంపైని యీ శాఖ పరిపాలకయందు ఎటువంటి పెద్దమార్పు సూచించే శిఫార్సు గూడ అంగీకరించబడలేదు.

మదరాసులో దీపాలు

వారానికొకరోజే 8-30 వరకు ఆర్పుట

మదరాసు, ఫిబ్రవరి 11:—

పోలీసు కమీషనరుగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

ఇదివరకు ప్రకటించినట్లుగా గురువారం 12 వ తేదీన సాయంకాలం సూర్యాస్తమయమునుండి రాత్రి 8-30 గం వరకు ప్రాట్ఫారములకు దీపాలార్పివేయబడును. శుక్రవారం నుండి తిరిగి ప్రకాశించేవరకు ప్రతిదినం రాత్రి 9-30 గం. నుండి 11-30 గం. వరకు దీపాలార్పివేయబడును.

దీపాల నియమములు ఈ క్రిందివ రీతిగా నుండును:—

వీధిలో దీపాలన్నియు ఆ సమయమున ఆర్పివేయబడును. ఇండ్లలో దీపాలు గాని, టార్చిలైటులుగాని వెలుపలకు అగుపడరాదు. భవనాలబయట ఎట్టిదీపం వెలిగించి యుంచరాదు:

ఈ దినము మినహాయింపులు:—

మోటారుబండ్లు, రిక్షాలు, జటకాలు, సైకిల్సు, ఎద్దుబండ్లు అన్నియు మామూలు దీపాలతో నడుపవచ్చును. కాని, వాటికి యిదివరకు నిర్ణయించిన ప్రకారం కప్పలుండవలెను.

పోర్టు, రైల్వే అధికారులు ఎ. బి. తరగతి ఫ్లాట్ఫారీలు అత్యవసరమగు దీపాలను మాత్రం వెలిగించవచ్చును.

ఇకముందు వారానికి ఒకరోజున సాయంకాలం 8-30 గ వరకు దీపాలు ఆర్పివేయబడుచుండును ఆ రోజేదో ముందుగ దిన పత్రికలలో ప్రకటించబడును.

బొబ్బిలి-సాలూరు రైలు ఎత్తేస్తారా

మదరాసు, ఫిబ్రవరి 12:—

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—

యుద్ధానికి అత్యవసరమగు రైలుమార్గములకు పట్టాలు మున్నగునవి సప్లయిచేయ ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖవారు కోరబడిరి మగిలిన మార్గములకు తాత ఇవ్వదగులు వీయిన తరువాత ఒసంగబడెనాని యుది చాలవందున కొన్ని బ్రాంచి రైలుమార్గాలను తీసివేయుటలో పడినదిట. ఇ. రెండు మార్గములు వంగమధుర-బోడీనాయకనూరు మార్గము, బొబ్బిలి-సాలూరు రైలు మార్గము తీసివేయబడును

ఇవి రెండు ఆ ప్రాంతములలోనున్న ప్రజలకు కష్టముగా నుండునని తెలిసియు, ప్రభుత్వంవారు ముఖ్యంగా ఎక్కువ లాభకరమార్గములు, యితర విధములకు రవాణా సౌకర్యములు కలిగి యుండుటచే ఆ రెండు మార్గములను మాత్రం తీసివేయుటకు నిశ్చయించిరి పై రెండు మార్గముల విషయమున రాష్ట్రప్రభుత్వం వారు ప్రతిపాదించి, తప్పనిసరిగా యీపనిచేయవలసివచ్చినందుకు ఇండియా ప్రభుత్వంవారు విచారించుచు, ఆ ప్రాంతాలలో బసు సర్వీసులు ఎక్కువచేయుమని సెంట్రలు రోడ్ ట్రాఫికుబోర్డువారి కోరిరి

శ్రీ కె. ఆదికేశవారెడ్డి వేటివను

16 వ తేదీకి వాయిదా

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

నెల్లూరు హిందువుల ఊరేగింపుల సందర్భమున కోర్టువారిచ్చిన తీర్పు అమలు నిమిత్తము కరంతుల్లాగారిని అరెస్టు చేయవలసినదిగ నెల్లూరు వాస్తవ్యులు శ్రీ కె. ఆదికేశవారెడ్డిగారు దాఖలుచేసిన పిటిషను నేటి మధ్యాహ్నం సిటీసివిల్ కోర్టులో ప్రిన్సిపల్ జడ్జి గౌ॥ జె. ఎ. పింటోగారి యెదుట విచారణకు వచ్చినపుడు గవర్నమెంటు ప్లీడరు కోర్కెపై సోమవారం ఫిబ్రవరి 16 వ తేదీకి పదరుకేసును జడ్జి వాయిదా వేసిరి.

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ రికార్డు సంగీతంలో క్రొత్త వెలుపడింపు!

సంస్కృతము

విద్వాన్ సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్

P. 12502. } నహిరే నహి శంక స్మరజనక

తెలుగు

రోహిణీ "ఘరానా దొంగ" టాకీ వారి 2 రికార్డులును N. 18627-8. గీతాలు.

● రికార్డు సంగీతాన్ని సహజ మాధుర్యంతో ప్రతిఫలించేటందుకు "హెచ్. ఎం. వి." గ్రామఫోన్‌లోనే పాడించి వినండి.

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులందరియొద్ద దొరకును.

"9 పాన్ మాస్టర్స్ వాయ్స్"



Diploma 1872. Diploma 1900. Diploma 1930. Diploma 1933.

గురు తైలము

ఇది బొంబులు, అంజనము లన్నింటికి రాజు.

60 సంవత్సరముల వేరు వ్యాఖ్యాతులు గడించినది.

వాతము 80, కఫరోగం 96, శూల 18, సుల్కము 8, వాయువు 27, పైత్యం 40, జ్వరములు 64, సన్నిపాతం 13. వీటన్నిటికిని గురుతైలం ప్రశస్తమైనది.

లోపలికి మందుగను, పైకి మందుగను పైచెప్పబడిన వ్యాధులు కన్నిటికిని ఉపయోగించిన మంచి ఫలితము నిచ్చును.

ఎక్కువగ నొప్పిగల రోగములకు తైలమును రాచి కాపడ మీయవలెను.

జ్వరములు, వాతము, వాయువులు, కఫరోగములు, ఏయేచోట వ్యాధి, నొప్పి, వ్యాధి కడుపు, ఉన్నటులతోచునో, ఆచోటులలో గురుతైలమును రాచి రుద్ది, లోపలికిని 1-3 శెనగల పరిమాణం పెద్దలకును, బిడ్డలకు 1-2 మిరియముల ప్రమాణం తేనెలో, లేక పంచదార, మరి చెప్పబడిన అనుపానములలో ఇచ్చిన వెంటనే గుణమిచ్చును.

కడుపులో, గొంతులో, నేత్రములో, నరములో, పైత్యశోకములో, కఫము చేరినగొంతులో వ్యాధి ఉత్పత్తిస్థాన మెరిగి వాడిన మిక్కిలి శీఘ్రముగ గుణమిచ్చును.

లోపలికి పుచ్చుకొను మందులో అద్భుతగుణముగల మహా ఏ జీవిమూలికలు గలవు అని యెరుగవలెను. మిగిలిన బొంబులు, అంజనములు, మున్నగు వేరుగు దీనికి సాటి కావేరవు.

అన్నిషాపులలోను దొరకును.

డాక్టరు ఎ. మధురం, గురు ఔషధాలయం, తిరుచినాపల్లి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రైల్వేలకు పని యెక్కువగుచున్నది. ఆహారపదార్థములు తదితర అవసరమగు సరకు సరిగా రవాణా చేయుటకు ప్యాసింజరు బండ్ల కాకపోలను త్వరలోనే తగ్గించుట అవసరమగును.

మీ ప్రయాణములను తగ్గించి రైల్వేకు సాయపడుడు. మీరు ప్రయాణము చేయబోవుటకుముందు మిమ్ము మీ రీప్రశ్న వేసికొనుడు.

"ఇది అవసరమా?"

అవసరము కానిచో, ఆపివేయుడు.

యానాంలో సహకారోద్యమం

యానాం సహకారశాఖ నివేదిక యందు యిట్లు గలదు: ఈ ఫ్యాక్టరీ యీయేడు 129 రోజులు పనిచేసి 8954 టన్నుల చక్కెర రూ 23 61 లక్షుల ఖర్చుతో తయారుచేసింది. అంతకముందు వత్సరం 77 రోజులు పనిచేసి, రూ 10.34 లక్షులు ఖర్చుతో 4505 టన్నుల తయారుచేసియుండెను. చక్కెరను రూ 17 17 లక్షులకు విక్రయించగా, యింకా రూ 6 43 లక్షుల విలువగల చక్కెర మిగిలియున్నది. డైరక్టరులు ఫ్యాక్టరీని పనిచేయుచుండనే విక్రయింపదలచగా, జనరలు బాడీ మీటింగులో అంగీకరించబడెను. కావున యిది యికముందు సహకారసంఘంగా కొనసాగుట సంభవమే.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీసు)

లండను వెండి బంగారు

లండను, ఫిబ్రవరి 11

	కడపటి ధర	తొలిధర
వెండి హాజరు	28-1/2	28-1/2
బాయిదా	28-9/16	28-9/16
బౌన్సుగోల్డ్ బంగారు పౌ.	8 8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, ఫిబ్రవరి 11:—

	కడపటిధర	తొలిధర
రూపాయిపత్రములు 3½% పౌ	69½	69½
కాన్సోల్స్ 2½%	82-3/8	82-1/4
కన్వర్షనులోను 3½%	107-3/16	107-1/16
యుద్ధపత్రములు 3½	105-15/16	104-13/16
ఫండింగులోన్ 4%	115¼	115⅛
రక్షణబాండ్లు 4%	113-1/8	113/-
చార్టర్డు బ్యాంకు ఐ. ఎ. & ఓ.	6-1/4	5-7/8
తూర్పదేశ బ్యాంకు పౌ	4¾	4¾
హాంగ్ కాంగ్ షాంఘాయ్ బ్యాంకు	54½	52/-
సీమవలో బ్యాంకు అఫ్ ఇండియా	29/-	29/-

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 11:—

	మంగళవారము క్లోజింగు	బుధవారము క్లోజింగు
మార్చి 1942	18.33/18.34	18.25/18.25
మే	18.49/18.49	18.39/18.40
జూలై	18.61/18.61	18.52/18.52
ఆక్టోబరు	18.72/18.72	18.62/18.62
డిసెంబరు	18.78/18.78	18.70/18.70
జనవరి	18.84/18.84	18.75/18.75
మధ్యరకము హాజరు	19.92	19.86
March (Highest)	18.88 at	18.08
,, (Lowest)	18.23 at	10.05

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఫిబ్రవరి 11.—

వెనుకటి ముగింపు నేటిముగింపు

టి. టి. న్యూయార్కు లండను బిల్లు	4.03¾ — 4.03¾

కొలంబో రబ్బరు

కొలంబో, ఫిబ్రవరి 11:—

షీటు రబ్బరువెల పౌండు	55 సెంట్లు.
క్రేప్	56 ,,

నిన్నటి ముగింపు వెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బారువ 1-కి)	రూ. 42/50
కొబ్బెరనూనె (యఫ్. ఓ. బి. టన్ను 1-కి)	రూ. 550/00

(నామకం) (ఆ. ప్రె)

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఫిబ్రవరి 11:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ప్రస్తుతపు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:

బ్రోచ్ (గ్రాత్తపఏప్రిల్-మే 1942)		183-8-0
,,	,,	183-12-0
,,	జూలై-ఆగస్టు	192-12-0
ఉప్రా	(మార్చి-1942)	143-12-0
,,	,,	144-0-0
,,	మే	148-8-0
,,	(జూలై)	152-0-0
బెంగాల్	(మార్చి-1942)	122-0-0
,,	మే	125-0-0
,,	జూలై	127-8-0
బ్రోచ్ ఏప్రిల్-మే అత్యధికధర		183 12 0
,, ,, అత్యల్ప ధర		176 8.0

దూదిధర అనుకొన్నదానికంటే తక్కువగా ప్రారంభమై దేరంలేనిదానివల్ల మరింత తగ్గెను. ధరలు మళ్లీ కొంతమేరకు పెరిగి ముగింపు వేళకు నిలుకడతో నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, ఫిబ్రవరి 11

గోరుచుట్టలు	(మే)	రూ 6.14.0
అవిశెగింజలు	(మే)	రూ 9 0.9

వేరుసెనగ మార్కెటు మూసుబడెను.

(ఆ. ప్రె.)

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఫిబ్రవరి 11:—

స్టాక్ ఎక్స్ఛేంజిధరలు మందంగా మార్పు లేకుండెను. వేరం స్వల్పంగా జరిగెను. ఇంజనీరింగు షాటాలు గవర్నమెంటు సెక్యూరిటీలు ధరలు మరింతతగ్గెను.

ధాన్యపు మార్కెటు

మదరాసు, ఫిబ్రవరి 12:—

సుగంధి ఎక్స్ట్రా	218	14-12-9	14-14-9
డిటో	218	14-4-9	14-6-9
డిటో	218	12-8-9	12-10-9
కస్టమ్ యెక్స్ట్రా	218	14-10-9	14-12-9
బజారుసూకలు	218	పౌ 12-4-9	12-8-9
రామనాథపురం బియ్యం	55	18-0-9	18-2-9
మిల్చర్	(160 పౌ)	9-12-9	9-14-9
కుర్దాకోడు	160	10-8-9	10-12-9
బొపామణి	160	11-6-9	11-8-9
పండిపప్పు (గ్రా)	200	13-10-9	
పంచదార సెనగలు	205	13-2-9	13-8-9
,, సెనగపప్పు	215	15-6-9	15-8-9
హంగుస్తాన్ సెనగలు	205	12-2-9	12-4-9
,,	215	14-12-9	14-14-9
స్త్రీమరు మైదావండి	216	18-2-9	18-4-9
అలచందలు	59	పౌ 13-8-9	13-10-9
పచ్చ పెసలు	210	16-4-9	

వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

పవరను 1-కి (బోరుసరు)		84-9-0
పవరను 1-కి (బిల్లరధర)		84 10-0
మింటుబార్ గోల్డు తులా 1-కి (రూ)		48 2 0
,, ,, (పౌ)		48.8-0
గోల్డుబిస్కెట్ తులము 1-కి		47 10-0
నీటు వెండి తులము 150-కి (రూ)		70 12 0
వెండి ,,	(పౌ)	64 12 0
వెండి తులం	1-	0-11 8

వేరుసెనగలు

చెన్నపురి, ఫిబ్రవరి 12:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డ సం)		
మెషీన్ పప్పు ఆఫ్రికురకం	31-8 0	8-10-0
స్థానిక రకం		
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కొండి 500 పౌండ్లు గలది 1-కి) వెల చెక్కురకం		
కోలారీ	69-0-0	70-0-0
ఎక్స్పెల్లర్		
మెంగాయనూనె కొండి పెనాంగ్ 600 పౌండ్లు గలది వెల కొలంబో	88-0-0	90-0-0
అనుదినము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌండ్లు గలది 1-వ రకం	81-8-0	

చక్కెర ధరలు

మ్యూరీ	84-8-9
కొయ్యూరు	88-12-9 84 4-9
కొయ్యూరు	స్టాకులేదు
నాయర్నకోట	84 0-9

రైళ్ల రాకపోకలు

(1-10-41 నుండి)

సెంట్రల్ యం. యస్. యం. రైల్వే

లండ్లపెరు	బయలుదేరువేళ
కలకత్తా మెయిలు	రా. 8 15 ఉ. 8 15
గ్రాండుట్రంకుఎక్స్ప్రెస్	ఉ. 7 30 రా. 6 55
మ్రాసు ప్యాసింజరు	రా. 8 30 ఉ. 11 45
కావలి ప్యాసింజరు	మ. 12 40 మ. 2 55
బొంబాయి మెయిలు	రా. 8 50 ఉ. 6 5
,, ఎక్స్ప్రెస్	ఉ. 8 15 సా. 5 40
రాయచూరుప్యాసింజరు	ఉ. 9 25 సా. 4 5
తిరుచినాపల్లి ప్యాసింజరు	— ఉ. 9 45
డిటో	— రా. 9 45
బెంగ్లూరు మెయిలు	రా. 9 30 ఉ. 6 20
బెంగ్లూరు ఎక్స్ప్రెస్	మ. 12 50 మ. 2 30
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 20 రా. 8 20
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40 ఉ. 5 40
జోలార్పేటప్యాసింజరు	మ. 12 55 మ. 2 15
అగ్రహారం కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30 —
అగ్రహారం ప్యాసింజరు	సా. 6 25 —

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్ప్రెస్	రా. 9 15 ఉ. 6 35
మలబార్ ఎక్స్ప్రెస్	రా. 8 0 ఉ. 7 15
ఎగ్మూరు	
ఇండోసిలోను ఎక్స్ప్రెస్	రా. 8 45 ఉ. 6 35
మెట్టూరుప్యాసింజరు	ఉ. 7 25 రా. 7 5
తిరువేంద్రం ఫా॥ప్యా॥	రా. 9 15 ఉ. 6 20
కార్డులైను	
తిరుచినాపల్లి ఎక్స్ప్రె	రా. 10 0 ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ప్యా॥	— — మ. 2 50
తిరువేంద్రం ఎక్స్ప్రెస్	రా. 7 55 ఉ. 7 0
ధనుష్కోటి ఫా॥ప్యా॥	ఉ. 11 20 మ. —
,, (నెం. 25) ,,	— ఉ. 7 45
బీచి	
కంజీవరం ప్యాసింజరు	ఉ. 6 27 ఉ. 9 30
,, ,,	మ. 1 33 సా. 5 45
,, ,,	సా. 6 2 రా. 9 6
చెంగల్పురం ప్యాసింజరు	రా. 8 26 ఉ. 11 2

మదరాసు రేడియో

(14-2-1942)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. సంగీతం లేదా వర్తమానవిషయాల ప్రసంగం. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ కోటా రామకృష్ణయ్య (ఫిడేలు) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం 1-0 గం. శ్రీ కోట రామకృష్ణయ్య (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీమతి కె ప్రసారం (తెలుగు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 3-0 గం. ముగింపు.

(331 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (ఇంగ్లీషు) 4-30 గం. యూరోపియను సంగీతపు రికార్డులు 5-0 గం. శ్రీమతి ఆర్. బి. లక్ష్మీదేవి (గాత్రం) 5-45 గం. శ్రీ కే. వి. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రోతలనుండి లేఖలు. 6-5 గం. యుద్ధగతి (నాటిక) 6-30 గం. శ్రీమతి ఆర్. బి. లక్ష్మీదేవి (గాత్రం) 7-0 గం నా అభిమాన గ్రంథకర్త (తెలుగు ప్రసంగం) 7-10 గం. శ్రీ కే. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం) 7-25 గం. వాణిజ్య వార్తలు 7-30 గం. తెలుగులో వార్తలు. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. శ్రీ కారైకుడి సాంబశివయ్యగారు (గాత్రం) 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. మన బలాధిక్యతే, నాకాబలంగూర్చి ఆంగ్లమున ప్రసంగం. 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. యూరోపియను సంగీతం. 10-30 గం. ముగింపు.

(60-98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(87.84 మీటర్లు) సా. 6-0 గం. నుండి 7-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 7-45 గం. నాగస్వరం రికార్డులు. 8-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. యూరోపియను సంగీతం 9-45 గం. నుండి 9-55 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-55 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-0 గం. నుండి 10-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు) ఉదయం 7-30 గం. గ్రామఫోను రికార్డులు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ పి. యం. ముత్తయ్యపిళ్లై (ఫిడేలు) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము మధ్యాహ్నం 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ పి. యం. ముత్తయ్యపిళ్లై (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. శ్రీ పి. యస్. శివరామకృష్ణన్ (గాత్రం) 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారము. సాయంకాలం: 5-0 గం. శ్రీ పి. యస్. శివరామకృష్ణన్ (గాత్రం) 5-45 గం. తమిళప్రసంగం. 5-50 గం. భజన రికార్డు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. గ్రామీణులకై ప్రసారం 6-30 గం. మదరాసులో వలె. 7-0 గం. సుధుర మణిఅయ్యరు రికార్డులు. లేగా వర్తమాన విషయాల ప్రసంగం. 7-15 గం. యుద్ధసహాయప్రయత్నంగూర్చి తమిళమున శ్రీ టి. డి. మీనాక్షిసుందరం ప్రసంగం. 7-50 గం. ప్రకటనలు, తాళవాద్యకచ్చేరి. 7-45 గం. తమిళమున వార్తలు. 8-0 గం. మదరాసులో వలె. 9-15 గం. లీలా చిట్నిస్ రికార్డు 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. గ్రామఫోను రికార్డులు. 9-55 గం. బి. బి. సి. ప్రసార శ్రవణం. 10-0 గం. ముగింపు.

క్రిమినల్ సెషన్సు:

మోసపు నేరము

(న్యా॥ లక్ష్మణరావు)

ఫిబ్రవరి 10:—

ఎం. రాజబాదర్ అనువానికి ఏడాది కఠినశిక్షను న్యాయమూర్తి విధించిరి.

గత సెప్టెంబరు 12 వ తేదీన వి. ఎస్. రాజగోపాలన్ కంపెనీ వారిదని ఒక ఇండెంటు చూపించి పి. ఆర్. అండ్ సన్సు వారినుండి ఒక గ్రామఫోనును ముద్దాయి తీసుకొనెనని నేరము మోపబడెను.

ముద్దాయి నేర మొనర్చెనని జ్యూరీవారు శక్రీనముగ నిర్ణయించిరి.

మదరాసు హైకోర్టు:

నావికాధికారిగ నటించిన నేరము

భారతరక్షణ నిబంధనలక్రింద కేసు

రిపిజను పిటిషను అడ్మిటు చేసుకొనబడెను

(న్యా॥ హార్వెల్)

చెన్నపురి, ఫిబ్రవరి 11:—

విశాఖపట్నంజిల్లా సెమన్సజడ్జి చే నావికాధికారిగ నటించి ప్రజల మోసపుచ్చిన నేరమునకు భారతరక్షణ నిబంధనలక్రింద రెండు సంవత్సరములు కఠిన శిక్ష విధించబడిన గుంటూరుజిల్లా వాస్తవ్యుడైన ఒత్తూరు వరప్రసాదరావుతరపున దాఖలు చేయబడిన రిపిజను పిటిషనును న్యాయమూర్తి నేడు అడ్మిటు చేసుకొనిరి.

కేసు వివరములు

ప్రాసిక్యూషనువారి కథనమిట్లున్నది:— ముద్దాయి గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా పాకాలపాడు గ్రామ వాస్తవ్యుడైన కమ్మవులమున జన్మించినవాడు. ఇతడు 19 ఏండ్ల ప్రాయము వాడు. ఇతడు ధరణికోట సీతారామాంజనేయస్వామి అనువానితో సహా 19-4-41 వ తేదీన మద్రాసునుండి కలకత్తానగరము మెయిలులో మొదటి తరగతిలో ప్రయాణము చేసి వాల్తేరు స్టేషనులోదిగి రాయల్ ఇండియన్ నావల్ వలంటీర్ రిజర్వులో లెఫ్టినెంటుమాదిరి కాకి దుస్తులు ధరించి, భారతప్రభుత్వము వారి సర్వీసులో పనిచేయుచున్నానని చెప్పి, ప్రజలను మోసపుచ్చుదలచి భారతరక్షణ నిబంధనలు 48 (1) ఎ, (4) 46, (2) ఎ (3) నేర మొనర్చెననియు, మరియు భారతప్రభుత్వ రక్షణకార్యదర్శి తనను రాయల్ ఇండియన్ నావల్ వాలంటీరు రిజర్వులో లెఫ్టినెంటుగ నియమించుచు, ఫిప్తుకమాండరు లో నుంచినట్లు మోసపుడాక్యుమెంటును చూపి ఇండియన్ పీనల్ కోడ్ 471, 466 సహా నేర మొనర్చెననియు తెలుపబడెను. రెండవ ముద్దాయి మొదటిముద్దాయికి సదరు నేరములో సహాయము చేసెనని నేరము మోపబడెను. మొదటి ముద్దాయిని ఒక ఆడమనిషితో నూ పిల్లతోనూ చామర్స్ కోర్టు స్టేషనులో కనిపించి, వాల్తేరు స్టేషనులో అనువరించి అతనిని ప్రశ్నించి ఇద్దరిని అరెస్టుచేసిరి. ఇతను నావికాధికారి అని భ్రమపడి వారిలో తాలూకా మేజస్ట్రేటు కూడా గలడు. వీరిరువురిపైనైన తెలిపినట్లు భారతరక్షణ నిబంధనల క్రింద నేరము మోపబడెను. విశాఖపటణం బ్యాడివిజనల్ పసుకాసు మేనేజరుగా సెమన్సుకు పంపెను. క్రింతి రెండు కోర్టులందును మొదటి ముద్దాయి నేరము చేయలేదనెను. సెమన్సుజడ్జి మొదటి ముద్దాయిని నేరస్థునిగ ఎంచి రెండేండ్లుకఠినశిక్ష విధించెను. రెండవ ముద్దాయి నేరము చేయలేదని విడదలిచేసెను. వానిపై మొదటి ముద్దాయి తరపున హైకోర్టులో తండ్రి రిపిజను పిటిషను దాఖలు చేసెను.

నేడు అడ్మిషను సమయమున ముద్దాయి సూర్ల్ పై నల్ ఫలితము ఇచ్చి నావికాధికారుల పరీక్షకు హాజరుకాలేదు గాని ఉత్తీర్ణుడు గాలేకపోయెనని యూ, అతడు నటించిన విధము యుక్తము గాకపోయినను, ఎవరిని మోసముచేసి స్వలాభమునకు ప్రయత్నించదలంచలేదనియు, అధికారుల యుద్ధారంభము నుండియు వైద్యశాలలో చేరుటకు యుద్ధము ప్రారంభమైనప్పటి నుండి కోరదని ప్రోత్సహించుచుండెననియు అతనికి దురుద్దేశములేదనియు, రెండు కోర్టులందును నేరము ఒప్పుకొనెననియు అతడు అలవర్తించకుండ తండ్రి చూచుకొనెననియు ముద్దాయి తరపున తెలుపబడెను.

న్యాయమూర్తి సదరు పిటిషనును అడ్మిటు చేసుకొనిరి.

శ్రీ ఎ. ఎస్. శివకామినాథన్ అప్పీలెంటు తరపున వాదించిరి.

* * *

భారతరక్షణ నిబంధనలక్రింద కేసు

రిపిజను నిరాకరణ

(న్యా॥ హార్వెల్)

భారతరక్షణనిబంధనలక్రింద శిక్ష విధించబడిన శ్రీజలధి పార్థసారథితరపున దాఖలు చేయబడిన రిపిజను పిటిషనును తీసుకొన న్యాయమూర్తి నిరాకరించిరి.

కృష్ణాజిల్లా ఇందుపల్లి వాస్తవ్యుడైన ముద్దాయి గత జూలైమాసములో గుంతకల్ స్టేషనులో ఆంధ్రరాష్ట్రకమ్యూనిస్టుపార్టీ సర్క్యులర్లను విద్వేషపత్రములను కలిగియున్నందులకు అరెస్టుచేయబడి, భారతరక్షణనిబంధనలక్రింద నేరము మోపబడెగా అనంతపురంజిల్లా సెమన్సజడ్జి సదరు నిబంధనలక్రింద రెండేండ్లు కఠినశిక్షను విధించిరి దానిపై ప్రస్తుతి రిపిజు పిటిషను వచ్చెను.

న్యాయమూర్తి సదరు పిటిషనును కొట్టివేయుచూ, కేసులోని నివిషయములు ముద్దాయి నేరస్థుడని తెలుపుచున్నవనియు, అతనికి విధించబడినశిక్ష తీవ్రమైనదే అయినను ఎంత శిక్ష ఇవ్వయుక్తమో నిర్ణయించుటకు జడ్జికి తెలిసియుండునని యూ, అందు మూలమున తాము జోక్యముకలుగజేసుకొన నిరాకరించుచున్నామనిరి.

శ్రీ ఆర్. వెంకట్రామన్, శ్రీ ఎస్ విశ్వనాథన్ పిటిషనరుతరపున వాదించిరి.

మోటారుకారులు కావాలి

ఎ. ఆర్. పి. పనులకిస్తే నష్టపరిహారం యిస్తారు

ప్రభుత్వప్రకటన

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మోటారుకారు స్వంతదారులు తమ మోటారులను విమానదాడి రక్షణ పనులకు యివ్వవలెనని కోరుచు ప్రభుత్వంవారు పత్రికలద్వారానూ, ఆటో మొబైలు సంఘం ద్వారానూ విన్నపం ప్రకటించిరి. ప్రభుత్వ చికిత్సదళాల ఉపయోగార్థం వాటినికోరిరి. ఎక్కువగ మోటారులు రాలేదు.

మొదటి విన్నపంలో మోటారు యజమాని తమ కారులయిచ్చి తామే వాటిని నడుపుకోదలచినచో ఎ. ఆర్. పి. శిక్షణ పొంది యుండాలని మరియు విధినుల చేత కాబోలు దొక్కువమంది మోటారు లివ్వలేదు. ఈ మరుగు యిపుడు తీసివేయబడింది. ప్రభుత్వంవారు తిరిగి మోటారులను కోరుచు, మోటారులను ఎరవిచ్చిన వారికి ఎ. ఆర్. పి. పనిలో నున్నపు డాక్టారులకు నష్టం కలిగితే పరిహార మొసంగబడునని తెలుపగోరుచున్నారు

కారు నాశనమయినా చెడినా, మోటారు ఇంజనుకెన్నుకంపెనీ సెట్లమేటు నియమాల ప్రకారం క్లెయిము ద్రవ్యమొసంగబడును. ఆ కారులు సామాన్యంగా భీగా చేయుబడినా, చేయబడకపోయినా నష్టపరిహార మొసంగబడును.

కారు యజమాని స్వయంగా నడుపక, నడిపేవారుని పంపినపుడుకూడ డైవరుకైన గాయములనష్టంకూడ, భీమాకంపెనీ విధానం ప్రకారమే ప్రభుత్వంవారే భరింతురు.

ఎరవివ్వబడిన మోటారులకు ప్రాక్టీసు సమయమున చిన్నవాటికి ఆ సమయమున కనీసము ½ గాలను పెద్దవాటికి 1 గాలను పెట్రోలు ఒసంగబడును. నిజంగా దాడి జరిగినపుడు ప్రాక్టీసు సమయంలోకన్న రెండింతలు ఒసంగబడును.

గద్దెరంగయ్యనాయుడుగారు

మద్రాసు ఫిబ్రవరి 11:—

శ్రీ గద్దెరంగయ్యనాయుడుగారు, ఎం. ఎల్. ఎ. కార్పొరేషను సభ్యులు కిమ్ముల పోయినందున పరామర్శక స్వగ్రామమునకు రెండు మూడురోజులలో పోయి తిరుగుదినములు మదరాసులో నుండజాలవందుకు ఓటరులు క్షమాపణ వేడుచున్నారు.

గవర్నరు యుద్ధనిధి

మదరాసు గవర్నరుగారి యుద్ధనిధికి 11 వ తేదీన రూ 51,304-8-0 వసూలయింది. విశాఖపట్నం జిల్లా అత్యధికంగా రూ 46545-5-5 ఒసంగెను. దీనితో మొత్తం రూ 1,87,61,384-5-6 అయింది.

రూపవాణి

(జన్మదినసంచిక)

సంపాదకుడు: అరొండ వెంకటేశ్వరరావు గారు. కార్యస్థానము: 1/9 ఫ్రాన్సిస్ జోసెఫ్‌వీధి, మ. టి. మద్రాసు. 70 పుటలు. వెల మూడణాలు.

తెలుగుఫిలింపరిశ్రమాభివృద్ధికి అహర్నిశలూ, దాపరి క్రమమైన పద్ధతులతో దిద్ది తీర్చడానికి అనువైన సూచనలనుచేస్తూ రెండు సంవత్సరాలుగా పాటుపడుతూవున్న 'రూపవాణి' నిర్విఘ్నంగా మూడవయేట ప్రవేశించిన సంతోష సమయంలో నిర్వాహకు లీసంచికను వెలువరించినారు. ప్రస్తుత భీమనాల్లక్ష్మపరిస్థితులలో ఇటువంటి ప్రత్యేక సంచికను మామూలు అందచందాలతో యథోచితంగా తయారుచేసిన నిర్వాహకుల పరిశ్రమ స్తుతనీయమైయున్నది. ఫిలింపత్రికకాబట్టి ఫిలిం వ్యాపారే ప్రాముఖ్యం వహించినా మహిళాసమస్యలుకూడా కొన్ని ఇందులో చర్చింపబడినాయి. జనసామాన్యపు అభిరుచిని అర్థమవానికికాబోలు రెండుకథలు కూడ చేర్చబడినాయి. ఫిలింవ్యాపారాన్లో ఫిలింపరిశ్రమకు సంబంధించిన అనేక విషయాలు చర్చింపబడినాయి. తెలుగు సాంఘికచిత్రాల సింహావలోకనం చేయబడింది. ఫిలిం పరిశ్రమ పుట్టుపూర్వోత్తరాలు నిరూపింపబడినాయి. ఆ హత్య: ఈ సంచిక ప్రత్యేకతను నిలుపుకొన్నది.

జీవితపు ఖర్చులు పెరిగిపోయిన యీ దినములలో

గ్లాక్సో

ఇంకను బిడ్డలకు మిక్కిలి పోడిమి గల ఆహారమై యున్నది.

మీరెల సన్నముగాను అందముగాను ఉండగూడదు

అందము చర్మము పైభాగమునే గాక రక్తనాళములవరకు అంటియున్నది. అందమైన కండ్లు, ఆ ముఖలావణ్యము లోపలి ఆరోగ్యము వల్లనే కలుగును. లోపలిఆరోగ్యమునకు, మర్మము బైల్‌బీన్స్.

కాబట్టి మీకు లావణ్యయుతమైన మనోహరమగు స్వరూపకము కావలెనని కోరునెడల, సర్వకాలములయందు ఆరోగ్యముగా నుండవలెనని యిచ్ఛగించునెడల, ప్రతిరాత్రియు రెండు బైల్‌బీన్సు పుచ్చుకొనవలెనను మాత్రమును అనుసరించుడు.

ప్రతిరోజు 1,000,000 బైల్ బీన్సులకుపైగ అమ్మబడుచున్నవి. సుందుల వర్తకులందరు బైల్ బీన్సును సీసా రూ 1/- వ అమ్ముదురు. ఉచితమైన నాలాపిల్లకు వ్రాయుడు. పోస్టేజికి ఒక అణాబిళ్లకూడ పంపుడు.

ఏజంట్లు:— దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయుపద్ధతి:— బైల్ బీన్సు శుద్ధమైన దుంపపదార్థములనుండి తయారుచేయుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవించవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుద్ధపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును.

BILE BEANS

బైల్ బీన్సు మీకు ఆరోగ్యమును, సుఖమును, అందము నిచ్చును.

మీ నాన్నగారు మీకు రాగమునకు

కాంతి

వాయిలెట్ సోపు

5

SUNLIGHT OIL MILLS LIMITED

55

సంబంధపడుదురు

పార్టీబాను జపానువశమగుట

ఆంధ్రపత్రిక

సింగపూరు క్లిష్టపరిస్థితులు

అక్షరాజ్యాల ప్రతికూలప్రకటన

భారతదేశము ఏహేతువాతో సంతకము చేసినది

భారతశాసనసభలో ప్రశ్నలవర్షము

ప్రత్యుత్తర మొసంగజాలని ప్రశ్న లని ప్రభుత్వసభ్యుని విసుగుమాట

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

భారతీయ ప్రభుత్వస్థాపనమునకు సంబంధించిన తీర్మానము విషయమై జోషీగారు ముస్లిమ్ సభ్యులతోను, సభానాయకుడగు ఆసేగారితోను సంప్రదించుచున్నారు. ఇందువిషయమై అందరుకలిసి ఒక ప్రజాకీయతయారు చేయజాలకపోవుటవలన, తీర్మానముపై చర్చ ఉపయోగకరముకాదను ఉద్దేశ్యముతో జోషీగారు తీర్మానమును ప్రస్తుతము ఉపసంహరించుకొనదల్చునని తలచుచున్నారు. నేడు సభ కొద్దికాలముమాత్రమే జరిగెను. చర్చలు అంత ఆకర్షణీయముగా గూడలేవు. సభలో 25 మంది ప్రజాప్రతినిధి సభ్యులుకూడ లేకుండిరి.

వాషింగ్టనులో జరిగిన అక్షరాజ్య ప్రతికూల ప్రకటనలో భారతదేశసంతకము విషయమై సభ్యులు విదేశాంగ వ్యవహారముల కార్యదర్శి కాంగోగారిని ప్రశ్నలతో తిప్పుచెట్టినప్పుడు సభ కొంచెము రంజకముగా నుండెను. ప్రత్యేకముగా సంతకము చేయుటకు భారతదేశమునకు అధికారము కలదా యని జోషీగారడిగిరి. భారతదేశము స్వతంత్రదేశముగా సంతకముచేసెనా లేక బ్రిటిషు లోబడిన దేశముగా సంతకముచేసెనా యని ముస్లిమ్‌సభ్యుడు ప్రశ్నించెను. ప్రభుత్వ సభ్యులు ప్రత్యుత్తర మొసంగక పోవుటచే ప్రత్యుత్తర మొసంగజాలని ప్రశ్నలు అని కాబోయ్‌గారనిరి. సభవారు నవ్విరి. కాంగోను సభ్యులు తిప్పలుపెట్టుటచూచి, ఒకానొక సమయమున అధ్యక్షుడు జోక్యముకలిగించుకొని, ప్రశ్నల నాపవలసివచ్చెను.

సీలు చేసిన గుడ్డసంచులలో శుభ్రముగా నుండును.

STANES NILGIRI COFFEE ROYAL EXTRA BULL MARK S&Co TRADE

Stanes

స్టేన్సు

శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి కాఫీ

మా నీలుచేయబడిన గుడ్డసంచి ప్యాకింగువలన, సుష్టమైన కాఫీ విత్తులను పప్పుచేయకలుగుచున్నాము. మంచివి, పగిలిపోవు. మొత్తము తూకములో పరిగణించును మీరు స్టేన్సుకు ఆర్డరయిచ్చినచో, మోసపోరు. మీరు ముంచి కాఫీని పుచ్చుకొనదల్చిన, గాలినున్న ప్లాకెట్టులకర్డ 3 లేక 7 పౌండుల సంచిని కొనుడు 10 పౌండ్లు, 30 పౌండ్లు గోని సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయి దక్షిణపు వైపునను గల ఏజీంట్లవద్ద కైనను ప్రత్యేకముగా ఆలితముగా నెలవరిచేయబడును

10 పౌండుల బస్తా గోనె సంచిలో కాఫీ గింజలు	రు 8 3 0
[illegible]	6 13 0
[illegible]	6 7 0
30 పౌండ్ల గోనె సంచిలో కాఫీ గింజలు	
[illegible]	21 12 0
[illegible]	17 12 0
[illegible]	16 10 0

వి. స్టేన్సు అండ్ కో. లిమిటెడ్.,

[illegible]

లిమిటెడ్, కోయంబత్తూరు.

[illegible]

12 అండ్ 13 [illegible], మద్రాసు

అక్షరాజ్య ప్రతికూల ప్రకటన

ఢిల్లీ, ఫిబ్రవరి 11:—

అక్షరాజ్యములకు ప్రతికూలముగా అమెరికాలో సంతకమైన ప్రకటనపై భారతశాసనసభలో నేడు గోవిందదేశముఖ్‌గారు ప్రశ్నలు వేరి.

కాంగోగారి ప్రత్యుత్తరము

విదేశాంగ వ్యవహారముల కార్యదర్శి కాంగోగారు ఈ క్రిందివిధముగా ప్రత్యుత్తరమిచ్చిరి:—

ప్రకటనలోని మరతులను బ్రిటిషుప్రభుత్వముద్వారా ఇండియా ప్రభుత్వమువారికి తెలియుచునియుండిరి. ఆ మరతులను ప్రభుత్వమువారు సామాన్యముగా సంగీకరించుచున్నారు. అట్లాంటిక్ ఛార్టరుకు అనుగుణముగా, సంతకముచేసిన వారందరు యుద్ధములో తమ తమ దేశముల సంపత్తిని కలియదీసికొను కొరకు, ప్రత్యేకసంధి చేసికొనకుండు విషయము ప్రకటనలో వాగ్దానములు కలవు. సంతకముచేసిన దేశముల రాజ్యాంగవిధానము విషయమై దానిలో నేమియుండలేదు.

దేశముఖ్‌గారు: సదరు సంధి సమీపించిన భారతదేశము వహించిన బాధ్యతను నిర్వహించుట కెట్టిచర్యలు గైకొనుచున్నారు?

కాంగో: యుద్ధములో గెల్చినట్టి యును, మరొక ప్రభుత్వముతో చేరియున్నట్టి ప్రభుత్వ మెట్టి చర్యలు గైకొనదలచునో అట్టి చర్యలన్నిటిని గైకొనుచున్నాము.

జోషీగారు: భారతదేశము ప్రత్యేకముగా అనగా బ్రిటిషుతో కలిసిగాక, వేరుగా ఒక సంధిపత్రములో సంతకము చేయవలసునా? ఏ సంధిలోనో భారతదేశముయొక్క సంతకమున కేమి ప్రాముఖ్యము కలదు

కాంగోగారు: గౌరవనీయ సభ్యుడు ఆత్రపడుచున్నాడని తలతును (నవ్వు).

సర్దార్ శాంతసింగు: భారతదేశముయొక్క సంతకముల విషయమై భారతశాసన సభ అభిప్రాయము మాత్రమే గాని, మరే ప్రజాప్రతినిధి సంస్థయొక్క అభిప్రాయముగాని కోరియుండిరా?

కాంగోగారు:—ఇందు విషయమై భారతశాసనసభ యప్పుడు తమ అభిప్రాయమును ప్రకటించుచున్నట్లున్నది (నవ్వు).

మౌలానా జఫరాలీ:—స్వతంత్రదేశంగా భారతదేశము సంతకముచేసెనా? లేక బ్రిటిషు కుట్రలోబడిన దేశముగా సంతకముచేసెనా?

అజబూరాలీ:—సంతకము చేయవలసినదని సర్ బాజ్‌పాయ్‌గారిని కోరినప్పుడు ఇండియాకెట్టి ప్రతిపత్తికలుగునని ప్రభుత్వమువారు తెలిపిరి.

కాంగోగారు:—ప్రస్తుత యుద్ధమునకు సంబంధించిన చరిత్రాత్మకమగు నొక ప్రకటనలో భారతదేశ సంతకముండవలెనని ప్రభుత్వమువారు కోరిరి.

సర్దార్ శాంతసింగు:—అభిప్రాయములతో నిమిత్తములేకుండ, సంతకముల సంఖ్య హెచ్చింపదలచుచున్నారా?

ప్రత్యుత్తరములేదు.

అమెరికను మోటారుకంపెనీ

హోమా మోటారుకంపెనీ క్రిందివిధముగా చెప్పిరి:—

ఆరువు, కవులు బిల్లునుపరించి అమెరికను ప్రభుత్వమువారు భారతదేశములో నొక మోటారుకంపెనీని నెలకొల్పి, నిర్వహింపదలచుచున్నారు. అమెరికానుండి రస్తాకు వెళ్లు సప్లయిలను బాగుగా నుపయోగించుట ఈ కంపెనీ యుద్దేశ్యము. మోటారు భాగములను సమకూర్చుట, మరమ్మతు చేయుట ఈ కంపెనీలో జరిగినను, స్వతంత్రముగా ప్రస్తుతులను నిర్మించుచుండ్యేయము లేదు.

ప్రశ్న:— స్వతంత్రముగా మోటారులను నిర్మించుయంత్రములు నెలకొల్పుటకు ప్రభుత్వమువారు ఆలోచన తెలిగియుండిరా?

ప్రత్యుత్తరము: యుద్ధ ప్రయత్నమునకు తోడ్పడుటకుచకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు.

(ఆ. ప్రె)

బ్రిటిషు వైఖరి

అట్లాంటిక్ ఛార్టరు

కు భారత శాసనసభలో ప్రశ్నోత్తరముల సమయమున అట్లాంటిక్ ఛార్టరు విషయమై సభ్యులు ప్రశ్నలవేయగా ప్రభుత్వపక్షమునకు ఆనేగారు ఈ క్రిందివిధముగా చెప్పి:—

భారతదేశము విషయమై బ్రిటిషుప్రభుత్వ పాలసీ అట్లాంటిక్ ఛార్టరుకు పూర్తిగా అనుగుణముగా నుండెనని ఇండియామంత్రి అనేకసార్లు చెప్పియుండెను. భారతదేశము నకు బ్రిటిషువారు కొంగియుండిన వాగ్దానములు స్వతంత్రముగా గావింపబడినను, అవి అట్లాంటిక్ ఛార్టరు నందలి ప్రధాన సిద్ధాంతములకనుగుణముగానుండెనని ఆయన చెప్పియుండెను. భారతి భవిష్యత్తు విషయమై బ్రిటిష్ ప్రభుత్వవైఖరికు అనుగుణముగానుండెనని కూడ ఇండియా మంత్రి చెప్పియుండెను. ఇండియా మంత్రి వివరణముతో సభవారు సంతృప్తిపడియుండవలెను

మలయాలో భారత సైనికులు తిరుగబడలేదు

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఖండాంతరశాఖ సభ్యుడు ఆనేగారి క్రింది విధముగా చెప్పిరి:—

తగినంత విమానసహాయము లేకపోవుటవలన మలయాయందలి భారత సైనికులు బ్రిటిష్ వారికి కురుతిరిగినవని వదంతులు ప్రబలియున్నట్లు ప్రభుత్వమువారికి తెలియదు. ఇట్టి వదంతులను శత్రువు వ్యాపింపజేయవచ్చు. గనుక ఈ క్రిందివిషయమును సభవారికి తెలియజేయుటకు నాకు అనుజ్ఞ యొసంగబడినది. ఇతర యుద్ధరంగములందువలె దూరప్రాచ్యము నందుగూడ భారతసైనికులు ధైర్యసాహసములతో పోరి, అనాదిగుండియు, భారత సైనికులకుగల ఖ్యాతిని నిలువబెట్టిరి. హాంకాంగులోగాని, మలయాలోగాని వారు గాయపడు తిరిగినగాని, శత్రుపక్షమున చేరినగాని చెప్పుమాటలు నిరాధారములు మాత్రమేగాక, శౌర్యధనులను భారత సైనికులకు అవమానకరముగూడ నైయున్నవి.

మరియొకప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఆనేగారటు చెప్పిరి:—

పినాంగు హైకమిషనరని చెప్పుకొనుచు కరవణముక్తు అనుచరిని జపానువారు పంపిన బ్రాడ్‌కాస్టుల నాధారము చేసుకొని పత్రికలు ప్రచురించిన వార్తను ప్రభుత్వమువారు నమ్మిరి. ఈవార్తవిజయం అబద్ధమని స్పష్టస్థితిలో ప్రభుత్వమువారు లేరు. ఏవను కరవణముక్తు భారతీయుడుగా నసపడలేదు.

బర్మాలోమరణించిన భారతీయులు

బర్మాలో శత్రు విమానదాడుల వలన నెంతమంది భారతీయులు మరణించిరో, ఎంతమంది గాయపడిరో తెలిసికొనుట కష్టముగానున్నది. ఏవను యిందు విషయమై ఫిబ్రవరి 17 తేదీన కొన్ని సంగతులు తెలిపెదను అని ఆనేగారు తెలిపిరి.

శ్రీ సర్ పి. రాఘవేంద్రరావుగారి మరణమునకు సానుభూతి

ఆరోగ్యశాఖ అడిషనల్ సెక్రటరీ సర్ పి రాఘవేంద్రరావుగారి మరణమునకై సభవారు సంతాపము తెలిపిరి ఆనేగారు తీర్మానమును ప్రతిపాదించుచు రావుగారిసామర్థ్యమును, కలమును ప్రశంసించి అధ్యక్షుడు రావుగారి కుటుంబమునకు సంతాపము తెలుపుచు మాటాడెను. ఇతరసభ్యులు మాటాడుగోరగా అధ్యక్షుడు అనుమతియొసంగలేదు

(ఆ. ప్రె)

జాతీయప్రభుత్వ నిర్మాణము

తీర్మానోపసంహరణము

యన్. యమ్. జోషీగారి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

జాతీయ ప్రభుత్వ స్థాపన విషయమై తాను ప్రతిపాదింపదలచిన తీర్మానమును ఉపసంహరించుకొనుచున్నట్లు ప్రకటించుచు, నేడు భారత శాసనసభలో జోషీగారి క్రింది ప్రకటన గావించిరి: —

ప్రస్తుత విషమ పరిస్థితులలో భారతదేశము బాగుగా రక్షింపబడ వలసినచో సంపూర్ణముగ ప్రజాప్రతినిధి ప్రభుత్వ మేర్పడవలెననియు, యుద్ధ నిర్వహణకై భారతీయులు విషమత్యాగముతో హృదయ పూర్వకముగా తోడ్పడుటత్యవసరమనియు నమ్మి నా తీర్మానమునకు నేను నోటీసిచ్చియుంటిని. కాని గురుదృష్టవశమున, తీర్మానము నందలి సమస్యల విషయమై ఇండియా మంత్రియు, ఇండియా సహాయ మంత్రియు ప్రకటనలు చేసి ముందుగానే తీర్పు చెప్పియున్నారు. కనుక యిప్పుడు సభలో జరుగునర్చ కేవలము బడిపిల్లల చర్చవలె పరిణమించునేమోయని నేను భయపడుచున్నాను. నిరుపయోగమగు చర్చ ప్రారంభించి నేను సభవారి కాలమును గావింపకుండుటకు నేను నిశ్చయించితిని. సమయమున జాతీయప్రభుత్వము నేర్పరుపకుండుట, భారతదేశమునకు మాత్రమే గాక, బ్రిటెనుకు గూడ చాల ఉపద్రవకరమని నేను తలచుచున్నాను.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

తీర్మానమునకు, పరస్పరవిరుద్ధములగు నానేకసవరణలను ప్రతిప్రాంతపు ప్రభుత్వములు నోటీసిచ్చియుండిరి. ఈకారణముచేత తీర్మానమును ప్రతిపాదింపవలదని చాల మంది జోషీగారిని కోరిరి. (అ. ప్రె)

అటాంటిక్ ఛార్టరు నందలి ప్రధాన సిద్ధాంతముల కనుగుణముగానుండెనని ఆయన చెప్పియుండెను. భారతి భవిష్యత్తు విషయమై బ్రిటిష్ ప్రభుత్వవైఖరికు అనుగుణముగానుండెననుగూడ ఇండియా మంత్రి చెప్పియుండెను. ఇండియా మంత్రి వివరణముతో సభవారు సంతృప్తిపడియుండవలెను

మలయాలో భారత సైనికులు తిరుగబడలేదు

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఖండాంతరశాఖ సభ్యుడు ఆనేగారి క్రింది విధముగా చెప్పిరి:—

తగినంత విమానసహాయము లేకపోవుటవలన మలయాయందలి భారత సైనికులు బ్రిటిష్ వారికి కురుతిరిగినవని వదంతులు ప్రబలియున్నట్లు ప్రభుత్వమువారికి తెలియదు. ఇట్టి వదంతులను శత్రువు వ్యాపింపజేయవచ్చు. గనుక ఈ క్రిందివిషయమును సభవారికి తెలియజేయుటకు నాకు అనుజ్ఞ యొసంగబడినది. ఇతర యుద్ధరంగములందువలె దూరప్రాచ్యము నందుగూడ భారతసైనికులు ధైర్యసాహసములతో పోరి, అనాదిగుండియు, భారత సైనికులకుగల ఖ్యాతిని నిలువబెట్టిరి. హాంకాంగులోగాని, మలయాలోగాని వారు గాయపడు తిరిగినగాని, శత్రుపక్షమున చేరినగాని చెప్పుమాటలు నిరాధారములు మాత్రమేగాక, శౌర్యధనులను భారత సైనికులకు అవమానకరముగూడ నైయున్నవి.

మరియొకప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు ఆనేగారటు చెప్పిరి:—

పినాంగు హైకమిషనరని చెప్పుకొనుచు కరవణముక్తు అనుచరిని జపానువారు పంపిన బ్రాడ్‌కాస్టుల నాధారము చేసుకొని పత్రికలు ప్రచురించిన వార్తను ప్రభుత్వమువారు నమ్మిరి. ఈవార్తవిజయం అబద్ధమని స్పష్టస్థితిలో ప్రభుత్వమువారు లేరు. ఏవను కరవణముక్తు భారతీయుడుగా నసపడలేదు.

బర్మాలోమరణించిన భారతీయులు

బర్మాలో శత్రు విమానదాడుల వలన నెంతమంది భారతీయులు మరణించిరో, ఎంతమంది గాయపడిరో తెలిసికొనుట కష్టముగానున్నది. ఏవను యిందు విషయమై ఫిబ్రవరి 17 తేదీన కొన్ని సంగతులు తెలిపెదను అని ఆనేగారు తెలిపిరి.

శ్రీ సర్ పి. రాఘవేంద్రరావుగారి మరణమునకు సానుభూతి

ఆరోగ్యశాఖ అడిషనల్ సెక్రటరీ సర్ పి రాఘవేంద్రరావుగారి మరణమునకై సభవారు సంతాపము తెలిపిరి ఆనేగారు తీర్మానమును ప్రతిపాదించుచు రావుగారిసామర్థ్యమును, కలమును ప్రశంసించి అధ్యక్షుడు రావుగారి కుటుంబమునకు సంతాపము తెలుపుచు మాటాడెను. ఇతరసభ్యులు మాటాడుగోరగా అధ్యక్షుడు అనుమతియొసంగలేదు

(ఆ. ప్రె)

దుకాణములందలి పనివారికి సెలవులు

భారతశాసనసభలో ప్రభుత్వ బిల్లు

ప్రజాప్రతినిధుల విమర్శలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:—

దుకాణములు, వాణిజ్యసంస్థలు, కాఫీ హోటళ్లు సినిమాలయందలి పనివారికి ప్రతివారము సెలవు లిచ్చుటకు కార్మికశాఖ కార్యదర్శి ప్రయర్‌గారు నేడు భారతశాసనసభలో నొకబిల్లు ప్రతిపాదించిరి. ఈ బిల్లు సెలెక్టు కమిటీకి పంపబడెను.

ప్రయరుగారి ప్రతిపాదనము

బిల్లును ప్రతిపాదించుచు ప్రయరుగారిట్లు చెప్పిరి:—

బిలుగజెట్టులో ప్రకటింపబడియుండెను. కార్మికశాఖామంత్రుల సభవారుగూడ బిల్లును సర్వాంగీకరియుండిరి. ఈ బిల్లుకంటెగూడ అభివృద్ధిదాయకములగు బిల్లులు నాల్గురాష్ట్రములలో అమలులోనున్నవి ఇందలి మరతులను యితర రాష్ట్రములకుగూడ వర్తింపజేయుటకు బిల్లు అధికారమొసంగుచున్నది వాణిజ్యసంస్థలను బిల్లుండి తొలగింపలేనని ప్రభుత్వమువారు సెలెక్టు కమిటీలో సవరణ ప్రతిపాదింపగలరు. ఎందుకనగా వారములో నేడో ఒకరోజు వానిని మూసివేయవలెనని విధించుచో యుద్ధప్రయత్నమునకు ఆటంకము గలదు.

బిల్లుసమగ్రమైనది కాదు

జోషీగారిట్లు చెప్పిరి:—బిల్లు సమగ్రమైనదిగా లేదు పని కాలమును బిల్లు నియమించుటలేదు. పిల్లలు పనిచేయరాదని నిర్ణయించుటలేదు. దుకాణములు ఎప్పుడు తెరువవలెనో, ఎప్పుడు మూయవలెనో బిల్లులో లేదు బిల్లు పరిధిలోనికి యితరవృత్తులకు గూడ వర్తించునధికారము ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములకొప్పగించునది.

బొంకులయందలి పనివారికివారమున కొక రోజు సెలవుండవలెనని పర్‌హెన్రీడ్డీ గారు చెప్పిరి

బహిరంగముగా మాటలాడుచు, ఇందు విషయమై దేశము నిటికి శాసనముచేయుట పనికిరాదనియు, తమ పౌరుషమును పరించి, వ్యవహారమునకై తెచ్చినట్టి పని ప్రజల సౌకర్యముల ననుసరించియు, దుకాణములు, బొంకులు పులివ్వవలెనుగాని సెలవుదినములను ప్రభుత్వమువారు నిర్ణయింపరాదని చెప్పెను.

లాలా చమన్ లాల్ గారు మాట్లాడుచు, బిలును దేశమంతటికి వర్తింపజేయవలెననియు, ఇదివిషయమై రాష్ట్రీయ ప్రభుత్వములు యిష్టమువచ్చినట్లు చేయుట సంగీకరింపరాదనియు చెప్పెను.

మిల్లరుగారు మాటలాడుచు, ఇట్టి బిల్లులు నాల్గురాష్ట్రములలో నిదివరకే యుండెనని, అవి సంతృప్తికరముగానూ పనిచేయుచుండెనని యు, ఈ బిల్లు వానికి అడ్డుతగులరాదనియు చెప్పిరి

కార్మికశాఖ కార్యదర్శి ప్రత్యుత్తరము

కార్మికశాఖ కార్యదర్శి ప్రయరుగారు ప్రత్యుత్తర మొసంగుచు యిట్లు చెప్పిరి:-ప్రజలకు లాభకరముగానుండు సరళమైన ఒకచట్టమును పరిమితముగ కొంతమందికి వర్తించు సభికారము రాష్ట్రములకొప్పగించుచో మనము చాలదూరము పోయినవారమగుదుమని తలచితిమి. ఇదివరకు రాష్ట్రములయందు గావింపబడిన శాసనములకు ఈబిల్లు అడ్డురాదని నేను నాద్దారము చేయుచున్నాను

ప్రయర్ ప్రతిపాదన నెగ్గుట

బిల్లును సెలెక్టుకమిటికి పంపవలెనని ప్రయర్‌గారు గావించిన ప్రతిపాదనమును సభ సంగీకరించిరి.

తరువాత సభవారు పబ్లిక్ అకౌంట్సు కమిటీ నియామకము చర్చించిరి. [illegible] తేదీకి 1939-40 సం॥రము సంబంధించియున్న ఇందుపై చర్చ పూర్తిగాకనుపే సభ సమాప్తమయ్యెను రేపు సభ మామూలేశమైనపు ప్రజాప్రతినిధిసభ్యులు ప్రతిపాదించు బిల్లులపై చర్చజరుగును

ప్రతిపాదింపబడిన బిల్లులు

ప్రభుత్వ సభ్యులు నేడు సభలో ఈ క్రింది బిల్లులు ప్రతిపాదించిరి

ఇండియన్ పెట్రోలు ఆక్టును సవరించు బిల్లును, కార్మికుల నష్టపరిహార శాసనమును సవరించుబిల్లును, ఇండియన్ మర్చెంటు షిప్పింగు ఆక్టును సవరించు బిల్లు, కాఫీ పరిమితి, సరుకుతూకములను, అమ్మకమును నియమించు బిల్లు సర్ గంగాస్వామి మొదల్యార్ గారు ప్రతిపాదించిరి.

ఇండియన్ పీనల్ కోడ్డును సవరించు బిల్లు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు ప్రతిపాదించిరి.

ఇండియన్ మెడికల్ కౌన్సిలు ఆక్టును సవరించు బిల్లును, బొంబాయి సభ్యుడు మాస్టరు మీర్జా సహకారి ప్రగతి సంఘములను నియమించు బిల్లును సైఫన్ గారు ప్రతిపాదించిరి.

శరచ్చంద్రబోసు డిటెన్షను

ఎసెంబ్లీలో అడ్జోర్నమెంటు ప్రతిపాదన

మరికొన్ని అడ్జర్నుమెంటు తీర్మానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:—

అనంతరము, సభవారు అడ్జోర్నమెంటు ప్రతిపాదనముల విషయమై విచారణ జరిపిరి.

బోసు డిటెన్షను

శరచ్చంద్రబోసు డిటెన్షను విషయమై ఏ. సి. దత్తాగారు ప్రతిపాదింపదలచిన అడ్జోర్నమెంటు ప్రతిపాదనమునకు హోంమెంబరుసర్ రెజినాల్డుమాక్స్‌వెల్‌గారు అభ్యంతరము చెప్పిరి. సాధారణ న్యాయపరిపాలన క్రింద బోసుఅరెస్టుజరిగెననియు, ఇట్టిఉత్తరవుల విషయమై అడ్జోర్నమెంటు ప్రతిపాదనలు గావింపరాదని యిరువరకు అధ్యక్షుడు నిర్ణయించియుండెననియు ఆయన చెప్పెను.

అధ్యక్షుని నిర్ణయము

అడ్జోర్నమెంటు ప్రతిపాదనను సంగీకరించుచు అధ్యక్షుడిట్లు చెప్పెను: —

సాధారణ న్యాయపరిపాలనక్రిందకి యిదిరాదు 1818 సం॥పు మూడవ రెగ్యులేషను క్రింద అరెస్టయినవారి విషయమై సభవారు విచారించుచు అడ్జోర్నమెంటు ప్రతిపాదనల నంగీకరించుచు సాధారణ పరిపాలనము క్రింద అరెస్టుచేయబడు మేస్ట్రేటులు ముగ్గురు అధికారులు చేసిన అరెస్టు లేకుండ ఈ సందర్భమున ప్రభుత్వమే బోసును అరెస్టుచేసి డిటెన్షనులో నుంచినదని చెప్పుచున్నారు ఏదో ఒక శాసనముక్రింద తాము సర్వగైకారులమని ప్రభుత్వమువారనుచున్నారు. కాని ప్రభుత్వచర్యలన్నియు ఇండియా ప్రభుత్వ శాసనము ద్వారా లభించిన అధికారములను బట్టి చేయబడిన శాసనముల నుపయోగించుచున్నారు. కాని యిట్టి ప్రతిపాదనకడి ప్రత్యుత్తరము కాదు

ఉపసంహారము

ఈ నిర్ణయమునకు ఏ. సి. దత్తాగారు అధ్యక్షునికి కృతజ్ఞత తెలిపిరి. ఏవను ఈ విషయము ప్రభుత్వమువారి విచారణక్రింద నున్నదని తెలియుచునే తాను ప్రతిపాదన గావింపవలపలేదని చెప్పెను

హింసామహాసభపై నిషేధము

భాగల్‌పూరు హింసామహాసభను నిషేధించిన విషయమై చర్చించుటకు ఏ. సి. దత్తాగారు మరియొకతీర్మానము ప్రతిపాదించగోరిరి. కాని ప్రతిపాదకుడు గవర్నరుగారి జవాబు నంగీకారమునకై పెట్టినదా ఖాస్తుకు ప్రత్యుత్తరము వచ్చువరకు నది ఆపుచేయబడెను.

తేజ బహద్దూరు వార్షికోత్సవము

గత నవంబరుమాసమున తేజ బహద్దూర్ గారి వార్షికోత్సవముల సందర్భమున జరిగిన అల్లరులవిషయమై సర్దార్ శాంతసింగుగారు ప్రతిపాదింపదలచిన అడ్జోర్నమెంటు ప్రతిపాదనమును అధ్యక్షుడు నిరాకరించెను. ఫిబ్రవరి 19 తేదీన యీయంశమై ఒక తీర్మానము దగ్గరకు రానుండుటచే అధ్యక్షుడు దీనిని నిరాకరించెను

జపానుపై యుద్ధప్రకటన

జపానుపై యుద్ధము ప్రకటించుటకు పూర్వము భారతశాసనసభ అంగీకారము పొందనందులకు అసమ్మతి తెలుపుచు సర్దార్ శాంతసింగు ఒక అడ్జోర్నమెంటు ప్రతిపాదన గావింపగోరెను. కాని దానిని గవర్నరు జనరల్ నిరాకరించెను. ధాన్యము మున్నగు వస్తువుల బట్వాడాకు బండ్లు తగ్గించినందున రయితులకు కలుగుచున్న యిబ్బంది తెలుపుటకు నను దేశముఖ్‌గారొక అడ్జోర్నమెంటు ప్రతిపాదన గావింపగోరి యున్నారు దీనిని సభవారు చర్చించుటకు అధ్యక్షుడు అంగీకరించెను. (ఆ. ప్రె)

సి గపూరునుండి చీనావారు

మదరాసు, ఫిబ్రవరి 12:—

సింగపూరునుండి సుమారు 100 మంది చీనావారు [illegible] లో నిన్న [illegible] చేరి [illegible] పంపబడుదురని తెలియుచున్నది.

[illegible]

అధ్యక్షుడు [illegible]

కరపత్రాలు ఇటీవల [illegible] తీర్మానము బోర్డు అధ్యక్షుని [illegible] తొలగించుటకు యీయాందోళనలు [illegible] ప్రకటించుచున్నారు.

డాబా మీదనుండి [illegible]

మదరాసు మన్నడిలో కృష్ణయ్యగారి అయ్యగారు అనునాడు ఆదివారం [illegible] తన యింటిడాబామీదనుండి [illegible] గాయాలు తగిలి [illegible] ఆస్పత్రి [illegible] రాత్రి [illegible] పోయెను

పందలపాక షర్టింగు తానులు—

అంటే మావే. మా చేతిమగ్గములమీద ఆరింటా పనివారలు జిగితో చక్కగా తయారుచేసి మీకు తృప్తినిచ్చినవే

శ్రేష్ఠమైన ఎర్రప్రత్తి నూలు. శుద్ధ స్వదేశి. మంచి డిజైన్లు. పక్కాకరంగులు. చాలకాలపు మన్నిక.

ఈ భారతమాత రిజిస్టర్డు ట్రేడ్‌మార్కును ధరలను మా తయారు లన్నిటిమీదను గుర్తింపుడు. తానులో ప్రతి 2-వ గజమునకు కంపెనీ పొడి అక్షరము లుండుటకూడ గుర్తింపుచో మోసపోరు.

ది ఇండియన్ హోండ్ లూమ్ టెక్స్‌టైల్స్ కంపెనీ,

(రిజిస్టర్డు), పందలపాక, తూర్పుగోదావరి జిల్లా.

స్థానిక వార్తలు

మదరాసులో ప్రాక్టిసు హెచ్చరికలు

మదరాసు, ఫిబ్రవరి 12:—

మదరాసు నగరంలో ప్రాక్టిసు విమానదాడి హెచ్చరిక నేటి 13 వ తేదీ ఉదయం 10 గం. జరుగును ముందుగ నర్హయనూచన చేయబడును. ప్రజ నేమి నియమములను సరింపనవసరంలేదు. అని ఎ. ఆర్. పి. అధికారు లిట్లు ప్రకటించిరి.

గ్రామ పంచాయతీల బిల్లు

విచారణసంఘం నియమించబడును

మదరాసు, ఫిబ్రవరి 12:—

మదరాసు ప్రభుత్వమువారు తలపెట్టిన గ్రామ పంచాయతీబోర్డుల చట్టం సవరణ బిల్లుకొచ్చు వచ్చిన విమర్శలతో సహా విచారించుటకు అధికారేతరసభ్యు లెక్కువగనుండు ఒక సంఘమును నియమింప ప్రభుత్వము నిశ్చయించిరి. దీనిలో త్వరలో ప్రకటించబడును.

మదరాసులో సానుభూతి సభ

మదరాసు, ఫిబ్రవరి 12:

చింతాద్రిపేట [illegible] నిన్న సాయంకాలం మేయరు చక్రవర్తి చెట్టియారు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో జమునా బాయి మరణమునకు విచారం తెలుపుచు తీర్మానము గావింపబడెను. బజాజుగారు వారి పుత్రి యత్యాగ్రహమునకు చేసిన సేవను జమునా టి. జి. లక్ష్మీస్వామి ముదల్యారుగారు తెలిపిరి.

బజాజుగారు గొప్ప దేశాభిమాని, దాతృత్వకర్తలని మేయరుగారు మహాత్ముకి చాలా దోడుగ నుండిరనియు, హిందీ అభివృద్ధి [illegible] మదరాసు కార్యదర్శి [illegible] ఉపన్యసించిరనియు, మేయరుగారు తెలిపిరి

మదరాసు [illegible] ఘనంగా జమునా బాయి పేరుమీద [illegible] రేపు సాయంకాల 5 గం. బహిరంగసభ [illegible] ఎస్. గోవిందస్వామి నాయుడుగారు అధ్యక్షులుగా [illegible]

ప్రజారక్షక సంఘాలు

మదరాసు పోలీసు కమిషనరుగారు, మదరాసులో ప్రజారక్షక సంఘాల గురించి యిట్లు ప్రకటించుచున్నారు:—

"నిరాధారమగు వదంతుల ననుసరించి భయపడి నగరంలో చాల మంది గత కొద్ది వారాలలో పూరు విడచి వెడలిపోయిరి. మదరాసులో అన్ని భాగాలందు నివాసుల సంఖ్య పలచబడినది. కొవునన ఉన్నవారి రక్షణ కొరకు పోలీసువారి చర్యలకు తోడుగ పురవాసులచే అందు వార్డు పిచ్చిక సంఘములను నియమించవలసిన అవసరమేర్పడినది

ఒక గురుతరమైన సమయములో అన్ని ప్రజలకు యిందు ప్రజాసేవా తత్వగలవారు ప్రజలకు సంఘాలు, నియమించాలి. ఈ సంఘాలలో ఒక అధ్యక్షుడు 8 గురు సభ్యులు గల అవసరమైతే సభ్యుల సంఖ్య హెచ్చింపవచ్చును. వీరికి సుమారు 4 ఫర్లాంగుల మేర కాపునేయబాధ్యత యుండును. వీరు కాపుదనం [illegible] కాక, ప్రజలలో [illegible] ధైర్యం [illegible] పెంచుదురు. అంతేకాక నేరము జరగకుండ చేయుటకుందు పోలీసులకు ప్రజలు మద్దతునిచ్చుటకుగ నుండగలరు.

ఇట్టి ఘనస్థాపించుకార్యము [illegible] చేయ ప్రారంభించుటకు [illegible] అవి అధికారితము [illegible] సంఘములుగనే యుండును. [illegible] ఆ సంఘాలే నిర్ణయించుకొని పోలీసుకు సలహాలు ప్రకటించుచుండును. పుడే యిట్టి సంఘాలు కొన్ని స్థాపించబడినవి.

2 బిళ్లలు లేక 10 చుక్కలు పుచ్చుకొనుడు.



ఆవేదన ప్రయాసగల దినములలో మీ బల మంతయు సన్నగిల్లును. మీ రింకేమాత్రము భరింపజాలనప్పుడు ఫాస్ఫరైన్ తెచ్చుకొనుడు. ఈ అద్భుత టానిక్, అమితకష్టములవలన మీలో నుంచి పోయిన—బలము, సత్తువ, జీవశక్తిని తిరిగి చేకూర్చును.

PHOSFERINE

ఫాస్ఫరైన్

నరముల అలసటవలన కల్గిన బాధ లన్నిటిని పోగొట్టును

ప్రొపైటర్లు

ఫాస్ఫరైన్ (లిమిటెడ్ & కంపెనీ లిమిటెడ్ వాటర్‌ఫోర్డు, ఇంగ్లాండు.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

(స్థాపితము – 1907)

హెడ్ ఆఫీసు: నార్తుబీచిరోడ్, మద్రాసు.

అనుమతిపొందిన మూలధనము	రు. 60,00,000
జారీచేసి, వసూలుచేయబడిన మూలధనము ...	రు. 48,00,000
చెల్లించిన మూలధనము ...	రు. 12,80,000